20 -12Pg1exHMNWJQE:Layout 1 12/20/22 12:16 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
20-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 320, పేజీలు : 10+6 వెల : 6.50

ఉరి వేసుకుని పెళ్లికొడుకు ఆత్మహత్య 3లో
ఐదేళ్లలో రూ. 10 లక్షల కోట్ల రుణాలు రద్దు: నిర్మలా సీతారామన్ 5లో

# 'మత్తు'ను పారద్రోలుదాం

## వచ్చే మూడు, నాలుగు నెలల్లో నార్కోటిక్స్‌ను పూర్తిగా నిర్మూలించాలి

## డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ 14500

### ఎస్ఇబి, ఆబ్కారీ సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. వచ్చే మూడు, నాలుగునెలల్లో నార్కోటిక్స్ ఎక్కడా కన్పించకూడదన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులను నిర్ధాక్షిణ్యంగా అణచివేయాలన్నారు. ఎస్ఇబి అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో సోమవారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా మాదక ద్రవ్యాలు కన్పించకూడదన్నారు. ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు, ఆబ్కారీశాఖ దృష్టి పెట్టాలన్నారు.ఈ విషయాన్ని రెండు శాఖలు దృష్టిపెట్టి నియంత్రించాలన్నారు. రెండు శాఖలు కలిసి సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. రాష్ట్రంలో గంజాయి వినియోగం,అక్రమ రవాణా అధికంగా ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయనే ప్రచారం విస్తృతంగా ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో రాష్ట్రంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలు పట్టివేత,సంబంధిత కేసులు అధికంగా ఉన్నాయనే విషయం వెల్లడైంది.ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టింది. ఎక్కడికక్కడ నిఘాలను ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటుంది. విశాఖ, విజయవాడలో యువత డ్రగ్స్ ప్రభావం అధికంగా ఉందనే అంశంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

ఎక్కడెక్కడ డ్రగ్స్,గంజాయిల లభ్యతపై ప్రభుత్వం ఆరా తీసిమరి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ సమీక్షలో పలు దశలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై కీలక చర్చజరిగింది. నార్కోటిక్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో భారీ హోర్డింగ్స్ పెట్టాలని ఈ సమీక్షలో సిఎం జగన్ ఆదేశించారు.విద్యా సంస్థల ప్రాంగణంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి నిఘా చర్యలు ఉండాలన్నారు.రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియంత్రించడంతో పాటు,వీటికి ఆకర్షితులైన యువతను సామాన్య జీవితంలోకి తీసుకుని రావాలన్నారు. అందుకు అనుగుణంగా వారికి తగిన వైద్యం, అవగాహన కల్పించడం అవసరమన్నారు.

మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మత్తు పదార్థాల ఉత్పత్తి, రవాణా తదితర అంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా.విక్రయంపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలుచేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించా ≫2



సోమవారం టాంజానియాలోని భారత్ హైకమిషనర్ శ్రీకాంత్ ప్రధాన్ శ్రీసిటీలో పర్యటించిన దృశ్యం

## భారత్, టాంజానియా పరస్పర సహకారం

### శ్రీసిటీని సందర్శించిన టాంజానియా భారత్ హైకమిషనర్ శ్రీకాంత్ ప్రధాన్

### ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాల పట్ల ప్రశంస

**సత్యవేడు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** టాంజానియా లోని భారత హైకమీషనర్ బినయ శ్రీకాంత్ ప్రధాన్ సోమవారం శ్రీసిటీని సంధర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి శ్రీసిటీలోని మౌళిక సదుపాయాలు, పరిశ్రమ అభివృద్ధిని వివరించారు. శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళికసదుపాయాలుపై పత్యక్ష అవగాహన పొందటంతో పాటు ఇది ఒక ఆధర్శ వ్యాపార నగరంగా ఎదిగిన తీరును అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్ధేశ్యం కాగా గత ఆరుదశాబ్ధాలుగా భారతదేశం,టాంజానియా రెండూ సాంప్రదాయక సన్నిహిత వాణిజ్య సంబంధాలను కలిగి ఉన్నాయని ప్రధాన్ పేర్కొన్నారు. టాంజానియా భారతదేశం యొక్క ప్రధాన అభివృద్ధి భాగస్వాముల్లో ఒకటి అని తెలిపారు.పరస్పర సహకారంలో వివిధరంగాలలో టాంజానియాలో భారత్ పెట్టుబడులకు వీలుంటుందన్నారు. టాంజానియాలో మనదేశానికిచెందిన ఒక ≫2



## సంక్రాంతికి 6,400 ప్రత్యేక బస్సులు

### ఆర్టీసి ఎండి తిరుమలరావు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి పండుగ సందర్భంగా నగరాల నుంచి తమ స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,400 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది.ఈ బస్సులో సాధారణ చార్జీలనే ఏపీఎస్ ఆర్టీసీ తీసుకుంటుంది. జనవరి 6 నుంచి 18వ వరకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు సోమవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రత్యేక సర్వీసులకు రిజర్వేషన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామని తెలిపారు.రానుపోనై ఒకే సారి టికెట్లు బుక్ చేసుకుంటే 10శాతం రాయితీని ఇస్తామన్నారు. 62 స్టార్‌లైనర్ నాన్ ఏసీ స్లీపరు బస్సులు ప్రవేశపెట్టామన్నారు.వచ్చే ఏడాది నాటికి కార్గో ద్వారా రూ.165కోట్ల ఆదాయం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఆర్టీసీని ప్రైవేటీకరించే యోచనలేదన్నారు.

జౌట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలిగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం నిజం కాదన్నారు.ఆర్టీసీ ఆస్తులను కాపాడుకునే దశలో పనిచేస్తున్నామన్నారు.ఆర్టీసీ స్థలాన్ని ఒక చోట వైఎస్సార్సీ కార్యాలయానికి కేటాయించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఈ స్థలాన్ని తమ సంస్థకు గతంలో ఏపీఐఐసీ కేటా ≫2

## కర్ణాటక సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత

### 144 సెక్షన్ అమలు.. బోర్డర్ దాటితే అరెస్టులే

5లో

## అరెస్టులతో రైతు ఉద్యమాన్ని ఆపలేరు: సిపిఐ



## గ్యాస్ బండ రూ. 500!

### రాజస్థాన్ సిఎం గెహ్లాట్ సంచలన నిర్ణయం

### వచ్చే ఏప్రిల్ నుంచి అమలు

**జైపూర్, డిసెంబరు 19:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యునికి ఊరటనిచ్చే కీలక నిర్ణయం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ సోమవారం వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. బిజెపిపై పరోక్షంగా విమర్శలుచేస్తూ రాహుల్ సమక్షంలోనే గెహ్లోత్ ఈ వ్యాఖ్యలుచేసారు. ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. వచ్చేఏడాదిచివరిలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గెహ్లోత్ ఈ ప్రకటనచేయడం విశేషం. భారత్ జోడో యాత్రలో భాగంగా అల్వార్‌లో నిర్వహించిన సభలో గెహ్లోత్‌మాట్లాడుతూ వచ్చే నెల బడ్జెట్‌కోసం సిద్ధం అవుతున్నా. ≫2

## ● చప్పట్లపైనే ఆకాంక్ష .. పవన్‌కు

# రాజకీయాలు తెలీదు..

### గత ఎన్నికల ఫలితాలు ఆయన మరచిపోయారు: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** డైలాగులకు చప్పట్లు కొట్టించుకోవాలనే ఆకాంక్ష తప్ప,జెఎస్పీనేత పవన్‌కు రాజకీయాలు తెలియవని వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి ఆరోపించారు. తన అభిమానులను అలరించే ప్రయత్నం తప్ప పవన్‌కు వాస్తవ దృక్పధంతో మాట్లాడే తత్వం లేదన్నారు.పవన్ రాజకీయాలకు పనికి రాడని వ్యాఖ్యానించారు.ఆయన టిడిపీకి అమ్ముడు పోయారన్న దాన్లో నిజం ఉందనడానికి ఆయన డైలాగులు నిదర్శనమన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సజ్జల జెఎస్పీ అధినేత పవన్ ప్రభుత్వంపైన, సిఎం జగన్‌పైన చేసిన విమర్శలను తిప్పికొట్టారు.ఆయన రాజకీయం తెలియదు, చంద్రబాబురాసిన స్క్రిప్ట్ చదవడం తప్ప అన్నారు. వైఎస్సార్సీని అధికారంలోకి రానివ్వనని పవన్ మాట్లాడుతున్నారన్నారు. అధికారం ఎవరికి ఇవ్వాలన్నది జనం నిర్ణయిస్తారన్నారు. పవన్ కాదన్నారు. గత ఎన్నికల్లోనే ఇదే తరహా మాట్లాడిన పవన్‌ను ప్రజలు దారుణంగా తిప్పికొట్టారన్నారు. సంక్షేమ పథకాలువద్దని ప్రజలుఅనుకుంటే జగన్‌ను సిఎం కాకుండా ఆపడం సాధ్యమవుతుందన్నారు. అపరిపక్వత, మూర్ఖత్వం, అజ్ఞానంతో పవన్ నోటికి తోచింది మాట్లాడుతున్నారన్నారు.పవన్ ఎవరి తరుపున మాట్లాడుతున్నారో అర్ధమవుతుందన్నారు. చంద్రబాబు తరపున మాట్లాడుతున్నట్లు పవన్ ధైర్యంగా చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును పవన్ కల్యాణ్ పల్లెత్తు మాట్లాడటం లేదన్నారు. సీఎం జగన్ 1.30లక్షల ఉద్యోగాలను సచివాలయాల్లో ఇచ్చారని పవన్ తెలుసుకోవాలన్నారు.దేని పట్ల అవగాహన లేదన్నారు.గ్రామాల్లో వాలంటీర్లను రాజకీయాలకతీతంగా నియమించారన్నారు. వారి ఉద్యోగాలు, సచివాలయాల్లో ఉద్యోగులను తొలిగించాలనే వైఖరితో చంద్రబాబు,పవన్ మాట్లాడుతున్నారన్నారు. ఈ దుర్మార్గం ఏమిటన్నారు. సాంకేతిక సమస్యలు సాకుగా చూపి కౌలు రైతులకు పరిహారం అందించలేని పరిస్థితులను చంద్రబాబు గతంలో సృష్టించాడన్నారు.కౌలు రైతుల విషయంలో సిఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలు తీసుకున్నారన్నారు. కౌలు రైతులకు రుణ సదుపాయాలు,పంటనష్ట పరిహారం అందిస్తున్నారన్నారు.వారు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన అవసరం లేకుండా సీఎం జగన్ ≫2



కోట్ల దంపతులు, కాల్వ శ్రీనివాసులును గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

## వేదావతి సాధనకు కదిలిన నేతలు

### పాదయాత్రకు భారీగా మద్దతు

### ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని డిమాండ్

**ఆలూరు/హాలహర్వి,డిసెంబరు 19,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం వేదావతి సాధనే లక్ష్యమని మాజీ కేంద్రమంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, రాయలసీమ ఇంచార్జ్,మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, టిడిపి ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవులు,మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, అఖీలప్రియ, నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారథిలు అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్విలో ఆలూరు ≫2




## నీటమునిగిన భారీ యుద్ధ నౌక

### 31 మంది గల్లంతు

**బ్యాంకాక్, డిసెంబరు 19:** గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ థాయ్ యుద్ధ నౌక ప్రమాదవశాత్తు నీట మునిగింది. ఈ ఘటనలో 75 మందిని కాపాడగా, మరో 31 మంది గల్లంతయ్యారు. వారి కోసం నౌకలు, హెలికాప్టర్లతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. థాయ్‌లాండ్‌లోని ప్రచుప్ ఖిరి ఖాన్ ప్రావిన్స్‌లో సముద్ర తీరానికి 20 నాటికల్ మైళ్ల దూరంలో హెచ్‌టిఎంఎస్ సుఖోథాయ్ ఆదివారం సాయంత్రం గస్తీ విధుల్లో పాల్గొంది. ఆ సమయంలో బలమైన ఈదురు గాలుల కారణంగా సముద్రపు నీరు యుద్ధనౌకలోకి చేరి విద్యుత్తు వ్యవస్థ ≫2

# అప్పుల కుప్పలు తెలుగు రాష్ట్రాలు

### ● 8వ స్థానంలో ఎపి, 11లో తెలంగాణ ● టాప్‌లో ఉన్న తమిళనాడు, యుపి, మహారాష్ట్ర



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై ఓ స్పష్టత వచ్చింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో సోమవారం రాష్ట్రాల అప్పులపై వచ్చిన ప్రశ్నకు కేంద్రం వివరాలను వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో అప్పుల భారం పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రాల్లో అప్పులపై బిఆర్ఎస్ ఎంపీలు వెంకటేశ్, రంజిత్‌రెడ్డి, కవిత లోక్‌సభలో ప్రశ్నను సంధించారు. దీనిపై స్పందించిన కేంద్ర ఆర్థి శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి.... రాష్ట్రాల అప్పుల వివరాలను లిఖిత పూర్వంగా వెల్లడించారు. దేశంలోని రాష్ట్రాల వారీగా అప్పుల జాబితాను ఆయన బయట పెట్టారు. దేశంలో అప్పుల్లో తమిళనాడు రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది. 2022 నాటికి తమిళనాడు అప్పు రూ.6,59,868 కోట్లుగా తేలింది. రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ అప్పు రూ.6,53,307 కోట్లు,మూడో స్థానంలో మహారాష్ట్ర అప్పు రూ.6,08,999 కోట్లు, నాలుగో స్థానంలో పశ్చిమబెంగాల్ అప్పు రూ.5,62,697 కోట్లుగా తేలింది. ఇక ఐదో స్థానంలో రాజస్తాన్ అప్పు రూ.4,77,177 కోట్లుగా ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆరో స్థానంలో కర్ణాటక అప్పు రూ.4,61,832 కోట్లతో నిలిచింది. ఏడో స్థానంలో గుజరాత్ అప్పు రూ.4,02,785 కోట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల విషయానొకిస్తే అప్పుల్లో 8వ స్థానంలో ఆంధ్రప్రదేశ్,11వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. ఏపీ అప్పు రూ. 3,98,903 కోట్లు,తెలంగాణ అప్పు రూ.3,12,191 కోట్లుగా తెలిపింది. ఏపీ అప్పుల పెరుగుదల 10.7 శాతంతో దేశంలో 15వ స్థానంలో నిలవగా, తెలంగాణ మాత్రం 16.7శాతంతో అప్పుల పెరుగుదలలో దేశంలో ఆరో సాన్థంలో నిలిచింది.

ఏపీలో కూడా ఏటేటా అప్పులు భారీగా పెరిగినట్లు పేర్కొంది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఏపీ అప్పు రూ.2.29 లక్షలు కోట్లుగా ఉండగా, ప్రస్తుతం ఆ రుణం రూ.3.98 లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. అదే 2017-18 గతంలో పోలిస్తే9.8శాతం అప్పులు తగ్గాయని కేంద్రం పేర్కొంది. 2020-21 నాటికి అప్పులు 17.1శాతం పెరుగుదల నమోదైనట్లు తెలిపింది. ఏపీ జీడీపీలోనూ మూడేళ్లగా అప్పుల శాతం పెరిగినట్లు వెల్లడించింది. 2014లో రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం 42.3శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది. 2014 తర్వాత రాష్ట్ర జిడిపిలో అప్పుల శాతం తగ్గిందని తెలిపింది. 2015లో రాష్ట్ర జీడీపీలో 23.3 శాతం అప్పులు ఉండగా, 2021 నాటికి అది 36.5శాతానికి పెరిగినట్లు వెల్లడించింది.

**తెలంగాణలో ఇలా...**

మరోవైపు తెలంగాణలోనూ అప్పుల భారం పెరుగుతోందని తెలిపింది. ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు 94.75 శాతం పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది. 2018లో రూ.లక్షా 60వేల 296.3 కోట్ల వరకు ఉన్న అప్పులు 2022 నాటికి రూ.3 లక్షల12 వేల 191.3 కోట్లకు ≫2

## 23న ఢిల్లీలో కాంగ్రెస్ కీలక భేటీ

### పిసిసి చీఫ్‌లతో ఖర్గే సమావేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** సంస్థాగత కార్యక్రమాలతో పార్టీని పటిష్టంచేసే కసరత్తులు ఓవైపు జరుగుతుండగా కొత్త అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని ఎఐసిసి వ్యవహారాల విభాగం దేశవ్యాప్తంగా మరో కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలవైపు పార్టీకేడర్‌కు జవసత్వాలను మళ్లీ పెంచడంతోపాటు కేడర్‌లో నూతనోత్తేజం నింపేందుకు కొత్త ప్రణాళికలు అమలుకుతెస్తోంది. ఇందుకోసం ఈనెల 23ఇవ తేదీ కాంగ్రెస్ పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిలు, కాంగ్రెస్ రాష్ట్రాల అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు అందరితోనూ సమావేశం నిర్వహిస్తోంది. 23వ తేదీ మధ్యాహ్నాం ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసి వేణుగోపాల్ ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలురాసారు. ఓపక్క భారత్‌జోడోయాత్రకు లభిస్తున్న స్పందనను చూసి పార్టీ అదే తీరులో ≫2

20-12Pg2exHMNWJQE:Layout 1 12/20/22 12:08 AM Page 1





పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి అఖిలప్రియ, కోట్ల సుజాతమ్మ, నాయకులు

# వేదావతి సాధనకు కదిలిన నేతలు

≫టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో హాలహర్వి నుండి గూళ్యం గ్రామం వరకు భారీఎత్తున తెలుగుతమ్ముళ్లు,నాయకులతో కలిసి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గూళ్యం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం 8టిఎంసిలుగా డిపిఆర్‌ని ప్రతిపాదిస్తే ఇప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 3టిఎంసిల వరకే కుదించడం దుర్మార్గమన్నారు. రాయలసీమ పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం ప్రతి ఏడాది కరువు కాటకాలు,అతివృష్టి లేదా అనావృష్టి వల్ల నియోజకవర్గ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండ రైతుల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం తథ్యమని మొదటి ప్రాధాన్యత వేదావతి ప్రాజెక్టుకు కేటాయించి సంపూర్ణంగా పూర్తి చేస్తామని వారన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకుండ పనులు నిలిపివేయడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది కర్ణాటక,అనంతపురం పరిసర ప్రాంతాల్లో అధిక వర్షాలు కురవడంతో వేదావతి నది పొంగిపొర్లిందన్నారు. కర్ణాటక,ఏపి సరిహద్దులో ఉన్న వేదావతి నదిపై ప్రాజెక్టును నిర్మించి ఆలూరు నియోజకవర్గంతో పాటు ఆదోని,పత్తికొండ ప్రాంతాలకు 80వేల ఎకరాలకు సాగు,తాగునీరు అందించేందుకు నాటి సిఎం,తెదేపా అధినేత చంద్రబాబునాయుడు రూ.1950కోట్ల నిధులు మంజూరు చేశారని అయితే వైకాపా ప్రభుత్వం వచ్చాక వేదావతిని మరిచారన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతం ఆలూరు అని ఇక్కడి ప్రజలకు తాగునీరు అందడం లేదని గ్రహించి ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాష్‌రెడ్డిలు వేదావతి ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వారికి మద్దతుగా తెదేపా మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హాలహర్వి నుండి ప్రారంభించిన పాదయాత్ర జె హోసళ్లి,బాపురం గ్రామాల మీదుగా గూళ్యం గ్రామానికి చేరుకుంది. టిడిపి నాయకులు భారీ ఎత్తున కోట్ల దంపతులు,మాజీ మంత్రులకు ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు వేదావతి లిఫ్ట్ ప్రాంతాన్ని పరిశీలించారు. రాష్ట్రంలో తెదేపా హయాంలో హంద్రీనీవా,గాలేరు,పట్టిసీమ సాగునీటి ప్రాజెక్టులు కట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను దృష్టిలో ఉంచుకుని వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు త్వరగా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం నుండే కాక కర్నూలు జిల్లా నుండి భారీ సంఖ్యలో తెలుగుతమ్ముళ్లు,నాయకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి,పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి,బనగానపల్లె, డోన్ టిడిపి ఇంచార్జులు బిసి జనార్థన్‌రెడ్డి,ధర్మవరం సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం టిడిపి ఇంచార్జులు కె మీనాక్షినాయుడు, శ్యాంబాబు, జయనాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి,ఆలూరు టిడిపి యువ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, ఆదోని మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,మంత్రాలయం బిసి నాయకులు ఉలిగయ్య,కర్నూలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'మత్తు'ను పారద్రోలుదాం

≫ లని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా శాఖల ఆదేశించారు.ాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజి, విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉండకూడదన్నారు,పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టా ాలన్నారు.అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డకట్ట వేస్తోంది.ఎక్కడికక్కడ మత్తుపద్దారాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు,కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు.కార్యచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారిన గుట్కా విక్రయాలు, రవాణాపైన దృష్టిపెట్టాలన్నారు. గుట్కా అక్రమ రవాణాకు,విక్రయాలకు సంబంధించిన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.ఈ విషయంలో తరచుపడుతున్న వారి విషయంలో అధికారులు కఠినంగా ఉండాలన్నారు.ప్రతి నాలుగు వారాలకు ఒక సారి ఈ అంశంపై పోలీసు కమీషనర్లు.జిల్లా ఎస్పీలు సమీక్షను నిర్వహించాలన్నారు. అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని, మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు.బాధ్యులపై కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరిన్ని ఇసుక రీచ్‌లు, డీపోల సంఖ్యను పెంచాలన్నారు.

ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో అధికారుల్లో ఏ మాత్రం అలసత్వం పనికి రాదన్నారు. అధికారులు ఈ విషయంలో మరింత సమర్ధవంతంగా పనిచేసేందుకు ప్రతి మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు.అక్రమ మద్యం నియంత్రణ దిశలో ఎస్ఈబీ,ఎక్సైజ్ అధికారులు తీసుకున్న చర్యలు,గంజాయిసాగు అరికట్టడంపై సమీక్షించాలన్నారు.ఇదే అంశాలపై పోలీసు అధికారులు ప్రతి గురువారం సమీక్షించాలన్నారు.తదనుగుణ నివేదికలను అనుసరించి నియంత్రణ చర్యలు ఉదృతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో ప్రతి జిల్లా కలక్టర్, జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు.దిశచట్టం,యాప్ ఇంకా సమర్ధంగా అమలు కావాల్సిన అవశ్యకతను సీఎం జగన్ గుర్తు చేసారు.ఇవి ఇంకా సమర్ధంగా వినియోగించాలన్నారు.మద్యం నియంత్రణ,మాదక ద్రవ్యాలను అరికట్టడం వంటి అంశాల్లో సచివాలయాల పరిధిలో మహిళా పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ విషయంలో మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సచివాలయాల పరిధిలో మత్తు పదార్థాల వినియోగం,నాటుసారా విక్రయాలు తదితరంశాలపై వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు,పాఠశాలల వద్ద ఏర్పాటు చేసే పోస్టరుల్లో 14500 టోల్ ఫ్రీ నెంబరు ఉండాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం(ఎక్సైజ్) కె. నారాయణ స్వామి, హోంమంత్రి తానేటి వనిత, డీజీపీ కెవి రాజేంద్రనాథ్,ఎక్సైజ్ శాఖ కమీషనర్ వివేక్ యాదవ్,రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ్, ఎస్ఈబీ కమీషనర్ ఏ,రవిశంకర్,డైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



రాహుల్ నాయకత్వంలో భారత్ జోడో యాత్ర సోమవారం రాజస్థాన్‌లో కొనసాగిన దృశ్యం

# రాజకీయాలు తెలీదు..

≫సాయం అందిస్తున్నారన్నారు.చంద్రబాబు తన హయంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులను డబ్బు కోసం చేసుకున్నారంటూ అవమానించిన సంగతులు పవన్‌కు తెలియలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కెఏపాల్ రావొచ్చు.పవన్ కల్యాణ్ రావొచ్చు.పోటీ చేయవచ్చు.అవినీతికి హాలిడే ఇచ్చారని పవన్ కల్యాణ్ ఫంచ్ డైలాగ్‌లు మాట్లాడుతున్నారన్నారన్నారు.ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ పవన్ చూసి ఇలా మాట్లాడుతున్నారన్నారు.ఆయన విమర్శలకు కౌంటర్ ఇస్తే కుళ్లకుంటున్నాడన్నారు.రాజకీయాల్లో విమర్శలు చేస్తే సరిపోదని, ప్రతి విమర్శలు ఎదుర్కోవాలన్నారు. ఏడు హత్య కేసుల్లో ముద్దాయిగా వున్న బ్రహ్మారెడ్డిని మాచర్లలో ఇన్‌చార్జిగా చంద్రబాబు పెట్టాడన్నారు. దీంతోనే ఆయన నిజస్వరూపం బయట పడిందన్నారు.రెండు దశాబ్దాలు పిన్నెల్లి కుటుంబ మాచర్లలో వున్నా, ఎటువంటి అశాంతికర వాతావరణం లేదన్నారు.మాచర్లను చంబల్‌లోయ అయిందని చంద్రబాబు ప్రచారంచేస్తున్నా డన్నారు. ఎవ్వరు మాచర్ల దుర్మార్గానికి తెర తీసారన్నది ప్రజలకు తెలుసుకున్నారన్నారు. మాచర్లలో తెలుగుదేశం అరాచకవాదులు రచ్చ చేస్తున్న సందర్భంలో శాసనసభ్యుడు పిన్నెలి సీఎంవోలో ఉన్నారన్నారు.ఆయనపై టిడిపి తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు.విపక్షనేత సామాజికంగా సున్నిత పరిస్థితులు రెచ్చగొట్టడ సరికాదని తెలిసినా చంద్రబాబు స్వార్థం కోసం మాచర్లలో అరాచకశక్తులతో విధ్వంసం చేయిస్తున్నాడన్నారు.

# ప్రత్యేక బస్సులు

≫ యించిందని తెలిపారు.ఉద్యోగులు ఓటీలు,అలవెన్సులు ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించామన్నారు.

వివరాలను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. అలవెన్సులపై ఇచ్చే ప్రక్రియను కుడా ప్రారంభించామన్నారు. అలవెన్సులపై ఆర్టీసీ ఉద్యోగులు ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఆర్టీసీ ఆదాయాన్ని ప్రతి రోజు ప్రభుత్వానికి చెల్లించే ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

# యుద్ధ నౌక

≫దెబ్బతిన్నది. సమాచారమందుకున్న థాయ్ నౌకాదళం, ఆ యుద్ధనౌక వద్దకు మూడు ఫ్రిగెట్లు, రెండు హెలికాప్టర్లను పంపించింది. వారు అక్కడకు చేరుకుని మొబైల్ పంపింగ్ మిషన్లను నీటిని బయటకు పంపించేందుకు ప్రయత్నించారు. కానీ బలమైన గాలుల కారణంగా అది సాధ్యపడలేదు. ఇంజిన్ వ్యవస్థ పనిచేయకపోవడం, కరెంట్ లేకపోవడంతో మరింత నీరు నౌక లోపలికి వచ్చింది. దీంతో నెమ్మదిగా నౌక ఓ వైపు ఒరుగుతూ నీటమునిగింది. ప్రమాద సమయంలో నౌకలో 106 మంది నేవీ సిబ్బంది ఉన్నారు. వీరిలో 75 మంది నావికులను సహాయక సిబ్బంది కాపాడగా, మరో 31 మంది కోసం ఆదివారం అర్ధరాత్రి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నౌకలు, హెలికాప్టర్ల సాయంతో నావికుల కోసం గాలిస్తున్నారు. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను థాయ్ నేవీ ట్విట్టర్లఓ పోస్ట్ చేసింది.

## వారం - వర్జ్యం

**20-12-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
ద్వాదశి రా.09-10; స్వాతి ఉ.06-45
తదుపరి విశాఖ తె.06-16
వర్జ్యం మ.12-14 ల 01-48
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 548418
2nd Prize Rs.7000/- 19294
3rd Prize Rs.3500/-
19263 28119 35496 39774 53254
58363 63687 75791 88275 99792
4th Prize Rs.200/-
0376 0564 0860 1628 2293 2378 3457
4681 8870 9953
5th Prize Rs.100/-
0045 0356 2198 2733 4623 6665 6693
7436 8981 9488
6th Prize Rs.50/-
0148 2117 3558 5084 6119 7606 8945
0405 2538 3591 5127 6348 7643 8972
0573 2639 3650 5138 6437 7762 9098
0710 2656 3808 5342 6604 7826 9279
1330 2728 3888 5452 6724 7847 9302
1335 2801 3921 5498 6752 7906 9366
1344 2861 4125 5537 6819 7919 9590
1352 2884 4150 5784 6988 7998 9813
1472 2927 4208 5813 7155 8020 9820
1585 3035 4253 5827 7186 8024 9883
1802 3063 4323 5830 7187 8132
1831 3220 4355 5885 7191 8252
1873 3402 4458 5887 7264 8382
1931 3404 4890 5982 7582 8545
2079 3498 4992 6036 7585 8886

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 231486
2nd Prize Rs.7000/- 14335
3rd Prize Rs.3500/-
21793 28307 29755 31885 38637
42421 42496 60261 69580 75110
4th Prize Rs.200/-
0172 0217 1341 1523 5825 6334 6436
7053 7698 7738
5th Prize Rs.100/-
0750 1998 2312 3059 3898 4358 7206
7305 7570 9683
6th Prize Rs.50/-
0209 2413 4440 5843 7328 8471 9381
0221 2445 4446 5899 7515 8477 9423
0263 2544 4464 6097 7622 8541 9545
0381 2545 4573 6331 7735 8585 9617
0569 2612 4685 6472 7745 8611 9740
0844 2766 4799 6771 7843 8671 9793
0880 2803 4879 6845 7883 8837 9863
0968 2897 5088 6898 7933 8849 9897
1089 3350 5100 6950 7991 8954 9939
1131 3477 5148 6972 8130 9103 9978
1223 3524 5358 6994 8238 9104
1232 3539 5432 7071 8264 9210
1260 3720 5625 7205 8374 9270
1390 4089 5641 7210 8459 9313
1973 4414 5758 7216 8467 9356

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:19/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 166529
2nd Prize Rs.7000/- 14301
3rd Prize Rs.3500/-
09783 20497 25033 54576 58333
59871 60443 63760 72876 77809
4th Prize Rs.200/-
1774 4165 6775 7197 7636 7900 8088
8317 8456 9049
5th Prize Rs.100/-
0783 1947 2799 3970 4516 4588 6066
6316 6754 9134
6th Prize Rs.50/-
0158 1786 2739 4238 5959 7734 8886
0277 1910 2779 4385 6099 7838 9028
0321 1997 2879 4460 6162 7955 9084
0457 2210 2931 4534 6367 7991 9148
0484 2221 3110 4554 6374 8057 9305
0512 2303 3140 4619 6459 8259 9392
0611 2392 3158 4763 6591 8265 9458
0751 2398 3248 4776 6631 8455 9487
0765 2424 3599 4940 6847 8619 9508
0860 2506 3664 5107 7100 8628 9751
0887 2520 3758 5228 7128 8637
0962 2555 4023 5509 7178 8674
1090 2566 4055 5733 7233 8675
1447 2616 4171 5870 7466 8714
1458 2722 4195 5920 7666 8863

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 942637
2nd Prize Rs.7000/- 97363
3rd Prize Rs.3500/-
01518 07285 10380 37966 41085
56068 58518 85699 88971 95127
4th Prize Rs.200/-
0045 1300 1502 2201 2699 3071 3175
5886 9223 9800
5th Prize Rs.100/-
0729 2230 3332 4560 5481 6340 6876
7034 9361 9834
6th Prize Rs.50/-
0172 1690 3236 4645 5893 7301 8729
0176 1760 3746 4773 5971 7305 8825
0339 1818 3929 4806 6012 7351 8853
0394 1867 3988 4813 6071 7365 9003
0480 1993 4055 4912 6115 7483 9040
0602 2087 4180 5044 6184 7507 9233
0720 2143 4205 5145 6300 7552 9433
0805 2171 4247 5211 6422 7585 9484
0855 2185 4378 5264 6651 7823 9490
1110 2267 4423 5314 6711 7866 9577
1375 2392 4454 5455 6870 8177
1381 2841 4585 5570 6944 8182
1417 2913 4604 5624 7126 8226
1442 2922 4610 5738 7134 8536
1615 3067 4628 5861 7189 8677

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 697254
2nd Prize Rs.7000/- 55514
3rd Prize Rs.3500/-
12821 14076 14656 21620 46378
60416 65414 68677 75454 78581
4th Prize Rs.200/-
0588 0760 1146 1337 1853 2563 5674
7482 8109 8232
5th Prize Rs.100/-
0335 3554 4602 4712 5193 6002 6317
6963 8345 8942
6th Prize Rs.50/-
0168 1763 3038 4841 6122 7513 9418
0304 1783 3161 4877 6709 7597 9450
0321 1903 3186 4893 6752 8042 9589
0875 2223 3293 4907 6793 8094 9593
0940 2342 3400 4909 6903 8241 9647
0941 2405 3666 5212 6930 8469 9674
0992 2496 3675 5278 6946 8477 9681
1096 2616 3917 5325 6959 8524 9775
1120 2643 4063 5355 7030 8658 9816
1181 2684 4207 5380 7034 8749 9882
1191 2721 4321 5390 7068 8927
1226 2764 4339 5555 7104 8945
1327 2889 4441 5707 7363 9241
1352 2961 4491 5824 7424 9288
1755 2990 4708 6105 7491 9417

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 784973
2nd Prize Rs.7000/- 23463
3rd Prize Rs.3500/-
09710 14335 40152 45886 57436
57528 81306 83919 94707 95370
4th Prize Rs.200/-
0355 1180 2154 3881 4939 6714 7322
7510 8101 8502
5th Prize Rs.100/-
0151 0198 0664 0701 0982 2705 4299
5133 7181 9945
6th Prize Rs.50/-
0021 1214 3038 4540 6148 7541 9009
0149 1244 3136 4656 6271 7563 9091
0181 1257 3221 5011 6407 7858 9191
0204 1530 3448 5031 6678 7901 9284
0222 1774 3612 5149 6694 7951 9340
0276 1822 3695 5222 6809 8097 9396
0360 2132 3747 5305 6900 8259 9400
0390 2197 3792 5510 6937 8389 9421
0638 2225 3839 5554 6967 8452 9694
0685 2289 3937 5591 7040 8482 9792
0724 2307 3970 5631 7147 8560
0727 2548 4029 5768 7186 8572
0779 2661 4138 6040 7222 8923
0971 2779 4197 6080 7433 8958
1115 3018 4455 6122 7475 8970

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 967803
2nd Prize Rs.7000/- 59353
3rd Prize Rs.3500/-
05095 28075 46439 46960 51393
56568 61211 65787 78543 96431
4th Prize Rs.200/-
0058 1565 3192 3257 3317 3874 3897
4718 5057 7528
5th Prize Rs.100/-
2619 3200 4541 5359 5540 5996 7345
7855 8368 8569
6th Prize Rs.50/-
0002 1166 2649 4450 5952 7701 8927
0062 1212 2859 4454 6335 7754 8972
0288 1531 2919 4464 6347 7939 9052
0405 1597 2972 4487 6373 7949 9153
0537 1634 3077 4645 6428 8146 9292
0578 1844 3149 4746 6460 8288 9340
0623 1990 3232 5001 6638 8321 9342
0631 2019 3378 5188 6717 8378 9558
0734 2059 3419 5522 6753 8426 9729
0746 2073 4052 5573 6934 8474 9966
0850 2083 4187 5578 7095 8526
0908 2180 4198 5801 7101 8627
1036 2263 4240 5812 7223 8732
1096 2386 4282 5815 7296 8798
1105 2430 4449 5820 7436 8906

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 479117
2nd Prize Rs.7000/- 09668
3rd Prize Rs.3500/-
07689 40629 52287 59911 62069
71755 73438 74959 91911 99572
4th Prize Rs.200/-
0433 1557 1955 2407 2469 3984 4231
5513 6839 8838
5th Prize Rs.100/-
0146 1807 3036 5371 5722 6296 6923
7222 7438 9362
6th Prize Rs.50/-
0219 1370 2830 4173 5404 7665 8601
0409 1440 2860 4203 5800 7678 8761
0428 1580 3126 4327 5836 7687 8806
0526 1769 3140 4425 5951 7948 9086
0625 1879 3279 4523 6256 7964 9295
0711 1998 3284 4551 6425 8142 9445
0763 2141 3293 4569 6558 8147 9588
0804 2201 3342 4593 6614 8149 9745
0832 2229 3361 4665 6703 8201 9909
0881 2352 3487 4678 6744 8251 9935
0890 2549 3573 4748 6890 8263
0903 2669 3575 4916 7035 8355
0992 2709 3794 5095 7042 8503
1214 2761 3861 5367 7158 8561
1346 2782 3923 5374 7433 8600

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 748508
2nd Prize Rs.7000/- 38722
3rd Prize Rs.3500/-
18887 20774 25493 27983 31322
50577 59430 86400 87654 87847
4th Prize Rs.200/-
0461 2754 2774 2821 3208 3351 3804
4221 7132 9943
5th Prize Rs.100/-
1917 3776 4243 4310 6177 7344 7407
7908 9274 9309
6th Prize Rs.50/-
0088 2628 4179 5619 6240 7662 9471
0215 2675 4388 5655 6282 7683 9544
0220 2679 4563 5689 6593 8273 9596
0229 3230 4620 5731 6667 8332 9658
0507 3303 4637 5736 6714 8420 9714
0778 3323 4645 5907 6990 8623 9739
0979 3333 4712 5954 7046 8683 9953
1020 3368 4741 5958 7075 8923 9975
1288 3434 4761 5971 7323 8949 9987
1416 3700 4854 6040 7393 9008 9991
1481 3736 4865 6051 7485 9009
1829 3822 4941 6097 7502 9042
2043 3939 5085 6179 7504 9179
2396 3975 5132 6205 7520 9225
2607 4046 5354 6231 7652 9404

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 864946
2nd Prize Rs.7000/- 53200
3rd Prize Rs.3500/-
23944 30330 38555 41246 44242
57988 58564 91174 91628 99447
4th Prize Rs.200/-
0292 1848 2226 2280 5076 7053 8126
8184 8311 9811
5th Prize Rs.100/-
1426 1461 3934 3939 4414 4902 5727
6339 6758 8091
6th Prize Rs.50/-
0003 1120 2564 4307 6070 7479 8768
0099 1159 2643 4751 6152 7482 8860
0171 1354 2690 4968 6230 7525 8870
0307 1417 2766 5018 6270 7640 8880
0333 1544 2919 5122 6392 7849 9295
0344 1751 3091 5237 6395 7983 9689
0368 1803 3237 5259 6419 7999 9724
0533 1835 3381 5361 6548 8052 9786
0551 2075 3887 5404 6657 8085 9945
0830 2086 3909 5491 6783 8138 9981
0898 2259 3947 5531 6881 8142
0919 2273 3982 5611 6968 8206
0962 2342 4016 5849 7211 8243
0968 2350 4028 5980 7226 8464
0997 2450 4240 5986 7435 8469

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 173312
2nd Prize Rs.7000/- 49340
3rd Prize Rs.3500/-
16120 16811 27222 38945 51303
62425 73547 73743 84642 95915
4th Prize Rs.200/-
0696 2096 3004 3292 4695 6505 7806
8141 9268 9712
5th Prize Rs.100/-
0740 1035 1338 3571 5033 5473 5603
6095 7312 9128
6th Prize Rs.50/-
0053 1170 2738 3998 5048 6495 8240
0135 1252 2781 4151 5078 6524 8378
0234 1270 2808 4158 5196 6614 9090
0420 1468 2943 4311 5487 6634 9565
0437 1661 2966 4374 5495 6660 9677
0478 1798 3233 4461 5539 6742 9736
0541 1816 3244 4562 5702 7205 9746
0595 1918 3250 4643 5789 7321 9901
0846 2093 3300 4728 5832 7495 9935
0872 2161 3333 4737 5974 7533 9967
0976 2201 3484 4811 6025 7658
1012 2292 3582 4851 6051 7774
1081 2299 3768 4885 6068 8155
1106 2359 3839 4970 6094 8193
1162 2659 3863 5032 6449 8199

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 761234
2nd Prize Rs.7000/- 59216
3rd Prize Rs.3500/-
15200 26727 37601 48465 59925
61967 72822 83322 83852 94944
4th Prize Rs.200/-
3190 3964 6368 6784 8085 8532 8972
9454 9848 9987
5th Prize Rs.100/-
0868 1271 2591 3533 4601 4820 5248
8681 8752 9857
6th Prize Rs.50/-
0162 2049 3683 4914 6346 7424 8865
0235 2234 3751 5088 6429 7464 8918
0366 2665 3863 5167 6524 7517 8925
0433 2687 3868 5182 6564 7572 8992
0476 2709 3976 5382 6573 7680 9126
0494 2744 4120 5496 6639 8187 9345
0667 2815 4379 5608 6748 8263 9413
0795 2944 4407 5723 6801 8275 9580
1239 3000 4478 5766 7081 8411 9705
1300 3014 4555 5875 7086 8448 9839
1349 3105 4612 5941 7150 8469
1410 3184 4622 6052 7173 8517
1502 3244 4782 6180 7219 8695
1753 3290 4815 6187 7299 8733
1821 3669 4822 6191 7325 8839

# కాంగ్రెస్ కీలక భేటీ

≫ నిరంతరం ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలను చేపట్టేందుకునిర్ణయించింది. భారత్‌జోడో ఇక మరో మూడురాష్ట్రాల్లోపర్యటిస్తే జమ్ముకాశ్మీర్‌లో తన పాదయాత్రను ముగిస్తుంది. తర్వాత వెనువెంటనే హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించింది. వచ్చే ఏడాది ఎన్నికలకు రానున్న రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు ఈ కొత్త కార్యక్రమం మంచి మేలుచేస్తుందని అంచనా. హాత్‌సేహాత్‌జోడో అనేది అటు పార్టీపరంగా అందరు కార్యకర్తలను ఏకం చేయడం ఒక ఎత్తు అయితే సంస్థాగతంగా కూడా పార్టీని బలోపేతంచేసి ప్రజల్లోకి మరింతగా చొచ్చుకుపోయేలా చేస్తుందని అంచనా. కొత్త సమావేశానికి ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షత వహిస్తారు. పార్టీ సమావేశానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, ఎంపినుంచి కమల్‌నాథ్, కర్ణాటకనుంచి డికెశివ కుమార్, సిద్దరామయ్య వంటి వారుకూడా హాజరవుతారని సమాచారం.

## తెలంగాణ సిఎం కెసిఆర్‌తో నేడు పంజాబ్ సిఎం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు 19:** ఆప్ పార్టీ అగ్రనేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగ్వంత్ సింగ్ మాన్ మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ కానున్నారు. నగరంలో జరగనున్న పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొనడానికి ఆయన హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌కు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన్ను ప్రగతి భవన్‌కు ఆహ్వానించారు. మంగళవారం మధ్యాహ్నం ఇరువురు సిఎంలు కలిసి భోజనం చేయడంతో పాటు సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలు,కేంద్ర ప్రభుత్వ విధానాలు, రాష్ట్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈనెల 24వ తేదీన తెలంగాణకు పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వన్ రానున్నారు. స్పీకర్‌తో పాటు మరో ఐదుగురు సభ్యుల బృందం హైదరాబాద్‌కు రానుంది.

# తెలుగు రాష్ట్రాలు

≫ చేరాయని పేర్కొంది. 2017-18లోనే 95.9 శాతం అప్పులు నమోదైనట్లు తెలిపింది. 2017-18నాటికి గతేడాదితోపోలిస్తే 18.7శాతం అప్పులుంటే, 2021-22 నాటికి 16.7శాతంగా ఉన్నట్లు స్పష్టంచేసింది. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తిలోనూ గత మూడేళ్లగా అప్పుల శాతం పెరుగుతూ పోతోందని కేంద్రం తెలిపింది.2016లో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో అప్పుల శాతం15.7 ఉండగా, తర్వాత భారీగానమోదైనట్లు వెల్లడించింది.

# పరస్పర సహకారం

≫ సెజ్‌ను ప్రారంభించే అవకాశాలను భారతప్రభుత్వం అన్వేసిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన శ్రీసిటీ ఎండీ ప్రధాన్ పర్యటన తమకు చాలా ముఖ్యమైందన్నారు.అతని పరిశీలనలు సూచనలు చాలా విలువైనవని తెలిపారు. దౌత్యవేత్తలతో పాటు పారిశ్రామిక ప్రముఖులు తప్పక సంధర్శించాల్సిన ప్రదేశంగా శ్రీసిటీ ఉన్నందుకు తాము గర్విస్తున్నామన్నారు. శ్రీసిటీ ప్రాజెక్టు అమలు నమూనాను పలువురు అధ్యయనం చేయడం గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీసిటీ అధికారులతో చర్యల్లో హైకమీషనర్ శ్రీసిటీలోని పలు అంశాలపై ఆసక్తిని కనపరిచారు. శ్రీసిటీలోని పలు పరిశ్రమలను చుట్టి చూశారు. శ్రీసిటీలోని మౌళిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల వాతావరణం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన హైకమీషనర్ , శ్రీసిటీ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, స్థిరమైన పట్టణీకరణ సూత్రాలు, ఉపాధి కల్పన అంశాలను ప్రశంసించారు.

# గ్యాస్ బండ రూ. 500!

≫ ప్రస్తుతం ఒక్కటిమాత్రమే చెపుతా. ఉజ్వలపథకం కిందప్రధాని మోడీ పేదలకు ఎల్పీజీ కనెక్షన్లు గ్యాస్ ఒవెన్లు అందిస్తున్నారు. కానీ సిలిండర్‌ఖాళీగానే ఉంది. ఎందుకంటే ఇపుడు రేట్లు రూ.400 నుంచి రూ.1040కి చేరాయని మోడీ బిజెపి ప్రభుత్వంపై విమర్శలుచేసారు. దశాబ్దకాలంలో ఇంధన వినియోగం రెట్టింపు అయింది. ఎనిమిదేళ్లలో పన్నులరూపంలో వచ్చే ఆదాయం కూడా పెరిగిందని, అయినా పన్నులు తగ్గడంలేదని అన్నారు. అన్ని రకాల పెట్రో ఉత్పత్తులపై వివిధ రకాలపన్నులరూపంలోకేంద్రానికి 2014:15 సంవత్సరంలో 1.72 లక్షలకోట్ల ఆదాయం వస్తే గత ఆర్థికసంవత్సరంలో అదికాస్తా ఐదురెట్లు పెరిగిందన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి గెహ్లోత్ గత బడ్జెట్‌లోనే ఉద్యోగులతోపాటు సామాన్యులకు వరాలుప్రకటించారు. ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దుచేస్తూ నిర్ణయించారు. 2004 తర్వాతచేరినవారెవరికీ సిపిఎస్ ఉండదని పాత పింఛన్‌విధానమే ఉంటుందన్నారు. రాజస్థాన్‌లో 5.32 లక్షలమందిసిపిఎస్ ఉద్యోగులంటే వీరికి ఈ ఏడాదినుంచి ఏప్రిల్‌నుంచి ఒపిఎస్ అమలుచేస్తోంది. ఉద్యోగులు ప్రభుత్వం వాటాగా జమచేసిన ఎన్ఎస్‌డిఎల్‌లో రూ.39వేల కోట్లు ఉనానయి. ఈ మొత్తం వచ్చాక ఉద్యోగుల వాటాను వారి పిఎఫ్ ఖాతాలకు మళ్లించి ఉద్యోగి బేసిక్‌లో పిఎఫ్‌కు జ.మచేసే 12శాతం మొత్తానికి వడ్డీ రుణాలు ఇస్తుంది. పదవీవిరమణసమయంలో వెనక్కి వస్తుందని గెహ్లోత్ చెప్పారు.

## వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. అనుకున్న పనులు వాయిదా.

**వృషభం:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది. గృహ యోగం.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**సింహం:** వివాదాలు సమసిపోతాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.

**తుల:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**ధనుస్సు:** వృధా ఖర్చులుంటాయి. ఆరోగ్య, ఆహార సలహాలు-సూచనలు పాటించండి.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. సాహస యాత్రలు చేస్తారు. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. భూ వివాదాలు తీరుతాయి.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
65.79 కోట్లు
మరణాలు-66.72 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 133
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 6
మృతులు -0

# రాష్ట్రంలో విప్లవాత్మకరీతిలో సంస్కరణలు తెచ్చిన ఘనత సీఎం జగన్‌దే: మంత్రి రోజా

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విప్లవాత్మకరీతిలో సంస్కరణలను తీసుకుని వచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని రాష్ట్ర సాంస్కృతిక ,క్రీడాశాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు.సోమవారం స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో సీఎం జగన్ 50వ జన్మదినం సందర్భంగా రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక సంబరాలను ప్రారంభించారు.ఈ ఉత్సవాలను ఏపీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. కళాకారులకు మండల.డివిజన్,జిల్లా స్థాయిల నుంచి సంబరాల సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు.ఈ సంబరాల ప్రారంభం అనంతరం జరిగిన సభలో రోజా మాట్లాడుతూ పేదల ప్రజల మోముల్లో చిరునవ్వులు నింపుతున్న సీఎం జగన్ నిండు నూరేళ్ళు ఉండాలనే దిశగా ప్రజాశీర్వాదాన్ని అందించాలన్నారు.రాష్ట్రంలో కళాసాంస్కృతిక రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.సాహిత్య,కళాసేవా రంగాల్లో వారికి



మంచి ప్రోత్సాహం,వారి కృషికి తగిన పురస్కారాలను అందిస్తున్నామన్నారు. దేశంలో విద్య,వైద్య, పేదలకు ఇళ్ళు కల్పన, వ్యవసాయం తదితర రంగాల్లో అభ్యుదయాన్ని సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు. పవన్ కల్యాణ్ లాంటి వాళ్ళకు ఉత్తరకుమార ప్రగల్భాలు పలకడం సాధారణమన్నారు.గత ఎన్నికల్లో జగన్‌ను అస్సలు అసెంబ్లీ గుమ్మం దాటనివ్వని పవన్ బీరాలు పలికారన్నారు.చివరికి ఆయనకే ఆ అవకాశం దక్కలేదన్నారు.ఇప్పుడు జగన్‌ను గెలవనివ్వనంటున్నాడన్నారు .ప్రజలు జగనన్నను వెన్నంటే ఉంటారన్నారు.జగన్‌ను లక్ష్యంగా చేసి పవన్ ఆయన దత్తతండ్రి చేస్తున్న దుష్ప్రచారాన్ని జనం గ్రహిస్తున్నారన్నారు.ఈ సారి పవన్ ఓడిపోవడం పార్టీ మూసేసి హైదారాబాద్ వెళ్ళిపోవడం ఖాయమన్నారు.బీసీల మీద పవన్‌కు అస్సలు ప్రేమలేదన్నారు.చంద్రబాబు వెనుక తోకలాగా తిరిగే పవన్ వెనుక బీసీలున్నారా? అంటూ ప్రశ్నించారు.నాదెండ్ల మనోహర్ కువిమర్శలు మానుకోవాలన్నారు. ప్రజలకు మంచి జరగకూడదనే క్షుద్రరాజకీయమే పవన్,చంద్రబాబు దన్నారు. జనానికి మంచి చేస్తామనే మాట వారి నోటరాదని,సంక్షేమాన్ని ఆపమని వారు పదే,పదే మాట్లాడటం దురదృష్టకరమన్నారు.పవన్ కల్యాణ్ రాజకీయాలకు పనికిరాడన్నారు.ఆయన నటుడుగా గొప్పవాడన్నారు.పోలవరంపై పవన్ విమర్శలకు వింతగా మాట్లాడుతున్నాడన్నారు.చంద్రబాబు ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌పై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ప్రణాళికబోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు,ఎంఎల్‌ఏ కైలే అనిల్‌కుమార్, ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, జెడ్పీచైర్మన్ ఉప్పల హరికా, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,ఏపీ సృజనాత్మక,సాంస్కృతిక శాఖ చైర్మన్ వంగపండు ఉషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో శివయ్య సేవలో విదేశీ భక్తులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి విదేశీ భక్తుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో సోమవారం ఆలయానికి అమెరికా, కెనడా, రష్యా దేశాలకు చెందిన సుమారు 40 మంది భక్తులు విచ్చేసారు.వారికి రాపూరు మండలంలో ప్రఖ్యాతిగాంచిన పెంచులకోనలో వెలసిన కరుణామయి ఆశ్రమం వ్యవస్థాపకురాలు విజయేశ్వరి దేవి నాయకత్వం వహించి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో విజయేశ్వరి దేవి విదేశీ భక్తులను శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరచూ తీసుకొస్తున్నారు. ఇక్కడి ఆలయ నిర్మాణ క్రమం,ఇక్కడ దాగున్న శిల్పకళా చాతుర్యం, ఆలయ ప్రాశస్త్యంను వివరిస్తున్నారు. అంతేకాక విదేశాల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ నిర్వహించే సేవలు పూజలు జరిపించుకుంటున్నారు. కొందరు భక్తులు విశేష మైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా కొందరు భక్తులు అభిషేక సేవల్లో పాల్గొంటున్నారు.

సోమవారం ఆలయంలో భక్తుల తాకిడి ఉండగా విదేశీ భక్తులు రావటం తో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆలయంలో వెలసిన స్వయంభువు, దేవేరిని దర్శించుకున్న వారికి ఆలయంలోని ప్రత్యేకతలను విజయేశ్వరి దేవి వివరించారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే పూజలు, అభిషేకాలు, దేవస్థానం చేపడుతున్న కాటేజీల నిర్మాణాలకు సంబంధించి వివరించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

ఏర్పాట్లను ఎఇఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దామోదరం తదితరులు పర్యవేక్షించారు.



# మృత్యుంజయస్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామివారికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, సేవలందించటం ఆనవాయితి. సోమవారం శివయ్య దర్శనానికి కూడా భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. అంతేకాక శివయ్య అభిషేక ప్రియుడంటారు. సోమవారం శివయ్యకు రుద్రాభిషేకాలు జరిపించుకొనుటకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఆలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి ప్రతి సోమవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఇక్కడ వర్షాభావం ఉన్నపుడు మృత్యుంయస్వామి అభిషేకాలు నిర్వహించటం ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు భక్తి శ్రద్ధలతో పూజలు జరపటం అభిషేకాలు జరపటం జరుగుతుంది. సోమవారం ఆలయంలోని ప్రధాన మూల విరాట్టు వద్ద రద్దీని తగ్గించుటకు మృత్యుంజయ స్వామి కి అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం స్వామి లింగానికి ముందు వెలసిన వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత మృత్యుంజయస్వామి అభిషేకాలను నిర్వహించారు. స్వామి వారికి షోడశాభిషేకాలు జరిపారు. తరువాత ప్రత్యేక అలంకారాల్లో భాగంగా పూలు, ఆభరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేసారు. ధూప, దీప నైవేద్యాలు మహామంగళ హారతులు సమర్పించారు.ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలతో మార్మోగింది.

# దేవుని చెంత సేవచేసుకునే భాగ్యం

## - టిటిడి పాలకమండలిలో సభ్యుడుగా దాసరి కిరణ్ ప్రమాణం



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు, అటు స్వామివారికి సేవకుడుగా పనిచేసే భాగ్యం కలగడం పూర్వజన్మసుకృతమని దాసరి కిరణ్‌కుమార్ తెలిపారు. ఇది దేవదేవుడు వెంకన్న ఇచ్చిన అవకాశం అన్నారు. టిటిడి బోర్డుసభ్యుడుగా ఇటీవల నియమితులైన దాసరి కిరణ్‌కుమార్ సోమవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు, ఆలయ అర్చకులు బోర్డు సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టు వెంకన్ననుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు,బోర్డు సెల్ డిప్యూటీ ఇఓ కస్తూరిబాయి, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు ,చిత్రపటం అందించారు.

# వివాహమైన మూడోరోజే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న పెళ్లికొడుకు

## కేసు నమోదు చేసిన పోలీసులు



**రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వివాహం అయ్యి మూడో రోజున పెళ్ళికొడుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. మృతుని చినాన్న, వార్డుమెంబరు దాసరి ఏసుబాబు ఇచ్చిన పిర్యాదులో వివరాలను జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ వెల్లడించారు. ఈనెల 17 తేదీన బోర్నగూడెం గ్రామానికి చెందిన కూరగాయలు వ్యాపారి బాలెం నాగభూషణం (30) ఇదే మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో కాకినాడ జిల్లా యర్రవరం పంచాయతీ సోమవరం గ్రామలో గల ఆలయంలో శాస్త్రోక్తంగా వివాహం అయ్యింది. 18 తేదీన మొదటిరాత్రి కార్యక్రమం అయిన పిదప 19 తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలు సమయంలో బహిర్భూమికి వెళ్ళి వస్తానని చెప్పి గ్రామసమీప వాగు వద్ద ఉన్న నెమలిచెట్లుకు తాడుతో నాగభూషణం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికులు చూసి మృతదేహాన్ని మృతుని ఇంటికి తీసుకుని వచ్చారు. సంఘటనా ప్రాంతాన్ని రాజవొమ్మంగి సిఐ రవికుమార్ పరిశీలించారు. మృతుని పెదనాన్న ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. ఈకార్యక్రమంలో చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎస్ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్ గంగాధర్, విఆర్ఓ నాగేశ్వరరావు, విఆర్ఏ సాగిన అర్జున్ పాల్గొన్నారు.





# విద్యాభివృద్ధికి జగన్ పెద్దపీట

## రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

**గన్నవరంరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సియం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గన్నవరంలోని వివిఎస్. సెయింట్‌జాన్స్ పాఠశాలలో సోమవారం సాయంత్రం పేరెంట్స్‌డే కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనతి జ్యోతి ప్రజ్వలన చేసి కార క్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సియం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. అమ్మఒడి కార్యక్రమం ద్వారా పేదవిద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. పేదవిద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. చదువు ద్వారానే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చక్కగా చదువుకోవాలని కోరారు. ఈపాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో దేశవిదేశాల్లో ఉన్నారని, క్రమశిక్షణకు ఈపాఠశాలను మారుపేరుగా చెప్పవచ్చున్నారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వేంపాటి విశ్వకాంత్‌కుమార్, ఏపిఎస్ఎస్‌డిసి లిమిటెడ్ ఉపాధ్యక్షులు డాక్టర్ జి.శేఖర్‌బాబు, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు పి.రవికుమార్ తదితరులు ప్రసంగించారు.

# నాటా తెలుగు మహాసభలు: సీఎం జగన్‌కు ఆహ్వానం



డల్లాస్‌లో జరిగే తెలుగు మహాసభలకు ఆహ్వానం అందిస్తోన్న ఆటా సభ్యులు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలోని డల్లాస్ రాష్ట్రంలో 2023 జూన్30 నుంచి జూలై2 వరకు జరిగే నాటా తెలుగు మహాసభలకు ఏపీ సీఎం జగన్‌కు ఆహ్వానం లభించింది.నాటా ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి కొరసపాటి.నాటా సభ్యులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రతాప్‌రెడ్డి బీమిరెడ్డిలతో కూడిన బృందం సోమవారం సీఎం జగన్ కార్యాలయానికి చేరుకుంది.వారు సీఎం జగన్‌ను కలుసుకుని నాటా తెలుగు మహాసభలకు రావాలని ఆహ్వానించారు.సభల్లో నార్త్ అమెరికా ప్రాంత తెలుగువారితో పాటు,ఆ దేశంలోనే వివిధ రాష్ట్రాల వారు ఈ సభకు వస్తారని సీఎం జగన్ నాటా ప్రతినిధులు వివరించారు. జూన్30నుంచి మూడు రోజుల పాటు సభలో తెలుగుతేజం ఉట్టిపడుతుందని వారు సీఎం జగన్ వివరించారు. సీఎం జగన్‌కు నాటా తెలుగుసభల ఆహ్వానం అందించిన ఆ సంస్థ సభ్యులు లాంచనంగా ఆయనకు చిరు సత్కారం అందజేసారు.ఆహ్వానంతో పాటు,అద్భుతమైన జ్ఞాపికను అందించారు.వారి ఆహ్వానం పట్ల సీఎం జగన్ స్పందించారు.సభలకు వచ్చేందుకు సముఖతను వ్యక్తం చేసారు.

# అరెస్టులతో రైతు ఉద్యమాన్ని ఆపలేరు

## కలెక్టరేట్ ప్రధాన ద్వారంపైకి దూసుకెళ్లిన సిపిఐ శ్రేణులు

## పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అరెస్టు

**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాన్ వల్ల రైతులకు జరిగిన నష్టాలపై సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ముందుగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట సోమవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పురుగు పట్టిన పత్తి, కంది మొక్కలు ప్రదర్శిస్తూ కలెక్టరేట్ ఎదుట బైఠాయించి వినూత్న నిరసనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగాపంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురంజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు కార్యాలయంలోకి వెళ్తున్న సిపిఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తమ నేతలను పోలీసులు అడ్డుకుఆన్నరని ఆగ్రహించిన ఆ పార్టీ శ్రేణులు కలెక్టరేట్ ప్రధాన ద్వారంవైపు దూసుకెళ్లారు. వెంటనే పోలీసులు రాష్ట్ర కార్దయర్శి రామకృష్ణ సహా, కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్దయర్శి జాఫర్, ఇతర నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదలచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతివృష్టి, అనావృష్టి, నకిలీ విత్తనాలతో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం దుర్భిక్షంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50వేలు, పండ్లతోటల రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్లు, వరదల భీభత్సంతో అన్ని రకాల పంటలు నాశనమయ్యాయని దీంతో రైతాంగం దుర్భిక్షం ఎదుర్కొంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్న అధికారులు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర నాయకులు రైతుల దయనీయ స్థితిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వాళ్లే చెప్పులతో బాదుకుంటున్నారని మండి పడ్డారు. అనంతలో ప్రధానంగా వేరుశనగ, పత్తి, వరి, కంది, మిరప తదితర వాణిజ్య పంటలు, కర్నూలు జిల్లాలో ఉల్లి, టమోటా సహా అన్ని రకాల పండ్ల తోటల రైతులు





నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు, రైతులు

ఆదాయం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రకృతి వైపరీత్యాలుమరోవైపు నకిలీ విత్తనాలతో పత్తి రైతులు పూర్తిగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. అధికార పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానందరెడ్డి కనుసన్నల్లోనే 31 కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసినట్లు తెలిసిందన్నారు. దీంతో పత్తి రైతులు ఎకరాకు 30వేలు నుంచి లక్ష రూపాయల వరకు నష్టపోయారని ఏకరువు పెట్టారు. ఇంతా జరుగుతున్నా బాధిత రైతులను ఆదుకోవలనే ఇంకిత జ్ఞానం కూడా అధికార పార్టీకి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో రైతు ఉద్యమం కనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 20న కర్నూలు, 21న నంద్యాల జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాష్ట్రం దిగొచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు చెన్నప్ప యాదవ్, గోవిందు, జిల్లాకార్యవర్గసభ్యులు సంజీవప్ప, రామకృష్ణ, శ్రీరాములు, లింగమయ్య, గోపాల్, రంగయ్య, రమణయ్య, కత్తి నారాయణస్వామి, పద్మావతి, కేశవరెడ్డి, మల్లికార్జున,

నాగార్జున, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయి స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగం రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 12లక్షల లీటర్లకు



డెయిరీ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త:** సంగం డెయిరీ రోజువారి ఉత్పత్తి సమార్ధ్యాన్ని ఎనిమిది లక్షల లీటర్ల నుంచి 12లక్షల లీటర్లకు పెంచాలని, పశుదాణా కార్మాగారం ఉత్పత్తి సామర్ధ్యాన్ని వంద మెట్రిక్ టన్నుల నుండి రెండు వందల మెట్రిక్ టన్నులకు పెంచుతున్నట్లు సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చెప్పారు. చేబ్రోలు మండల, వడ్లమూడి సంగం డెయిరీలో సోమవారం డెయిరీ పాలకవర్గ సమావేశం జరిగింది. తెలుగు రాష్ట్రాలలో మూడు ప్రాంతాలలో శాటిలైట్ డెయిరీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాజమండ్రి, విశాఖపట్టణం మధ్య ఒకటి, నెల్లూరు జిల్లాలో ఒకటి, తెలంగాణాలో మరో డెయిరీని త్వరలో ఏర్పాటు చేస్తామ న్నారు. దేశవాళి గేదెలు, ఆవుల నుంచి వచ్చే పాలలో అధికంగా ఉండే ఏ2 ప్రోటీన్ మిల్క్‌ను ప్రత్యేక బ్రాండ్‌తో సంగం డెయిరీ మార్కెట్‌లోకి తీసుకు రానుందని ఆయన వివరించారు. సంక్రాంతికి కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తున్నామని తెలిపారు.

డెయిరీ పాలసేకరణను విస్తృతస్థాయిలో పెంచాలని పాలకవర్గ సమావేశంలో నిర్ణయించామన్నారు. అనంతపురం జిల్లాలో కొత్తగా రెండు చిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణాలో మహబూబ్‌నగర్, రాజమండ్రి ప్రాంతంలో పాల ఉత్పత్తులను మార్కెట్లోకి అందుబాటులోకి తెచ్చామన్నారు. పశుదాణా కార్మాగారంలో 45లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్ర పశుసంవర్థకశాఖామంత్రి సిదిరి అప్పలరాజు సంగం డెయిరీ గురించి చేసిన ఆరోపణలు రాజకీయంగా కావాలని చేసినవే తప్ప మరొకటి కాదని ఛైర్మన్ నరేంద్రకుమార్ అన్నారు. రాజకీయంగా ఆరోపణ చేయడం ద్వారా సంగం డెయిరీ ప్రతిష్ట దిగజార్చాలని ఈ ప్రభుత్వం అనేక పర్యాయాలు ఒత్తిడి తీసుకొచ్చిందన్నారు.ఉత్పత్తిదారులు, వినియోగాదారుల నమ్మకమే పెట్టుబడిగా ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని ఛైర్మన్ నరేంద్రకుమార్ తెలిపారు.

భారత ప్రభుత్వం- ఆర్థిక మంత్రిత్వ శాఖ- ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ (బ్యాంకింగ్ డివిజన్)
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఓ.ఎ.నెం.106/2014లోని ఆర్.పి.నెం.387/2017

ఈ దిగువ వారి మధ్య :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం.
మరియు :
మెస్సర్స్ సాయికృష్ణ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు.
విషయం : క్లెయిమ్ పిటిషన్‌లో Ch బ్యాంక్ కౌంటర్ దాఖలు చేయనందున/బిడ్డర్‌ల జాబితా & ధరావత్తు వివరాలు సమర్పించకపోవడం /అమ్మకం వాయిదా పేపర్ పబ్లికేషన్‌ను సమర్పించకపోవడం వల్ల ఇ-వేలం అమ్మకం వాయిదా

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఓ.ఎ.నెం.106/2014లోని ఆర్.పి.నెం.387/2017 యొక్క తేది.30-09-2022 నాటి సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకం నోటీసు/తేది:09-11-2022/24-11-2022/02.12.2022 వాయిదా ఆర్డర్ ప్రకారం తేది.11-11-2022/28-11-2022/05-12-2022/19.12.2022న ఉ॥11-00 గం॥లకు సర్వీస్ ప్రొవైడర్ : https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా జరుగవలసిన షెడ్యూల్ ఆస్తుల వేలం క్లెయిమ్ పిటిషన్‌లో Ch బ్యాంక్ కౌంటర్ దాఖలు చేయనందున/ బిడ్డర్‌ల జాబితా & ధరావత్తు వివరాలు సమర్పించకపోవడం /అమ్మకం వాయిదా పేపర్ పబ్లికేషన్‌ను సమర్పించకపోవడం వల్ల మరల తేది.30-12-2022నకు వాయిదా వేయబడినది. బిడ్లు దాఖలు చేయుటకు చివరి తేది.28-12-2022 మరియు క్రింద సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/ స్పీడ్‌పోస్టు/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ ధృవీకరించబడిన కాపీలతో పాటుగా పూరించిన బిడ్ ఫారమ్ హార్డ్ కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది.29-12-2022 సా॥4.00 గం॥లలోపు. మిగిలిన అన్ని నియమ నిబంధనలలో ఏవిధమైన మార్పులేదు.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 16 డిసెంబర్ 2022న విశాఖపట్నం నందు జారీచేయబడినది).

సం/- (జి.వాసుదేవ రావు)
రికవరీ ఆఫీసర్ - I

20-12Pg4F:Layout 1 12/20/22 12:03 AM Page 1



మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.

-నెపోలియన్

# 'గోల్డెన్ బాల్' అర్జెంటీనా

ప్రపంచం మొత్తం ఈ ఒక్క మ్యాచ్ కోసమే ఉత్కంఠతో ఎదురుచూసింది. దీనికి తోడు మ్యాచ్ కూడా ఆద్యంతం రెండుదేశాల ప్రజలను నరాలు తెగే ఉత్కంఠకు గురిచేసింది. అదే ఫ్రాన్స్, అర్జెంటీనాలమధ్య జరిగిన ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌కప్ ఫైనల్‌మ్యాచ్. ఖతార్‌లోని అత్యాధునిక దోహా స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో అర్జెంటీనా చివరి నిమిషంలో పెనాల్టీ షూటౌట్‌తో విజేతగా నిలిచింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. అర్జెంటీనా మూడోసారి ప్రపంచకప్‌ను గెలుచుకని విశ్వవిజేతగా నిలిచింది. చివరి నిమిషం వరకూ నువ్వా నేనా అనేట్లు సాగిన ఈ మ్యాచ్‌లో అనుక్షణం ఉత్కంఠ భరితంగానే సాగింది. ప్రతిఘడియా అపురూంగానే సాగింది. ఓవైపు అర్జెంటీనా పరంగా లియోనల్ మెస్సీ, మరోవైపు ఫ్రాన్స్ నుంచి కిలియన్ ఎంబాపే ఇరువురూ ఎవరికి వారే తగ్గకుండా హోరాహోరీ పోరును కొనసాగించారు. రెండుసార్లు చెరి సమంగా నిలిచిన ఈ ఫైనల్ మ్యాచ్ చివరికి అర్జెంటీనా యోధుడు మెస్సీపరం అయింది. గోల్డెన్ బాల్ అందుకున్నాడు. ఈ ఏడాది నవంబరు 20 నుంచి ఈనెల 18వరకూ సాగిన ఈ మ్యాచ్‌ల్లో క్వార్టర్,సెమీస్ దాటుకుని ఫైనల్స్ దాకా వచ్చిన జట్లు రెండేరెండు అని చెప్పుకోవాలి. మొత్తం 32 దేశాలు తమ జట్లను పంపించాయి. ఇవన్నీ కూడా ఫిఫాలో పాల్గొనేందుకు అర్హత సాధించాయి. 24 దేశాలు గతంలో అంటే 2018లో జరిగిన టోర్నీలో పోటీపడ్డాయి. గల్ఫ్‌దేశంలో ఈసారి మొట్టమొదటిసారి ఫిఫా ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఆదివారం నాటి మ్యాచ్‌లో సూపర్ స్టార్ మెస్సీ తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. ఫ్రాన్స్‌ను ఓడించి అర్జంటీనాను ప్రపంచ విజేతగా నిలపడంతోపాటు తాను సైతం ఛాంపియన్‌గా నిలిచానని గర్వంగా ప్రకటించాడు. అర్జంటీనా పెనాల్టీ షూటౌట్‌లో 4:2గోల్స్‌తోపైచేయి సాధించింది. అర్జంటీనా చివరిసారిగా 1986లో డీగో మరడోనా నాయకత్వంలో ప్రపంచకప్ సాధించింది. మొత్తంగా మూడోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఒకదశలో అన్ని విభాగాల్లోను మెస్సీ జట్టు ఆధిపత్యంతో దూసుకుపోవడం, ఫ్రాన్స్ జట్టు తేలిపోయినట్లుగా అభిమానులు భావించారు. ఫ్రాన్స్ డిఫెన్స్‌ను అర్జెంటీనా జట్టు చివరివరకూ కట్టడిచేసేందుకు అరహరం కృషిచేసింది. ఈమ్యాచ్‌మొత్తం రెండుసార్లు సమయం పొడిగించారు. 2:2తో ఒకసారి కాగా మరో పర్యాయం పొడిగించిన సమయంతో 3:3తో సమం అయింది. ఇక చివరికి పెనాల్టీ షూటౌట్‌లే ఫైనల్ మ్యాచ్‌కు దిక్కయ్యాయి. ఫస్టాఫ్‌నుంచే 2:0తో అర్జెంటీనా ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో కూడా తన దూకుడును చూపించింది. పట్టుకోల్పోకుండా ప్రత్యర్థి ఫ్రాన్స్‌పై అటాకింగ్ షాట్లు విసిరింది. ఫ్రాన్స్‌గోల్ కీపర్‌కు ఒకదశలో అర్జెంటీనా షాట్లను అడ్డుకోవడమే తలకుమించిన భారంగా మారిందనడంలో సందేహంలేదు. సెకండాఫ్‌లోనే ఇక ఫ్రాన్స్ తన దాడిని షురూ చేయడంతో అర్జెంటీనా ఒకదశలో నెమ్మదించింది. నిమిషన్నర వ్యవధిలోనే ఆట స్వరూపం మొత్తం మారిపోయింది. స్టార్ ఆటగాడిగా తనపై ఉన్న భారీ అంచనాలను నిజంచేస్తూ రెండుగోల్స్‌ను సాధించి ఫ్రాన్స్‌ను పోటీలో నిలబెట్టాడు ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపె. అర్జెంటీనా బాక్స్‌లో కోలోమౌనిని ఒటామెండిపడేయడంతో ఫ్రాన్స్‌కు పెనాల్టీషాట్ లభించింది. 80వ నిమిషంలో ఎంబాపె సద్వినియోగంచేసుకున్నాడు. అర్జెంటీనా తేరుకునేలోపే మరోగోల్‌చేసి అర్జెంటీనాకు ఒకదశలో చెమటలు పట్టించాడు. అదనపు సమయంలోనూ మ్యాచ్‌ను రెండుదేశాల జట్లు ఉత్కంఠతో నింపేసాయి. 108వ నిమిషంలో గోల్‌తో మెస్సీ తన జట్టును మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అదే అదునుగా అదనపు సమయం ముగుస్తుందనగానే ఫ్రాన్స్‌ఆటగాడు ఎంబాపె కోలుకుని పెనాల్టీ షూట్‌లో మెరిసాడు. దీనితో మళ్లీ స్కోరు 3:3తో సమంగా నిలిచింది. ఇక చివరికి షూటౌట్లు తప్పవని నిర్వాహకులు నిర్వహించారు. ఈ షూటౌట్‌లో అర్జెంటీనా గోల్‌కీపర్ మార్టినెజ్ హీరోగా నిలిచాడు. ఫ్రాన్స్ తన మొదటి పెనాల్టీని ఎంబాపె గోల్ చేయగా తర్వాత షూట్‌ను మెస్సీ గోల్‌చేసాడు. ఫ్రాన్స్ తరపున కోమన్ రెండో పెనాల్టీ షూట్‌చేస్తే చైమని మూడో పెనాల్టీ వరుసగా విఫలం అయ్యాయి. మళ్లీ జట్టు ఆధిక్యంలోకి రావడంతో అర్జెంటీనాఅభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. నాలుగో పెనాల్టీని సద్వినియోగంచేసి కోలోమౌని ఫ్రాన్స్ ఆశలను సజీవంగా ఉంచాడు. తర్వాత మాంటియల్ ఫ్రాన్స్ గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి పెనాల్టీషూట్‌లో గోల్‌చేయడంతో ప్రపంచకప్ అర్జెంటీనా పరం అయింది. బ్రెజిల్ ఆటగాడు పీలే, అర్జెంటీనా ఆటగాడు డీగోమరడోనా ఫుట్‌బాల్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లుగా పేరున్న ఫుట్‌బాలర్లు. నైపుణ్యాలు, మెళుకువలు చూపించడంలో వీరికి వీరే సాటి. వీరి తర్వాత స్థాయిలోనే ఇపుడు పోర్చుగల్‌నుంచి క్రిస్టియానో రొనాల్డో, అర్జెంటీనా నుంచి లియోనల్ మెస్సీలు నిలిచారు. ఇపుడు ప్రపంచకప్‌లో రొనాల్డోతో పోలిస్తే మెస్సీ ఎన్నోమెట్లు అధిగమించాడు. ఇదే తన చివరి మ్యాచ్‌గానే చెపుతూ వచ్చినా తన కెరీర్ మరింతగా కొనసాగించాల్సి ఉందని, మరికొంతకాలం కొనసాగుతానని ఈ విజయోత్సాహంలో ప్రపంచానికి చాటి చెప్పాడు. అత్యధికంగా గోల్స్‌చేసిన వీరుడిగానూ, అత్యధికంగా బాల్ అసిస్ట్ చేసిన వీరుడుగానూ, ప్రపంచకప్‌లు సాధించిన ఫుట్‌బాలర్‌గానూ అర్జెంటీనా పేరుప్రతిష్టలను మరింతగా ఇనుమడింపచేసిన మెస్సీకి ఇపుడు ఆదేశం జేజేలు పలుకుతోంది. మొత్తంగా చూస్తే ఫిఫా ప్రపంచకప్ ఈసారి క్రికెట్‌మ్యాచ్‌లకంటే అత్యధిక వీక్షణ కలిగిన టోర్నీగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఎడం, ఎడంగా నాటిన మొక్కలు కూడా పెరిగే కొద్దీ దగ్గరపడి కలుసుకుంటాయి. కానీ మనుషులు పెరిగిన కొద్దీ దూరమవుతారు.



కొడవటిగంటి కుటుంబరావు

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# ప్రజావాక్కు



## బిజెపి వాదనలో హేతుబద్ధత లేదు!

విభజన హామీల అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. అయినా ఆ పార్టీ నేతలు ఇంకా వితండవాదన మానలేదు. ఉదాహరణకు ప్రత్యేకహోదా. ప్రత్యేకహోదా డిమాండ్ చేసి హామీ పొందింది ఆనాటి రాజ్యసభలో బిజెపినేతలే! తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీచట్టంలో పెట్టలేదు. కనుక అమలు చేయలేమన్నారు. హామీ పొందిన రోజు చట్టంలో పెట్టాలని ఎందుకు అడగలేదు? ఆనాడు బిల్లుకు బిజెపి ఆమోదం తప్పనిసరి! అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకి అవుతుందన్న ఆలోచనతో విభజన చట్టానికి సవరణ తీసుకువచ్చి తెలంగాణకు చెందిన తొమ్మిది మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపారు. అదే విధంగా ప్రత్యేక హోదాను కూడా విభజన చట్టంలో చేర్చే అవకాశంఉంది. ఆ తర్వాతమాట మార్చి అసలు ప్రత్యేక హోదా అనేది ఇకపై ఏ రాష్ట్రానికి ఉండదని నమ్మబలికి అప్పటి వరకు ఏ రాష్ట్రాలైతే ప్రత్యేక హోదాను కలిగి ఉన్నాయో వారికి ఇస్తున్నరాయితీలు కొనసాగిస్తున్నారు. కేంద్ర పాలకులు రాజకీయ సంకుచిత ఆలోచనలతోనే పాలన సాగిస్తున్నారు. దేశ విశాల ప్రయోజనాలుకాపాడాలన్న బుద్ధికుశలత వారిలో లోపించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విద్యాబోధన ఎలా?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో 50677 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంట్‌కు తెలియపరిచారు.ఇంత పెద్దసంఖ్యలో ఖాళీలు ఉంటే విద్యార్థులకు బోధించేదెవరు? ఉపాధ్యాయ పోస్టులు ఖాళీయే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కూడా మృగ్యం.ఈ పరిణామాలతో లక్షల సంఖ్యలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు రాని పరిస్థితి నెలకొంది. ఇక అమ్మఒడి, నాడు–నేడు అంటూ పాలకులు చేస్తున్న ఆర్భాటపు ప్రచారం వలన ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పవచ్చు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## దివ్యాంగ పట్టభద్రులు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగులు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పి.హెచ్.డి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయాలలో పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగ వికలాంగులకు వయోపరిమితి దాటిపోతుంది. వారిని గుర్తించి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## పేదరిక నిర్మూలన ఉత్తి నినాదమేనా!

గత పాలకుల హయాంలో ధరలు కాస్తోకూస్తో అదుపులో ఉండేవి కొంతలో కొంత నయం. ఇప్పుడా పరిస్థితి కొంచెం కూడాలేదు.రోజురోజుకి నిత్యావసర ధరలు ఆకాశనంటుతున్నాయి. కిందికి దిగి రావడం లేదు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనుకుంటూ నిట్టూరుస్తున్నాడు మధ్యతరగతి జీవి. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వాధినేతలు మాత్రం తమకోసం బడా పారిశ్రామికవేత్తల కోసం కోటీశ్వరుల కోసం ఉపయోగపడే పనులు చేస్తున్నారు. వారు ఎక్కి తిరగడానికి విమానాశ్రయాల సంఖ్యను పెంచుతున్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ధరలు తగ్గితే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. పేదరికం తగ్గుతుంది. పేద జనాలకు కావలసింది విమానాశ్రయాలు కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఎమ్మెల్యేలదే తప్పా?

ఈ అవినీతి ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు. సమీక్షలకు వెళుతున్న సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి ఈ అసమ్మతి అన్ని నియోజకవర్గాల్లో ఉందని వాపోతున్నారు. నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగురెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారు బరిలోకిదిగారు. మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చు పెట్టాలి? ఇళ్ల స్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండు, గుట్టలుఅన్నీకబళిస్తున్నారు.ఇందుకు పాలకులదేబాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## మహిళా చట్టాల దుర్వినియోగం

నేటి సమాజంలో కొందరు మహిళలు, భార్యలు వారి భర్తలు, పురుషులపట్లఅమానుషంగా ప్రవర్తిస్తున్నారు.నచ్చినట్టు, లొంగినట్టు ఉండకపోవడాన్ని సహించలేక అర్థంపర్థం లేని నిరాధారమైన ఆరోపణలతో అభాసుపాలు చేస్తున్నారు. పోలీసు స్టేషన్, మహిళా పిఎస్, సఖీ కేంద్రాల్లో ఫిర్యాదు చేస్తూ వారి కోసంతెచ్చిన వరకట్నం,గృహహింస, 498ఎ, నిర్భయ లాంటి చట్టాలు దుర్వినియోగం చేస్తున్నారు. అంతేకాకుండా వారి వివాహేతర సంబంధాలకు భర్తల అడ్డు తొలగించుకోవడానికి వారిని హత్య చేయించడం, గుండాలతో కొట్టిస్తూ, బెదిరిస్తున్నారు. ఇలాంటివారిపట్ల పోలీసులు,న్యాయస్థానాలు లోతుగా దర్యాప్తు విచారణ చేపట్టి నిందితుల్ని తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థి స్కాలర్‌షిప్‌లపై వెనుకడుగు!

**ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసా గుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవస రమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు-టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్ప డుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది.**

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

పేరుకు మాత్రం గొప్ప పథకాలతో ఊరిస్తూ ప్రజల జీవన వ్యయం పెంచేసి తమాషా చూస్తున్న కేంద్రం తాజాగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు వెనుకడుగువేసింది.2022–23 విద్యాసంవత్సరం నుంచి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. దీంతో బడ్జెట్‌లో ఆ మేరకు నిధుల కేటాయింపు ఆపేస్తుంది. ఇప్పటివరకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇచ్చేవారు.ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, మైనారిటీ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఇస్తారు. ఇకపై 9,10 తరగతుల విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్స్‌ఇస్తారు.మిగతా వారికి ఇచ్చే నిధుల్ని కేంద్రం మిగుల్చుకోవాలని చూస్తోంది. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఆపేస్తున్న కేంద్రం దానికి ఓ సాకు కూడా వెతికింది. విద్యాహక్కు చట్టం –2009 ప్రకారం 1 నుంచి 8వ తరగతివరకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నిర్బంధ ఉచిత విద్య అందిస్తోంది. కాబట్టి 8వ తరగతి వరకు స్కాలర్ షిప్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు తాజాగా ప్రకటించాయి. ఇకపై 8వ తరగతి వరకు కేంద్రం అందించే స్కాలర్ షిప్‌లు ఎవరికీ ఇవ్వడం లేదని తేల్చి చెప్పాయి.రెండు ప్రభుత్వ స్కాలర్ షిప్‌లకు అర్హులైన ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు చెందిన పాఠశాల పేద విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచి భారీగా తగ్గించబడింది. ఓబిసిలకు ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్, మైనారిటీలకు ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ అనే రెండు పథకాలను కేంద్రం సవరించింది. తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన వారికి మాత్రమే అర్హతను పరిమితం చేయడం ద్వారా. ఇప్పటివరకు రెండు స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతుల విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నుండి ఓబిసి స్కాలర్‌షిప్ కోసం మునుపటి 2017–18 మార్గదర్శకాలు ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 10 నెలలపాటు నెలకు రూ.100, హాస్టల్ బోర్డర్‌లకు మూడు నుండి పదో తరగతి వరకు నెలకు రూ.500 అందించాయి. సంవత్సరానికి పది నెలలు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి రూ.500 లంప్సమ్ గ్రాంట్‌కు కూడా అర్హులు. అర్హత కోసం కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.2.5 లక్షలు. సవరించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి బిసి విద్యార్థులు సంవత్సరానికి నాలుగువేల రూపాయలు అందుకుంటారు. ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయకుండా ఆదాయ కట్‌ఆఫ్ రూ.2.5 లక్షల వద్ద మారదు. ఓబిసిలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పరిధిని ఎందుకు కుదించారని విపక్షాలు అడిగిన ప్రశ్నకు సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ రాతపూర్వక సమాధానంలో, విద్యాహక్కు చట్టం కింద ఉచిత, నిర్బంధ విద్యను అందించడమే కారణమని పేర్కొన్నారు. ఈ కింది విధంగా స్కాలర్‌షిప్‌ను హేతుబద్ధీకరించడం జరిగింది. ఆర్టీఈ చట్టం 2009 ప్రతి బిడ్డకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను (ఒకటో తరగతికి నుంచి ఎనిమిది వరకు) అందించడానికి ప్రభుత్వం తప్పనిసరి చేసింది. దీని ప్రకారం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఓబిసి కోసం ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద కవర్ చేయబడతారు. స్కాలర్‌షిప్ మొత్తం పెంచబడింది. డే స్కాలర్‌లు, హాస్టలర్లకు ఏకరీతిగా చేయబడింది. డే స్కాలర్‌లకు ఏడాదికి రూ. వెయ్యి నుంచి నాలుగువేల వరకు ఎగబాకగా, హాస్టల్ బోర్డర్‌లకు ఏడాదికి ఐదువేల నుంచి పడిపోయినట్లు తెలుస్తోంది. ఆర్టీఈ చట్టం ఏప్రిల్ 2010లో



అమల్లోకి వచ్చింది. అయితే కేంద్రం ఇప్పటివరకు ఒకటి నుంచి పదో తరగతుల విద్యార్థులకు ఓబిసి స్కాలర్‌షిప్‌ను ప్రోత్సాహకంగా, విద్యకు సంబంధించిన ట్యూషన్ ఫీ–యేతర ఖర్చులను కవర్ చేసే మార్గంగా కొనసాగించింది. 2017–18 మార్గదర్శకాలు ఓబిసిలు, అడ్వాన్స్ కులాల మధ్య అసమానతలు నొక్కిచెప్పాయి. ప్రత్యేకించి ఈ లక్ష్య సమూహాలకు అంటే వెనుకబడిన తరగతులకు, జనాభాలో వెనుకబడిన యేతర వర్గాలతో పోల్చితే వారికి స్థాయిని అందించడానికి వివిధ కొత్త పథకాలు ప్రవేశపెట్టడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని భావించబడింది. ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసాగుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవసరమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు–టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది.మైనారిటీ విద్యార్థుల కోసం ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ సంవత్సరానికి రూ.లక్షలోపు తల్లిదండ్రుల ఆదాయం ఉన్న వారికి అందించబడింది. ప్రతి సంవత్సరం 30లక్షల కొత్త స్కాలర్‌షిప్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం. వాటిలో 30 శాతం బాలికలకు. ఒకటి నుండి పదోతరగతి వరకు డే స్కాలర్‌లు నెలకు రూ.100, ఆరు నుండి పదో తరగతి వరకు హాస్టల్ బోర్డర్‌లకు నెలకు రూ.350 ట్యూషన్ ఫీజుతోపాటు నెలకు రూ.600 నిర్వహణ భత్యం లభించింది. స్కోప్ ఇప్పుడు తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయబడినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే కొత్త మొత్తాలు, ఆదాయ కట్‌ఆఫ్ ఏమిటో నిర్ధారించడం సాధ్యంకాదు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ ఏడేళ్లుగా అమలులో ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు కుదించాల్సిన అవసరమేముంది. ఉచిత నిర్బంధ విద్య అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది కూడా సజావుగా సాగడం లేదు. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే ఒకటి నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులకు ప్రీ మెట్రిక్‌స్కాలర్ షిప్ అందకుండా చేస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైనవర్గాల వారికి సమప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఓబిసి వర్గాలకు ఎక్కడనుండి వచ్చింది. రిజర్వేషన్స్‌కు ప్రాతిపదిక కులం మాత్రమే. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం. అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పును వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చజరగాలి.రిజర్వేషన్లు 50శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పుప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణనద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. 1931జనాభా లెక్కల ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతంగా మండల్ కమిషన్ పేర్కొంది. ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది.ఎందుకంటే 1931 తర్వాత దేశవ్యాప్తంగా చాలా కులాలను ఓబిసి జాబితాలో చేర్చారు. ఇప్పుడు లెక్కలు తీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు మనం అవకాశం ఇవ్వొద్దు. మన భవిష్యత్తుతరాలు మనల్ని నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. ●

# సమాజం 'మాదక రహితం' కాగలదా?

ఆళవందార్ వేణు మాధవ్

రాబోయే పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా యువతి, యువకులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా మహమ్మారి వలన ఒకరినొకరు కలుసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం భారతీయ సంస్కృతి కాకున్నను యువత అధిక ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరం. నూతన సంవత్సర వేడుక సందర్భంగా నగరాల్లో విష సంస్కృతి పేట్రేగిపోతుంది. నూతన సంవత్సరం అనగానే పబ్, బార్లు రెస్టారెంట్లు, హోటళ్లు మొదలే బుక్ చేసుకోవడం, అందులో మద్యం, మత్తుపదార్థాల సేవనం ఎక్కువ మోతాదులో పెరుగుతుంది. వేడుకలు జరుపుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారికి నష్టం జరగకుండా చూసుకోవాలి. యువతి, యువకులు చేసే అర్ధరాత్రి డిజే శబ్దాలు, పటాకుల మోతతో నిద్రించే పిల్లలు, వృద్ధులు, రోగులకు ఆటంకంగా ఉంటుంది. ఈ బార్లు, పబ్‌లలో డ్రగ్ తీసుకొని రోడ్లపై నానా హంగామా చేయడం మన సంస్కృతికాదు. దేశంలో మత్తు సామ్రాజ్యం విస్తరిస్తోంది.ముంబయి, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నందు వల్ల అక్రమ డ్రగ్స్‌వ్యాపారం పెరిగింది. సముద్ర తీరాల్లో ఉన్న పోర్టుల అజమాయిషీ ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నందువలన దేశంలో అక్రమ డ్రగ్స్,మారణాయుధాల రవాణా పేట్రేగిపోతుంది. వీటిపై ప్రభుత్వ పెత్తనం తగ్గి కార్పొరేట్ శక్తులది పై చెయ్యిగా ఉంది.గుజరాత్‌లోనిముంద్రా పోర్ట్‌లో ఇరవై ఒక్కవేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడటం అంటే ఎంత మొత్తంలో అక్రమ మాదకద్రవ్యాలు దిగుమతి అవుతుందో తెలుస్తుంది.



ఒకప్పుడు నగరాల్లో డ్రగ్స్‌వాడకం ఉండేది. నేడు గ్రామీణ ప్రాంతాల్లోకి కూడాఎగబాకింది.నగరాల్లో ఐటిరంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు అధిక సంపాదనతో ఉన్న యువతకు పని ఒత్తిడి కారణంగా కుటుంబాలకు దూరంగా ఉంటూ ఒంటరి జీవితాలకు అలవాటుపడి ఏదో నూన్యత భావంతో జీవిస్తున్న వారు ఎక్కువగా డ్రగ్స్‌కుబానిసలవుతున్నారు.నూతన సంవత్సర వేడుక నిర్వాహకులు సినీ తారలతో కార్యక్రమాల నిర్వహణ, అశ్లీల భంగిమలతో కూడిన నృత్యాలు చేయించడంతో పాటు డ్రగ్స్,మత్తుపానీయాల వినియోగ అనుమతినివ్వడంతో యువత రెచ్చిపోతోంది.వినోదం కొరకు వచ్చిన యువతులపై అత్యాచారాలు జరిగిన ఘటనలు మనకళ్లముందు జరిగినవి.మత్తుపదార్థాల సేవనంతో అధికవేగంగా వాహనాలు నడపడంతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. చైనా, వియత్నాం, ఇస్లామిక్ దేశాల్లో అమలు పరుస్తున్న మత్తుమందుల నేరాలకు మరణ శిక్ష విధిస్తున్న దేశ జాబితాలో భారతదేశం చేరాలి. యువతనే కాకుండా పెళ్లి కాబడి కుటుంబంతో గడు పుతున్నవారు కూడా మత్తుపదార్థాలకు అలవాటుపడి కుటుంబవ్యవస్థ చిన్నాభిన్నం చేస్తున్నారు. కావున నూతన సంవత్సరం వేడుకల్లో అపశ్రుతులు జరగక ఉండాలంటే అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా ఉండి పబ్, క్లబ్, రెస్టారెంట్లలో మత్తుపదార్థాల వాడకం నిషేధించాలి.నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలంటే సంగీత్, కచేరి, సాంప్రదాయ నృత్యాలు, నిర్వహించుకుంటూ నూతనసంవత్సరంలో మాదకద్రవ్య రహిత భారత్‌గా మారేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా మత్తు భూతాన్ని తరిమికొట్టాలి. అప్పుడే అందరికి శుభం జరుగుతుంది. ●

# మానవత్వానికే మచ్చగా మారుతున్న జెండర్ వివక్ష?

నీలం సంపత్

ఈ విశాల విశ్వంలో మానవాళి సృష్టికి మూలం స్త్రీ పురుషుల సంగమమే అయిన నేపథ్యంలో మనిషి పుట్టుకకే కాదు మనుగడలో సైతం స్త్రీపురుషులిద్దరూ సమాన సామాజిక హోదాతో జీవించవలసిన వారేనని చెప్పకతప్పదు. కాని ఆచరణలో మనదేశంలో వేదకాలంలో మాత్రమే స్త్రీ,పురుషులకు సమాన ప్రాతినిధ్యం లభించింది. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో మనుధర్మం ప్రకారం స్త్రీ కార్యేషుదాసిగా, కరణేషు మంత్రిగా, భోజ్యేషు మాతగా, శయనేషు రంభగా పిల్లలను కనే యంత్రంగా మార్చబడింది. ఈ స్థితిని మార్చడానికి ప్రభుత్వాలు అనేక చట్టాలను జారీ చేసినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మానవ జాతి సృష్టికి మూలమైన స్త్రీ,పురుషుల మధ్య పుట్టుకలో, పెంపకంలో,వివాహంలో, సమాన విద్య,వైద్య, ఉద్యోగాల సదుపాయాల కల్పనలో, సమానమైన సామాజిక, ఆర్థిక హోదాను ఇవ్వడంలో సమాన అవకాశాలు ఇవ్వకుండా స్త్రీపట్ల పూర్తి వివక్షను ప్రదర్శిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. నేడు సమాజంలో కులవివక్ష, మత వివక్ష, వర్ణ వివక్ష, ప్రాంతీయ వివక్షల వికృత రూపాలు స్పష్టంగా బయటకు కనపడుతూనే ఉన్నాయి.కాని లింగ వివక్ష మాత్రం సనాతన ఆచారాలూ, సాంప్రదాయాల రూపంలో సంస్కృతిలో అంతర్లీనంగా కొనసాగుతున్న వైనాన్ని జీర్ణించుకోక తప్పదు. నిజానికి ఇది ఎంతో అమానవీయమైనది. పితృస్వామ్య వ్యవస్థ పునాదులపై నిర్మాణమవుతున్న కుటుంబ వ్యవస్థతోపాటు ఓవైపు సనాతన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, మరోవైపు వివిధ కులాల,మతాల, జాతుల,వర్గాల వారు అనివార్యంగా పాటిస్తున్న నిర్దిష్ట విలువల నేపథ్యంలో సాంప్రదాయపు తెరచాటున మహిళలు బందీలుగా మారడం. కుటుంబ నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణలో స్త్రీలకు పాత్ర లేకపోవడం. ఫలితంగా స్త్రీల పుట్టుకే ప్రశ్నార్థకమవుతుంది. లింగ నిర్ధారణలో బాలిక అని తేలితే గర్భస్థ శిశుహత్య అనివార్యమవుతుంది. ఇలాంటి హేయమైన సంఘటనలను అరికట్టడానికి ఉద్దేశించి జారీ చేయబడి, గర్భస్థ శిశులింగ నిర్ధారణచట్టాలు చట్టుబండలవుతున్నాయి. యధేచ్ఛగా గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా 2011జనాభా లెక్కల ప్రకారం నేడు దేశంలో వెయ్యి మంది బాలురకు 914మంది నిష్పత్తి ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఇంట్లోనూ ఆడబిడ్డలంతా నేటికీ ద్వితీయశ్రేణి పౌరు రాలిగా జీవించాల్సిన దుస్థితికి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. పోషక విలువలతోకూడిన ఆహారం లేక, కట్టుకోవడానికి సరైన బట్టలు లేక నాణ్యమైన విద్య, వైద్యసదుపాయాలు లేక ఆడపిల్లలు నానా అగచాట్ల పాలవుతుంటే గుండె చెరువు అవుతోంది. ఫలితంగా యేటా ఒక కోటి 20లక్షల మంది బాలికలు జన్మిస్తే దాదాపు 30లక్షల మంది 15ఏళ్లలోపే మరణిస్తున్నారు. ప్రతి కుటుంబంలో మగపిల్లలు పౌష్టికాహారాన్ని భుజించడంతో పాటు సకల సదుపాయాలతో ఆయా కుటుంబాల వారసులుగా నాణ్యమైన విద్య,వైద్య సదుపాయాలతో మంచి భవిష్యత్ కోసం ముందుకు సాగుతుంటే ఇక ఆడపిల్లలు కుటుంబ పోషణ కోసం తల్లిదండ్రులతోపాటు పనికివెళ్లడం, పసితనంలో తమకంటే చిన్న పిల్లలనూ, ముసలివాళ్లను చూడడం, ఇక కొంచెం పెద్దవారైతే బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా బయటికి వెళ్లనివ్వకపోవడం, ఆడపిల్లలకు చదువులు వృధా అనే భావన పరివ్యాప్తి. ఒకవేళ బడికి వెళ్లినా అవి ఇంటికి చాలా దూరంగా ఉండడం, అందులో శౌచాలయాలు లేకపోవడం. అన్నింటికీ ఏకైక పరిష్కారంగా బాల్యవివాహాలు చేస్తున్న వైనం బాధాకరం. ఉమెన్ ట్రాఫికింగ్‌లో భాగంగా మహిళలు వ్యాపార సరుకులుగా మారి వ్యభిచార కూపంలోకి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఉద్యోగం చేయనివ్వరు.ఒకవేళ ఉద్యోగంలో చేరితో పని స్థలాల్లో వేధింపులు తప్పడంలేదు. ఆర్థిక స్వేచ్ఛ నేతి బీరకాయలో నెయ్యి లాంటిదే. ఆధునిక సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఈ సామాజిక రుగ్మతపై పోరాడే క్రమంలో ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థ చట్రాలకు లోబడి 1961లో జారీచేసిన వరకట్న నిషేధ చట్టం నుండి మొదలుకొని గర్భస్రావ నిరోధకచట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నియంత్రణ, నివారణ చట్టాలతోపాటు మహిళలపై లైంగిక వేధింపులు,దాడులను నివారించే చట్టాలు, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక దాడుల నిరోధక చట్టం, స్త్రీల అశ్లీల చిత్రీకరణ నిరోధక చట్టం, వ్యభిచార నిరోధక చట్టం, దేవదాసి జోగిని నిరోధక చట్టం,నిర్భయ చట్టం లాంటి చట్టాలను జారీచేసి అమలు పరిచేక్రమంలో ఇటీవలె తెలంగాణ ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీసు స్టేషన్లు, షీటీమ్‌లు మహిళల రక్షణకోసం వివిధ ప్రభుత్వ సమన్వయంతో సఖి పేరుతో వన్‌టైమ్ స్టాఫ్ సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ మహిళల రక్షణ ఎడారిలో ఎండమావిగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో అపెక్స్ సంస్థలుగా జాతీయ మహిళా కమిషన్, రాష్ట్రమహిళా కమిషన్‌ల ఏర్పాట్లతో పాటు దేశం తన స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకుంటున్నవేళ ఆడపిల్లలను బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ప్రభుత్వాల నివాదం నేటి మహిళల వర్తమాన స్థితికి అద్దం పట్టేదేనని చెప్పకతప్పదు. మరోవైపు ప్రేమపేరుతో తమ ప్రేమను నిరాకరిస్తున్నారనే సాకుతో మగవాళ్లు మృగాలుగా మారి ఆడపిల్లలపై చేస్తున్న యాసిడ్ దాడు లేకాదు వారిని జంతువుల్లాగా కత్తికో కండగా ముక్కలు ముక్కలుగా నరికిచంపుతున్న వైనంతో మానవత్వం మూగబోతుంది. చట్టాలూ, వాటిని అమలుపరిచే ప్రభుత్వ యంత్రాంగం సదరు హేయమైన సంఘటనలు జరిగిన తర్వాత పోస్టుమార్టమ్ రిపోర్టు తయారు చేస్తున్నాయే తప్ప సదరు దురదృష్టకర సంఘటనల మూలాల్లోకి వెళ్లి వాటి నివారణకు అవసరమైన చర్యలను తీసుకోవడం లేదే మోననే బుద్ధిజీవుల అభిప్రాయాలు ఎంతో ప్రాధాన్యతను సంతరిం చుకుంటున్నాయి. కుటుంబమే కేంద్రంగా తల్లిదండ్రులు తమ మగ పిల్లలతో బాల్యంనుండే స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చా లి. స్త్రీ, పురుష సమానత్వాన్ని గుర్తించి పెంచిపోషించాలి. గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలపై నిరంతరం నిఘాపెట్టాలి. బాల్య వివాహాలను అరికట్టాలి. సమాన విద్య, వైద్య, సదుపాయాల కల్పన, జెండర్ సెన్సిటైజేషన్‌ను విద్యాప్రణాళికలో చేర్చడంతో పాటు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో జెండర్ స్పృహను రగిలించాలి. పట్టణీకరణ సైతం స్త్రీలపై లైంగిక దాడులను ప్రేరేపిస్తున్న క్రమంలో సోషల్ మొబిలైజేషన్, జెండర్ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు మహిళల స్థితిగతులపై సామాజిక తనిఖీ చేయాలి. మహిళల హక్కులు మానవ హక్కులుగా గుర్తించి వారికి సమాన అవకాశాల కోసం ప్రభుత్వాలు పథకాలను రూపొందించి త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. మహిళల భద్రత, రక్షణకోసం ప్రభుత్వాలు జారీ చేసిన చట్టాలన్నింటినీ కాగితాలకే పరిమితం చేయకుండా వాటిని త్రికరణశుద్ధిగా అమలుపరచాలి. మహిళల అభివృద్ధి జరగకుండా సమాజ అభివృద్ధి జరగదనే సత్యాన్ని తెలుసుకోవాలి. ●



# నా శాశ్వత నివాసం భారత్

## చైనాకు ఇక వెళ్లను :బౌద్ధగురువు దలైలామా

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారత్ తన శాశ్వత నివాసమని, ఇది సరైన ప్రదేశమని ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా ప్రకటించారు. తాను చైనాకు వెళ్లబోనని, భారత్‌లోనే ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల భారత్, చైనాల మధ్య జరిగిన తవాంగ్ ఘర్షణ గురించి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. ఇప్పుడు విషయాలు సాధారంగా చెప్పాలంటే ఐరోపా, ఆఫ్రికాతో ఆసియాలో కూడా పరిస్థితులు మెరుగుపడుతున్నాయి అనుకుంటున్నాను. ప్రస్తుతం చైనా కూడా మరింత సరళంగా ఉందిఅని దలైలామా అన్నారు. ఇదే సమయంలో చైనాకు వెళ్లే ప్రసక్తేలేదని బౌద్ధగురువు తేల్చి చెప్పారు. నేను భారత్‌నే ఇష్టపడతాను. ఇది ఉత్తమ ప్రదేశం. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ ఎంపిక ఈ స్థలం నా శాశ్వత నివాసం. ఇది సరైన ప్రాంతం ధన్యవాదాలు అని ఆయన అన్నారు. అలాగే తన ఆరోగ్యం కూడా బాగుంది కానీ, చేతి నొప్పి కొద్దిగా ఉందని తెలిపారు. బౌద్ధుల 14వ గురువైన దలైలామా 1959 నుంచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. గత ఆరు దశాబ్దాలకు పైగా హిమాచల్‌లోని ధర్మశాలలో ఉంటున్నారు. భారత్, చైనా సైనికుల మధ్య డిసెంబరు 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌లో ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో దలైలామా ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. 2020జూన్‌లో గల్వాన్‌లోయ ఘటన తర్వాత మళ్లీ భారత్, చైనా బలగాలు తవాంగ్‌లోనే బాహాబాహీకి తలపడ్డాయి. అయితే ఈ ఘర్షణలో భారత జవాన్లలో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయని, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంట్ వేదికగా ప్రకటించారు. చైనా బలగాలను ధైర్యంగా ఎదుర్కొని, తరిమికొట్టారని చెప్పారు.

# జార్ఖండ్‌లో గిరిజన మహిళ హత్య..

## బంగ్లాదేశ్ చొరబాటుదారులకు లింక్

## లోక్‌సభలో బిజెపి ఎంపి నిశికాంత్ దూబే



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** జార్ఖండ్‌లో దారుణ హత్యకు గురైన గిరిజన మహిళ ఉదంతంలో అక్రమంగా వలసవచ్చిన బంగ్లాదేశీయులకు సంబంధం ఉందని, లోక్‌సభలో సోమవారం బిజెపి ఎంపి నిశికాంత్ దూబే లేవనెత్తారు. ఈ నెల 18న ఓ వ్యక్తిని అతడి కుటుంబసభ్యులతోసహా అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తి భార్య హత్యకుగురై ముక్కలుగా నరికిన స్థితిలో కనిపించింది, ఆమె శరీరభాగాలను జార్ఖండ్‌లో సాహిబ్‌గంజ్ జిలాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో పారవేశారని పోలీసులు తెలిపారు. ఈ అంశాన్ని గడ్డ లోక్‌సభ నియోజవర్గం ఎంపి అయిన దూబే సోమవారం లోక్‌సభలో లేవనెత్తారు. తన నియోజకవర్గాన్ని బంగ్లాదేశ్ చొరబాటుదారులు హస్తగతం చేసుకున్నారని, ఈ అంశాన్ని సభలో తాను పదేపదే లేవనెత్తుతూనే ఉన్నానని, ఇలా జార్ఖండ్ ప్రభుత్వం మద్దతులోనే జరుగుతున్నదని ఆయన అన్నారు. అలాగే నిన్నగాక మొన్న ఈ నెల 17న ఆదిమ గిరిజన తెగకు చెందిన ఓ బాలికను బలవంతంగా పెళ్లి చేసుకుని ఆ తర్వాత ఆ బాలికను చంపి ఆమె శరీరాన్ని 50 ముక్కలుగా కోసేసిన దారుణ ఘటన జరిగినా ఇంతవరకు బాధ్యులపై ఎటువంటి చర్యా తీసుకోలేదని నిశికాంత్ దూబే అన్నారు. ఇదే హత్య ఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి పట్టణ ప్రాంతాల్లో జరిగి ఉంటే ఈపాటికీ మీడియా దీనిపై గగ్గోలు పెట్టేదని ఆయన అన్నారు. ఆదిమ పహారియా గిరిజనతెగకు చెందిన హతురాలు (22యేళ్లు) నిందితుడికి రెండో భార్య. ఈ హత్య కేసులో నిందితుడిని దిల్దార్ అన్సారీగా గుర్తించినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. అయితే నిందితుడి అత్తింటి తరఫు నుంచి తలెత్తిన వైరం కారణంగా అన్సారీ, అతడి కుటుంబసభ్యులు ఈ దారుణ కృత్యానికి పాల్పడ్డారని ఆయన అన్నారు.

# 'పఠాన్' పై మధ్యప్రదేశ్ స్పీకర్ ఆగ్రహం

## కుమార్తెతో కలిసి చూడాలని షారూక్‌కు సవాల్..



**భోపాల్ :** త్వరలో విడుదల కాబోతున్న షారూక్‌ఖాన్ సినిమా పఠాన్‌పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సినిమాలోని 'బేషరమ్ రంగ్' పాట దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ పాటలో దీపికా పదుకునే ధరించిన కాస్ట్యూమ్స్ అసభ్యకరంగా ఉన్నాయంటూ నిరసనలు మొదలయ్యాయి. అంతేగాక ఆమె ఆ పాటలో కాషాయ రంగు బికినీ ధరించడం మత విశ్వాసాలను గాయపరిచేలా ఉందని హిందూ సంస్థలు నిరసన తెలుపుతున్నాయి. సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో ఉద్యమమే జరుగుతోంది. ఈనేపథ్యంలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గిరీశ్ గౌతమ్, షారూక్‌ని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమాను కుమార్తెతోపాటు చూడాలని షారూక్‌కు స్పీకర్ సవాల్ చేశారు. పఠాన్ సినిమాను కుమార్తెతో కలిసి చూసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని స్పీకర్ డిమాండ్ చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఇలాంటి సినిమాను మహమ్మద్ ప్రవక్తపైతీసి విడుదల చేస్తే ప్రపంచవ్యాప్తంగా రక్తపాతం జరుగుతుందని గిరీశ్ గౌతమ్ అన్నారు. ఈ సినిమాలోని పాటలో దీపిక వేసుకున్న బికినీ(స్విమ్‌సూట్)పట్ల మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కూడా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కలుషిత మనస్తత్వానికి ఈ పాట ఓ నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ నేత డాక్టర్ గోవింద్ సింగ్, కేంద్ర మాజీమంత్రి సురేశ్ పచౌరీ కూడా ఈ సినిమాను వ్యతిరేకించారు. మన విలువలకు ఆ సినిమా వ్యతిరేకమని వారు పేర్కొన్నారు.

# చంటిబిడ్డతో అసెంబ్లీకి మహారాష్ట్ర ఎమ్మెల్యే

**ముంబై, డిసెంబరు 19:** మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సోమవారం ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీసమావేశాల్లో పాల్గొనడానికి ఓ మహిళా ఎమ్మెల్యే తన చంటిబిడ్డను ఎత్తుకొని అసెంబ్లీకి వచ్చారు. కరోనా అనంతరం దాదాపు రెండున్నరేళ్ల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఎన్సీపికి చెందిన సరోజ్ అహిరే అనే మహిళా ఎమ్మెల్యే తన రెండున్నర నెలల చంటి బిడ్డను ఎత్తుకొని సమావేశాలకు హాజరయ్యారు. ఆ సమయంలో ఆ పసిబిడ్డ నిద్రపోతోంది. ఈ సందర్భంగా కొంత మంది ఎమ్మెల్యేలు ఆమెతో సెల్ఫీ కూడా దిగారు. కాగా తన నియోజకవర్గం ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం తన బాధ్యత అని, అందుకే పసిపాపతో అసెంబ్లీకి వచ్చానని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి ఓ తల్లిగా, ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యేగా సరోజ్ అహిరే పోషించిన ద్విపాత్రను చూసిన ప్రతి ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు.



# ఐదేళ్లలో పదిలక్షల కోట్ల రుణాల రద్దు

## ఇప్పటివరకూ 4.80లక్షల కోట్ల రుణాల రికవరీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** దేశంలో గడచిన ఐదేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులు సుమారు పదిలక్షలకోట్ల రూపాయలు రద్దుచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో వెల్లడించారు. ఆర్‌బిఐ గణాంకాలప్రకారంచూస్తే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పటివరకూ 4,80,111 కోట్ల రూపాయలు రికవరీచేసాయని, ఈ మొత్తంలో 1,03,045 కోట్లు రద్దుచేసిన రుణాలనుంచి కూడా రాబట్టినట్లు మంత్రి వివరించారు. ఇప్పటికీ రుణగ్రస్తులనుంచి బకాయిల వసూళ్ల విధానం కొనసాగుతూనే ఉందని ఆమె తెలిపారు. నిరర్థక ఆస్తులనుంచి మరింతగా రికవరీపెరిగిందని, వీటిలో రద్దుచేసిన రుణాలుకూడా ఉన్నాయన్నారు. రద్దుచేసినప్పటికీ కూడా బకాయిదారులు తిరిగి చెల్లించాల్సి న బాధ్యత ఉన్నవారేనని రికవరీ బకాయిలు కూడా ఇదేపద్ధతిలో కొనసాగిస్తారన్నారు. రద్దుచేసిన ఖాతాలపై రికవరీ కార్యాచరణను కూడా బ్యాంకులు పెంచాయన్నారు. సివిల్ కోర్టుల్లో కేసులు దాఖలుచేయడం, లేదా డెట్‌రికవరీ ట్రిబ్యునల్స్ లో కేసులునమోదుచేయడం, సెక్యూరిటైజేషన్, రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కిందకూడా కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకుల బోర్డులు ఆమోదించిన విధానంలో ఎన్‌పిఎలకు వర్తింప చేస్తాయాన్నరు. నాలుగేళ్లకాలం పూర్తయితే పూర్తిగా కేటాయింపులుంటాయి. వీటిని బ్యాంకుల ఆస్తి అప్పుల పట్టీలనుంచి కూడా తొలగిస్తారని, రుణాల రద్దుపద్దుకింద చూపించడం జరుగుతుందన్నారు. బ్యాంకులు ఆస్తి అప్పుల పట్టీలు ప్రక్షాళనచేసేందుకు రుణాలరద్దును కూడా జాగ్రత్తగాపరిశీలిస్తాయన్నారు. ఇదొక నిరంతర ప్రక్రియగా ఆమె చెప్పారు. మూలధనం పెంపు, పన్ను సదుపాయాలు ప్రయోజనాలు పొందడం వంటివి ఆర్‌బిఐ మార్గదర్శకాలు బ్యాంకు బోర్డులు ఆమోదించిన తీరును బట్టి ఉంటుందని మంత్రి వివరించారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బకాయిదారుల పేర్లు వెల్లడించడానికి వెసులుబాటులేదని, ఒకసారి వారి ఆస్తులు వేలానికి వచ్చిన తర్వాత ఇక మరోప్రక్రియ అనేది ఉండదని సహాయ మంత్రి భగవత్‌కిషన్ రావ్ కరద్ పేర్కొన్నారు.

# సావర్కర్‌పై కర్ణాటకలో మరో వివాదం



**బెంగళూరు, డిసెంబరు 19:** హిందూ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్ విషయంలో కర్ణాటకలో మరోసారి వివాదం రాజుకుంది. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ భవనం లోపల సావర్కర్ చిత్రపటాన్ని ఉంచాలని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బెలగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభ రోజున విపక్షాల ఆగ్రహం, నిరసనలకు దారితీసింది. కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనలకు నాయకత్వం వహించారు. కర్ణాటక నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనకు నాయకత్వం వహించారు. కర్ణాటక అసెంబ్లీలో వివాదాస్పద వ్యక్తి చిత్రాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ భవనం మెట్లపై కాంగ్రెస్ నేతలు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సహ పలువురు నాయకుల చిత్రాలను పట్టుకుని నిరసన తెలిపారు. మేము అసెంబ్లీని అడ్డుకుని నిరసన తెలపాలని అధికార పక్షం వారు కోరుకుంటున్నారు. మేం సెషన్‌లో అవినీతి సమస్యలను లేవనెత్తుతామని వారికి తెలుసు. అందుకే ప్రతిపక్షాన్ని సంప్రదించకుండా సావర్కర్ చిత్రపటాన్ని ఉంచి ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు డికె శివకుమార్ ఆరోపించారు. అసెంబ్లీ హాలులో సావర్కర్ ఫొటో మాత్రమే కాకుండా అందరు జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తల ఫొటోలు పెట్టాలని సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. 2023 రాష్ట్ర ఎన్నికలకు నెలల ముందు కర్ణాటకలో వీర్ సావర్కర్‌పై వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. వీర్ సావర్కర్ గురించి అవగాహన పెంచడానికి అధికార బిజెపి రాష్ట్ర వ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించిందని, అసెంబ్లీ భవనంలో ఆయన చిత్రపటాన్ని ఉంచడం అందులో భాగమని బిజెపి నాయకులు తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదంలో కేంద్ర బిందువుగా మారిన బెలగావితో కూడా వీర్ సావర్కర్‌కు సంబంధం ఉంది. 1950లో సావర్కర్‌ను బెలగావిలోని హిందల్గా సెంట్రల్ జైలులో నాలుగు నెలల పాటు నిర్బంధంలో ఉంచారు. నాడు ముంబైలో అరెస్టు ఉత్తర్వు జారీ అవగా, సావర్కర్ బెలగావికి రాగానే అరెస్టయ్యారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ ఢిల్లీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రయత్నంలో ఆయనను నిర్బంధంలో ఉంచారు. కుటుంబసభ్యులు పిటిషన్ దాఖలుచేయడంతో ఆయనవిడుదలయ్యారు. కాగా వచ్చేయేడాది రాష్ట్ర ఎన్నికలకు ముందు బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వానికి ఇవే చివి శీతాకాల సమావేశాలు. 10రోజుల సెషన్‌లో కర్ణాటక-మహారాష్ట్రసరిహద్దు వివాదం ప్రధానచర్చగా మారనుంది.

# కర్ణాటక సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత

## 144 సెక్షన్, బోర్డర్ దాటితే అరెస్టులే



**బెంగళూరు, డిసెంబరు 19:** కర్ణాటక-మహారాష్ట్ర మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న వివాదం మరింత ముదిరింది. దాడుల వరకు వెళ్లింది. ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జోక్యం చేసుకున్నా దీనికి తెరపడట్లేదు. ఇటీవలే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ ముఖ్యమంత్రులు ఎవరి పట్టుదలను వారు ప్రదర్శిస్తోన్నారు. దశాబ్దాల కాలంగా కొనసాగుతూ వస్తోన్న సరిహద్దు వివాదం ఇది. 1957లో రాష్ట్రాల పునర్విభజన సమయంలో తలెత్తింది. ఇప్పటికీ కొనసాగుతూ వస్తోంది. సరిహద్దులకు ఆనుకుని ఉండే బెళగావి కోసం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ఆ భూభాగం తమదంటే తమదంటూ పోటీ పడుతున్నాయి. అప్పట్లో మరాఠీ మాట్లాడేప్రజలు పెద్ద ఎత్తున నివసించే ప్రాంతాలను కర్ణాటకలో విలీనం చేయడం దీనికి కేంద్ర బిందువు. కర్ణాటకలో ఉన్న బెళగావి, నిప్పాణి, కార్వార వంటి ప్రాంతాలతో పాటు 814 గ్రామాలు తమకు చెందుతాయని మహారాష్ట్ర వాదిస్తోంది. అప్పటి మహాజన్ కమిషన్ ఆధారంగా ఈ విభజన చోటు చేసుకుంది. దీన్ని వ్యతిరేకిస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటీషన్లను దాఖలు చేశారు. దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ సాగుతోంది. ర్యాలీగా తరలివచ్చిన వారందరినీ పోలీసులు అడ్డుకున్నారు. సరిహద్దుల్లో కొగ్నోళి టోల్ ప్లాజా సమీపంలో వారందరినీ నిలిపివేశారు. సరిహద్దులను దాటుకుని కర్ణాటకలోకి ప్రవేశించడానికి అనుమతి ఇవ్వలేదు. వారంతా సరిహద్దులను దాటుకుని రావడానికి ప్రయత్నించం, వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో బెళగావి జిల్లా పోలీసు యంత్రాంగం సరిహద్దులకు అదనపు బలగాలను తరలించింది. ముందు జాగ్రత్త చర్యగా 144 విధించారు.

# ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మళ్లీ రైతుల నిరసన!



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో కిసాన్ గర్జన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 560 జిల్లాలకు చెందిన 60 వేల గ్రామ కమిటీల నుంచి భారీ సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు రాంలీలా మైదానం చేసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యలు, రైతు సమస్యలపై వారం రోజులపాటు పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ పనిముట్లపై జిఎస్‌టి ఎత్తివేయడంతో పాటు పంటలపై కనీస మద్దతు ధర చట్టబద్ధత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న మద్దతు ధర రూ.6వేల నుంచి రూ.12వేలకు పెంచడం, రైతు ఉత్పత్తులపై లాభసాటి ధర ఇవ్వాలన్న డిమాండ్లతో రైతులు ఆందోళనలకు దిగారు. జన్ జాగరణ్ కార్యక్రమంలో రైతుల కోసం రాంలీలా మైదాన్‌కుచేరుకోవడంలో భాగంగా నాలుగు నెలల క్రితం ర్యాలీ ప్రారంభమైంది. ఈ నాలుగు నెలల్లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో భారీ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 20వేల కిలోమీటర్ల పాదయాత్ర, 13వేల కిలోమీటర్ల సైకిల్ ర్యాలీలు 18 వేల వీధి సమావేశాలను రైతు సంఘాల నాయకులు నిర్వహించారు.

# 65.79 కోట్లకు చేరుకున్న ప్రపంచ వైరస్ కేసులు

## 66.72 లక్షలకు పెరిగిన మరణాలు


**జెనీవా, డిసెంబరు 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 65.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.72 లక్షలమంది చనిపోయారు. మరో 38,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.96 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుకు చేరువగా వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.15 కోట్ల మందికి వైరస్‌సోకి 19.73 లక్షలమంది చనిపోయారు. మరో 7767 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.73 లక్షలమంది చనిపోయారు. ఆసియా దేశాల్లో 20.36 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9842 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 97.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.61 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.39లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 2,58,289 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,44,048 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.34కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 22,948 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,51,516 మంది వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

# వారంలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

## పార్టీలకు నేపాల్ అధ్యక్షురాలి ఆదేశం



**కాఠ్మండ్ :** ఏడు రోజుల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి రాజకీయ పార్టీలను ఆదేశించారు. డిసెంబర్ 25లోగా బలని రూపణ చేసుకోవాలని అధ్యక్షురాలి కార్యాలయం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నేపాల్ ప్రజాప్రతినిధుల సభకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ప్రధాని పదవి చేపట్టేది ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బాతో సిపిఎన్(ఎమ్‌సి) ఛైర్మన్ పుష్పకమల్ దహల్ (ప్రచండ) భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ముందు చేసుకున్న చెరిసగం కాలం పాలన్ల అనే ఒప్పందాన్ని అనుసరించి మొదటి రెండున్నరేళ్లు తనకు అవకాశం ఇవ్వాలని ప్రచండ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. కాగా, అత్యధిక సీట్లు గెలుచుకున్నది తామే అయినందున పూర్తికాలం తామే ప్రభుత్వాన్ని నడపాలని దేవ్‌బా పార్టీ నేపాల్ కాంగ్రెస్ నేతలు భావిస్తుండటంతో సందిగ్ధత నెలకొన్నది. అయితే, దీనిపై ఆ పార్టీ నేతలెవరూ బహిరంగంగా ప్రకటించలేదు. ఆ కూటమిలో నెలకొన్న ప్రతిష్టంభన నేపథ్యంలో ప్రచండను తమ కూటమిలోకి తెచ్చుకోవాలని సిపిఎన్(యుఎమ్‌ఎల్) అధ్యక్షుడు, మాజీప్రధాని కెపి శర్మ ఓలీ ప్రయత్నిస్తున్నారు. ప్రచండ ప్రధాని పదవి చేపట్టేందుకు తాము మద్దతు ఇస్తామని ఓలీ సంకేతాలిచ్చినట్లు సమాచారం. మొత్తం 275 మంది సభ్యులుండే ప్రతినిధుల సభలో ప్రభుత్వ ఏర్పాటుకు 138మంది సభ్యుల మద్దతు అవసరం. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో నేపాలీ కాంగ్రెస్ 89 సీట్లలో గెలిచి అతిపెద్ద పార్టీగా నిలిచింది. సిపిఎన్(ఎమ్‌సి)32 సీట్లలో గెలిచింది. సిపిఎన్(యుఎమ్‌ఎల్) 78 సీట్లు సాధించింది. దాని మిత్రపక్షాలతో కలిపి 104 సీట్లు ఓలీ నేతృత్వంలోని కూటమికి వచ్చాయి.



# నిలకడగా థాయ్ ప్రిన్స్ ఆరోగ్యం

## రాయల్ ప్యాలెస్ స్పష్టీకరణ

**బ్యాంకాంక్, డిసెంబరు 19:** గతవారం గుండెపోటుతో కుప్పకూలిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న థాయిలాండ్ యువరాణి బజ్రకితియభా ఆరోగ్యంపై రాయల్ ప్యాలెస్ కీలక ప్రకటన వెలువరించింది. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు సక్రమంగానే పనిచేస్తున్నాయని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. గత వారం సైనిక శునకాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువరాణి ఉన్నట్లుండి గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమెను స్థానికంగా ఓ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత హుటాహుటిన హెలికాప్టర్‌లో బ్యాంకాక్ తరలించారు. యువరాణి హృదయ స్పందనలను మెడిసిన్ సాయంతో వైద్యులు నియంత్రిస్తున్నారు. గుండెకొట్టుకునే ప్రక్రియలో భాగమై సిస్టోల్ సక్రమంగా జరగడంలేదు. వైద్యబృందం యువరాణి గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాల పనిచేయడానికి ఔషధాలు, కృత్రిమ సపోర్ట్ అందిస్తున్నారని రాయల్ ప్యాలెస్ తనప్రకటనలో పేర్కొంది. థాయిలాండ్ రాజు మహా వజ్రిలాంగ్ కార్న్ మొదటి భార్య సోమ్‌సావాలి పెద్ద కుమార్తె బజ్రకితియభాను తదుపరి వారసురాలిగా భావిస్తున్నారు. అయితే దీనిపై థాయ్‌ప్యాలెస్ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇంతలో ఆమె అనారోగ్యానికి గురికావడం గమనార్హం. థాయ్ సమాజంలో యువరాణిది ఒక ముఖ్యమైన పాత్ర. ఆమెపై విమర్శలు చేసే వ్యక్తులకు పరువునష్టం చట్టం ద్వారా 15 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తారు. మరోవైపు, యువరాణి బజ్రకితియభా కోలుకోవాలిన థాయ్‌లాండ్ వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మరోవైపు వజ్రిలాంగ్‌కార్న్, ఆయన భార్య సుతిదాలకు నిర్వహించిన కొవిడ్ 19 నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, ఇద్దరూ తేలికపాటి లక్షణాలతో బాధపడుతున్నారని ప్యాలెస్ ప్రకటించింది.

# పాకిస్థాన్‌లో పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకొన్న తాలిబన్లు!

**ఇస్లామాబాద్, డిసెంబరు 19:** వాయువ్య పాకిస్థాన్‌లో ఖైబర్ పక్తూన్క్వాలోని ఓ కంటోన్మెంట్ ప్రాంత పోలీస్ స్టేషన్‌ను పాక్ తాలిబన్లు స్వాధీనం చేసుకొన్నారు. తెహ్రీక్ ఈ తాలిబన్ సభ్యులు బన్నూ కంటోన్మెంట్‌లో కొంత భాగాన్ని ఆధీనంలోకి తీసుకొన్నారు. ఈ క్రమంలో కొందరు ఉగ్రవాద వ్యతిరేక పోరాట దళ (సిటిడి) సభ్యులను వారు బందీలుగా పట్టుకొన్నారు. కొందరు ఉగ్రవాదులను జైళ్ల నుంచి విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో సిటిడిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మహద్మద్ ఆలీ షరీఫ్ మాట్లాడుతూ, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని పేర్కొన్నారు. తాలిబన్లు ఈ ఘటనపై ఓ విడియో విడుదల చేశారు. దీనిలో 9 మంది పోలీసులను బందీలుగా పట్టుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ విడియోను సిటిడి కాంపౌండ్ నుంచి చిత్రీకరించారు. తాము సురక్షితంగా ఆఫ్ఘానిస్థాన్‌కు వాయు మార్గంలో వెళ్లడానికి హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆఫ్ఘాన్ సరిహద్దుల్లోని వజీరీస్థాన్‌లోని లక్కీ మార్వాట్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి నలుగురు పోలీసులను చంపిన కొద్దిసేపట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 17 గంటల నుంచి ఇక్కడ పాక్ భద్రతా దళాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఇద్దరు పోలీసు అధికారులు కాల్పుల్లో మరణించారు. వాస్తవానికి ఈ ఉగ్రవాదులు బయట నుంచి దాడి చేయలేదని, వారి ఇంటరాగేషన్ సమయంలో పోలీసుల నుంచి ఆయుధాలు లాక్కొన్నారని జిల్లా పోలీస్ అధికారులు చెబుతున్నారు. అనంతరం భవనానికి కాపలా కాస్తున్న వారిని చంపేశారని పేర్కొన్నారు.

# జోస్‌మారియా మృతికి మావోయిస్టు పార్టీ సంతాపం



**మ్యానిలా, డిసెంబరు 19:** ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు జోస్ మరియా సీజన్ మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ సంతాప లేఖను విడుదల చేసింది. విప్లవ ఉద్యమాలకు జోస్ మరియా సీజన్ ఎనలేని లేవలు చేశారని, ఫిలిప్పీన్స్ విప్లవ ఉద్యమం అనేక ఆటుపోట్లకు గురైనా వాటిని అధిగమిస్తూ పురోగమించడంలో కామ్రేడ్ సీజన్ నాయకత్వ పాత్ర గొప్పదని కొనియాడారు. అంతర్జాతీయ ఉద్యమాలు, ప్రజలు, విప్లవ పార్టీల మధ్య సమైక్యతను పెంపొందించడంలో సీజన్ కృషి గొప్పదని ఆయన విప్లవ సేవలు చిరస్మరణీయమైనవి గుర్తుచేశారు. సీజన్ మరణం మనకు ఎంతో లోటు అని దశాబ్దాల కృషితో మనకు అందించిన సిద్ధాంతాలు, రాజకీయాలు సహా విప్లవాచరణ మన అందరి ముందు ఉందని వాటి మార్గదర్శత్వంలో విప్లవోద్యమాలను పురోగమింపచేద్దామంటూ భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యుడు అమృత్ పేరుతో లేఖ విడుదలచేసింది. ఫెర్డినాండో మార్కోస్ హయాంలో అరెస్ట్ అయి జైలులో ఉన్న సీజన్ ఆ తర్వాత ప్రభుత్వ మార్పుతో విడుదలయ్యారు. అప్పటి నుంచి నెదర్లాండ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. కాగా జోమాగా సుపరిచితుడైన ఆయన మావోయిజం వెలుగులో అమెరికాకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటాన్ని కొనసాగించాడు. అనారోగ్యం బారినపడిన ఆయన నెదర్లాండ్స్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత శుక్రవారం తుదిశ్వాస విడిచారు.

## మత్స్య గుండం దేవాలయ ధ్వజస్తంభం నిర్మాణానికి భూమి పూజ

హుకుంపేట, డిసెంబర్ 19 (ప్రభాతవార్త



మన్యవాసుల ఆరాధ్య దైవమైన మత్స్యగుండం దేవాలయం వద్ద నూతన ధ్వజ స్తంభం నిర్మాణానికి ఆలయ కమిటీ పెద్దలు స్థానిక సర్పంచ్ మఠం శాంతి కుమారి, టి అప్పారావు, ఎం సూర్యనారాయణ నాయుడు, భూమి పూజా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆలయం వద్ద ఉన్న పాత ధ్వజ స్తంభం పురాతన కాలంలో నిర్మించినందున దానిని తొలగించి వేరేది నిర్మిస్తున్నట్లు వారు తెలి పారు. ఈ సందర్భంగా వారు సమావేశమై ఆలయ పరిసరాల అభివృద్ధి, ఆలయం వద్ద నవగ్ర హాల విగ్రహాల స్థాపన తదితర విషయాలను ఆలయ కమిటీ సభ్యులు, పంచాయితీ పెద్దలు యువతతో కలిసి చర్చించారు. మరి కొద్దీ రోజుల్లో శివరాత్రి పండగ వస్తున్నందున పంచాయితీ యువత జాతర బాధ్యతలు తీసుకోవాలని వారు కోరారు. ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న ధ్వజస్తంభానికి ఆర్థికంగా నిధులు ఇచ్చేవారు, ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి, విరాళాలు అందించి మత్స్యగుండం అభివృద్ధికి సహకరించాలని, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖకు చెందిన ఉన్నత అధికారులు స్పందించి ఆలయం వెలుపల గార్డెన్ అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. ఎస్.సింహాచలం, డి.రామలింగం, ఏం.కేశవరవు నాయుడు, ఏం.చినరామ్ నాయుడు, పంచాయితీ యువత పి.మత్స్య కొండబాబు, ఏ.బాలయ్య, ఏం.సింహా చలం, ఏం.రాంబాబు, వీ ఈశ్వర్, సిహెచ్ హరినాథ్, కె మత్స్యలింగం, ఏం రమేష్ నాయుడు, కె.జాన్, ఏం.వాసుమాధవ్, ఏం.ఈశ్వర్ నాయుడు, ఏం.కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

## డ్రైవర్‌కు రెండేళ్లు జైలు శిక్ష

గూడెంకొత్తవీధి డిసెంబర్ 19 (ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో 2015వ సంవత్సరంలో వారపు సంతకు వెళ్లి జెర్రీల గ్రామం నుండి ఏపీ 05 టిటి0591 జీపులో కొంతమంది బయలుదేరి వస్తుండగా కొత్తపాలెం ఘాటీ రోడ్డులో జీపు డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుట వలన జీపు కంట్రోల్ తప్పి ప్రమాదా నికి గురైంది. ఆ ప్రమాదంలో గెమ్మెలి గున్నమ్మ పెద్దూరుగొంది గ్రామం, సుకూరు భీమలమ్మ గునుకురాయి గ్రామం, గబులంగి బలరం తోటలగొంది గ్రామం, జర్త రామారావు బురుగుపాక లు గ్రామాలకు చెందిన వారు మరణించడం జరిగింది. దీనికి కారణమైన జీపు డ్రైవర్ అయిన రేమల శివప్రసాద్ జర్రెల గ్రామస్తులు, జీపు ఓనర్ అయిన చల్లంగి కోటేశ్వరరావు వంచుల గ్రామ స్తులపై సిఆర్ నెం.16/2015 యు/ఎస్304-2, 338, 337 ఐపీసీ సెక్షన్ 180 ఎంవి సెక్షన్ల క్రింద అప్పటి గూడెంకొత్తవీధి సబ్ ఇన్స్పెక్టర్ నరసింహామూర్తి కేసు నమోదు చేయగా, అప్పటి గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో ముద్దాయిలను కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. ఈ కేసుపై నర్సీపట్నం ఎఎస్‌జె కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్రావు వాదిం చారు. విచారణలో ముద్దాయిలు ఇద్దరు తప్పు చేసినట్లుగా నిర్ధారణ అయినందున ఎఎస్‌జె కోర్టు జడ్జ్ లీలావతి ఎ1 రేమల శివప్రసాద్‌కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధించారు. ఎ2 అయినటువంటి చల్లంగి కోటేశ్వరరావుకు మూడు నెలల జైలు శిక్ష, రూ.1000 లు జరిమానా విధించడమైనదని ప్రస్తుత గూడెంకొత్తవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి తెలిపారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 46 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - (ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని ఆడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీ స్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్ శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా ఆడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణ మే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధిం చి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 46 ఫిర్యాదులను అందజేశారు.

## పట్టణ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులుగా కొమ్మోజు వెంకటరమణ ఎన్నిక

పాడేరు, డిసెంబర్19,(ప్రభాతవార్త



నిన్న పాడేరు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, అధ్యక్షులు, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆల య ధర్మకర్తలు ఏకగ్రీవంగా కొమ్మోజు వెంకట్ రమ ణని నూతన పాడేరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నిన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం సుండ్రుపుట్టు వద్ద ప్రమాణస్వీకారం చేశారు. ఈ పదవిలో నాలుగు సంవత్సరాలు ఉంటారు. ఉపాధ్యక్షుగా దిగుమూర్తి సంతోష్ మిగిలిన పాలక వర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులు వెం కట రమణ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘంలో ఉన్న వారికి సామాజిక ఆర్థిక అభివృద్ధికి విద్య వైద్యంలో సహకారం అందిస్తూ సామా జికవర్గాన్ని ముందుకు నడిపిస్తానన్నారు. అలాగే విశ్వ బ్రాహ్మణ కులాన్ని అభివృద్ధి చేసుకుంటూ వేరే సామాజిక వర్గం వాళ్లతో ఐక్యతతో ఉంటామని నేను అధ్యక్షులుగా ఉండగానే కామాక్షి దేవత అమ్మవారి ఆలయం నిర్మాణం చేపడుతానన్నారు. కొమ్మోజు వెంకట్ రమణ, దిగుమూర్తి సం తోష్, శ్రీశైలపు నానాజీ నవర శివ, ఆలయ ధర్మకర్త నవర వెంకట రమణ, నవర గోవిందరావు, దిమిలి అప్పారావు, దిమిలి రమణ, శ్రీశైలపు మధు, కార్యవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంపద దోపిడీపై గిరిజన ప్రజా ప్రతినిధులు వైఖరి స్పష్టం చేయాలి

పాడేరు, డిసెంబర్19, (ప్రభాతవార్త



ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును మోడీ ఆదేశాల తోనే కార్పొరేట్ మాఫియా సంస్థలకు రాష్ట్ర ప్రభు త్వం అప్పగించడాని వ్యతిరేకించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సత్య నారాయణ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ విశాఖపట్నం వచ్చిన ప్రధాని మోడీ ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును మోడీ తన మిత్రులైన అదానీ, శ్రీ సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కు అప్పగించాలనే ఒత్తిడి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయ లబ్దికోసం కోసం క్యాబినెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం 1/70 చట్టానికి విరుద్ధంగా, గిరిజ నేతరులకు అటవీ భూమి కేటాయించరాదని 5వ షెడ్యూల్డ్ నిబంధనలకు వ్యతిరేకంగా హైడ్రోపవర్ ప్రాజెక్టు కార్పొరేట్ సంస్థలకు అప్పగించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గతంలో అనంతగిరి కొండల్లో టాటా బిర్లా కంపెనీకి బాక్సైట్ తవ్వకాలకు లీక్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని జర్రెల బ్లాక్లో బాక్సైట్ తవ్వకాలపై రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జెసి కాల కమిటీ కూడా గిరిజన యాత్రలకు గిరిజన సహజ సంపదను అటవీ వనరులను అప్పగించడం రాజ్యాంగ విరు ద్ధమని పేర్కొన్నారు. గిరిజన గ్రామ సభ నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొ రేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అప్పగించడం సరైంది కాదు. పీస చట్టం అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టని గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న లెక్క చేయకుండా నేడు రాష్ట్ర ప్రభు త్వం ఆదివాసుల అభిప్రాయానికి భిన్నంగా వ్యవహరించడం అన్యాయం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలని ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా మని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు కంటూ ప్రత్యేకమైన పథకం లేదని గిరిజన సబ్ ప్లాన్ నిధుల ను దారిమల్లించి నవరత్నాలు అమలు చేస్తున్నారని దీని వల్ల గిరిజన ప్రాంత అభివృద్ధి నిరోధా నికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆదివాసి ప్రాంతాల్లో సహజ సంపదను దోపిడీపై గిరిజన ప్రజా ప్రతినిధులు స్పందించాలన్నారు. ముచ్చల లక్ష్మణరావు, బి.రాజు తదితరులున్నారు.

## గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**విద్యార్థుల మృతికి పాడేరు ఐటీడీఏపీవో బాధ్యత వహించాలి -పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలి -విద్యార్థి, గిరిజన, మహిళ, కార్మిక, ప్రజాసంఘాల వేదిక - రిలే నిరాహార దీక్షలు**

పాడేరు,డిసెంబర్18,(ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సెట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, గిరిజన ఉద్యోగుల అక్రమ సస్పెండ్ రద్దు చేయాలి పెదబయలు తహశీల్దార్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, గిరిజన ఉద్యోగులను వేధిం పులకు గురి చేస్తూ గిరిజన ప్రజా ప్రతినిధులను, గిరిజనులను హేళన చేస్తున్న పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను ప్రభుత్వం వెంటనే సరెండర్ చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి, సంఘాలు ప్రజా సంఘాల మీడియా ప్రతినిధులను గిరిజన విద్యాసంస్థల్లో ప్రవేశాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్కులర్ తక్షణమే రద్దు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు ఆధ్వ ర్యంలో దీక్షలు ప్రారంభించారు. గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిల్లో ప్రభుదాస్‌లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులు వరస మరణాలపై పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పూర్తి బాధ్యత వహించాలని పిఓ నిర్లక్ష్యం వల్లనే గిరిజన విద్యార్థులు ఎక్కువమంది మరణాలు జరుగుతున్నాయని, గిరిజన విద్యా ర్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పెదబయలు తహా శీల్దార్ ఆత్మహత్య ఐటీడీఏ పీవో వేధింపుల వల్లనే తహశీల్దార్ మృతి చెందాడని దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పైన పేర్కొన్న డిమాండ్లపై ప్రభుత్వం తక్ష ణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ముచ్చల లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.జీవన్‌కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు కంబిడి లతకూమారి, బి.నరేష్, ఎం.సురేష్ పాల్గొన్నారు.

## పండ్ల సేకరణ రేటు, రోజువారి కూలి రేట్లు సాధించుకున్న కాఫీ కార్మికులు

పాడేరు, డిసెంబర్18,(ప్రభాతవార్త



కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని గత నెల 18 నవంబర్‌న అన్ని డివిజన్ కేంద్రాలలో తమ సమస్యల పరిష్కారం చేయాలని సమస్యలతో కూడినటువంటి మెమోరండం డివిజన్ అధికారులకు, రీజన్ అధికారులకు అందించడం జరిగిందని ఇచ్చినటువంటి సమస్యలు పరిష్కారం చేస్తూ 19న కార్మికులు కూలి రేట్లు, పండ్ల సేకరణ రేటు పెంచుతూ జీవో జారీ చేయడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల ఆఖరిలో పెంచవలసినటువంటి కూలిరేట్లు, పండ్లు రేట్లు పెంచకపోవడంతో కార్మికులు నష్టపోవడం అనేది జరిగిందని గతంలో పళ్ళు సేకరణకు ఐదు రూపాయల 19 పైసలు ఇచ్చేవారని కొత్త విడిఎ ప్రకారం ఐదు రూపాయల 60 పైసల వరకు, అలాగే రోజువారి కూలీ రేట్లు రూ.273లు నుంచి సుమారుగా రూ.299.14లు పెంచుకోవడం జరిగిందని ఈ పెంపుదలతో కార్మికులకు రోజువారి వేతనంలో రూ.27లు అదనంగా కలుస్తు న్నాయని కేజీ పళ్లు సేకరణకు సుమారుగా 41 పైసలు పెరగడం జరిగిందని అన్నారు. వివిధ స్థాయిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని డివిజన్ స్థాయి అధికారులు వారికి విన్నవించడం జరిగింది ప్రధానంగా కాఫీతోటల్లో క్షేత్రస్థాయి సిబ్బందిని వెంటనే నియామకం చేపట్టాలని ఈపీఎఫ్ తప్పులు సవరణ చేయాలని చెప్పడం జరిగింది. క్షేత్రస్థాయి సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మిగతా సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. కాఫీ కార్మికులు భీమరాజు, దేవి, వరలక్ష్మి, కాంతమ్మ, కృష్ణబాబు, కోటి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు పాల్గొన్నారు.

## బోయవాల్మీకిని ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనను విరమించుకోవాలి

**ఆదివాసి గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి : ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర**

పాడేరు/జి.మాడుగుల డిసెంబర్19,(ప్రభాతవార్త



బోయవాల్మీకి, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని సహించబోమని, ప్రభుత్వ ప్రతిపాదనను నిరసిస్తూ డిసెంబర్ 30న పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న ఆదివాసి గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎపి ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, ఆల్ ఇండియా ఎస్టి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలంలు పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ యాత్రలో భాగంగా రెండు రోజుల పాటు మండలంలో పర్యటించిన రామారావు దొర స్థానిక ఆదివాసి ప్రజా ప్రతినిధులు, ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు చట్టసభల్లో మాట్లాడకపోవడం వల్లే పాలకులు హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, వీరు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ ప్రభుత్వంగా ప్రకటించుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎస్టీ జాబితాలో బోయాలను చేర్చి ఆదివాసులను బలి ఇవ్వడానికి సిద్ధపడ్డారని, ఆయాకులాలను చేర్చడానికి జారీ చేసిన 52 జీవోను నియమించిన శ్యామ్యూల్ ఆనంద్ కమీషన్‌ను తక్షణమే రద్దు చేసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్, చీఫ్ సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేయాలని జి.మాడుగుల తహాశీల్దార్ వారికి వేరువేరుగా రెండు వినతిపత్రాలు సమర్పించారు. జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉద్యోగులు జి.మాడుగుల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టిడబ్ల్యూటియు జిల్లా ప్రతినిధి కూడా చిట్టిబాబు, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు పూజారి చిట్టిబాబు, జివిఎస్ యు నాయకులు వెచ్చంగి నానిబాబు, రామకృష్ణ, దేవదాసు, నువ్వాబు సంకన్న దొర, కొటారి అప్పారావు చెర్రెకి లక్ష్మణరావు కుర్ర సాగోరి సూరిబాబు, కిల్లో రామచందర్, బోనంగి ప్రసాద్ రావు, శివకృష్ణ, కోటేశ్వరరావు, ఏడబోయిన అప్పన్న, రీమేలి కోటేశ్వరరావు, మూర్తిలు పాల్గొన్నారు.

## బలంగా కొట్టడంతో ఒకరి మృతి

జి.మాడుగుల, డిసెంబర్ 19 పభాతవార్త

ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణలో ఒక గిరిజనుడు మృతి చెందాడు. జి.మాడుగుల మండలం వంజరి పంచాయితీ పద్మాపురం గ్రామానికి చెందిన కోర్ర నాగేశ్వరరావు ఆదివారం పూటుగా మద్యం సేవించి అదే గ్రామానికి చెందిన దొరబాబుతో నాగేశ్వరరావు ఘర్షణకు దిగి దాడి చేసి పైకెత్తి సీసీ రోడ్డుపై పడవేయడంతో దొరబాబు తలకి బలమైన గాయం కావడంతో జి.మాడుగుల పిహెచ్‌సికి తరలించగా అక్కడ వైద్య సేవలు అందించగా మెరుగైన వైద్య సేవలు కొరకు విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించగా అక్కడ వైద్య సేవలు పొందుతూ సోమవారం ఉదయం 10 గం.కు మృతి చెందాడు మృతుడు దొరబాబుకి 3 భార్యలు, 3 పిల్లలు ఉన్నారు. దీనిపై జి.మాడుగుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టుబడ్డ కందిపప్పు డిఆర్ డిపోలు, జీ.సీ.సీ గిడ్డంగులకు చెందినది కాదు

**పౌరసరఫరాల కందిపప్పు అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం -పౌరసరఫరాల నిత్యవసర సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు -పాడేరు గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ కె.పార్వతమ్మ**


ముంచంగిపుట్టు డిసెంబర్ 19 (ప్రభాతవార్త



శనివారం మండల కేంద్రంలో పట్టుబడిన పౌరసరఫరాల కందిపప్పు ముంచంగిపుట్టు మండలంలో గల డిఆర్ డిపోలు, గిరిజన సహకార సంస్థ గిడ్డంగుల నుండి అక్రమంగా వెళ్ళింది కాదని పాడేరు గిరిజన సహకార సంస్థ డిఎం కురస పార్వతమ్మ స్పష్టం చేశారు. అక్రమంగా తరలిస్తున్న పౌరసరఫరాల కందిపప్పు పట్టివేత అనే వార్తకు స్పందిస్తూ జిసిసి ఎండి ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ గిడ్డంగులను ఆమె తనిఖీ చేశారు. ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో ప్రైవేటు జీపులో ముంచంగిపుట్టునుండి జోలపుట్టుకు అక్రమంగా తరలించేందుకు జీపులో ఉంచిన 100కేజీల పౌరసరఫరాల కందిపప్పును కొంతమంది ప్రజలు వాటిని పట్టుకొని వినియోగదారుల సంఘం సమక్షంలో ముంచంగిపుట్టు మండలం తహాశీల్దార్‌కు శనివారం సాయంత్రం అప్పగించారని ఈ విషయమై పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందిస్తూ జిసిసి ఎండి ఆదేశాల మేరకు సోమవారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిడ్డంగిని తనిఖీ చేయడం జరిగిందని పౌరసరఫరాలకు సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఆమె అన్నారు. అయితే డిఆర్ డిపోల ద్వారా డిసెంబర్ నెలకు సంబంధించి ప్రజలకు పంపిణీ చేయవలసిన 17 టన్నుల 893 కేజీల 358 బస్తాల పౌరసరఫరాల కందిపప్పు ఆలస్యంగా 10న ముంచంగిపుట్టు మండలం గోదాముకు చేరిందని ఆ కారణంతో ఇప్పటివరకు డిఆర్ డిపోలకు కందిపప్పు సరఫరా చేయలేదని ఆమె తెలిపారు. పౌరసరఫరాలకు సంబంధించి ఆర్వో తీయకుండా గిడ్డంగుల నుండి డిఆర్ డిపోలకు సరఫరా చేయడం అసాధ్యమన్నారు. గిడ్డంగుల్లో ఉన్న పౌరసరఫరాల కందిపప్పును లెక్కించడం జరిగిందని రికార్డు ప్రకారం ట్రక్ షీట్ అంతా సక్రమంగా నిల్వలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మండలంలో గల 32 అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన 20 క్వింటాళ్ల 90 కేజీల 42 బస్తాల కందిపప్పును ఇప్పటికే ఆయా సెంటర్లకు సంబంధించి దగ్గర్లో ఉన్న డీఆర్ డిపోలకు సరఫరా చేయడం జరిగిందని ఆమే స్పష్టం చేశారు. అయితే అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన కందిపప్పును ఆయా సెం టర్లకు చెందిన అంగన్వాడి టీచర్లు గానీ ఆయాలు గాని బయోమెట్రిక్ వేస్తేనే అంగన్వాడి సెం టర్లకు కందిపప్పు గాని, బియ్యం గానీ ఇతర పౌష్టికాహార వస్తువులు సరఫరా చేయడం జరుగు తుందని కాబట్టి డీఆర్ డిపోల ద్వారా అంగన్వాడి సెంటర్లకు చెందిన కందిపప్పును డిఆర్ డిపో సేల్స్ మెన్లు విక్రయించడం సాధ్యం కాదని డిఎం పార్వతమ్మ స్పష్టం చేశారు. కాబట్టి గిడ్డంగుల నుండి గాని డిఆర్ డిపోల నుండి గాని అక్రమంగా పౌరసరఫరాల కందిపప్పును బయటకు వెళ్లే ప్రసక్తే లేదని ఆమె తెలిపారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జీ.సీ.సి గోదామును క్షుణ్ణం గా తనిఖీ చేయడం జరిగిందని ఎక్కడ అవకతవకలు జరిగినట్లు రికార్డులో లేవని ఆమె తెలిపారు. డి.ఆర్.డిపోలో గానీ గిడ్డంగుల్లో గాని గిరిజన సహకార సంస్థ సిబ్బంది అవకతవకల కు పాల్పడితే ఉపేక్షించేది లేదని. అటువంటి వారిపై క్రమశిక్షణా చర్యలతో పాటు కఠిన చర్యలు ఉంటాయని పాడేరు గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ కురసా పార్వతమ్మ హెచ్చరిం చారు. ముంచింగ్ పుట్టు జిసిసి బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ మోహన్, గోదాము ఇన్‌చార్జ్ పాంగి కుమారస్వామి, ముంచింగిపుట్టు మండల గిరిజన సహకార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టించే వారినే కన్వీనర్లుగా నియమించాలి

అనంతగిరి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త



పార్టీ కోసం కష్టించే వారిని గుర్తించి సచివాలయ స్థాయిలో కన్వీనర్లుగా నియమించాలని వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు సోమవారం అనంతగిరిలో జరిగిన పార్టీ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలో వివిధ పంచాయితీలకు చెందిన పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల ను జయప్రదం చేయాలని సమావేశంలో చర్చించారు. ఈ నెల 21న అనంతగిరిలో నిర్వహించనున్న వేడుకలకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని శెట్టి ఆనంద్ కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపడుతున్న కన్వీనర్ల నియామకాల్లో ఏకపక్ష ధోరణి అవలంభిస్తున్నారని పార్టీ నాయకులు పంచాయితీ స్థాయి సర్పంచులు ఎంపిటిసిల ప్రమేయం లేకుండా కొంతమంది వ్యక్తులు కన్వీనర్ల ఏర్పాటులో జోక్యం చేసుకొని ముందుకు వెళ్తున్నారని అటువంటి వైఖరిని మార్చుకోవాలని పార్టీ కార్యకర్తలు కోరారు. ఆది నుంచి పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి కన్వీనర్లుగా నియమించాలని కోరారు. ఈ అంశాన్ని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ దృష్టిలో అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్తామని మండలాధ్యక్షుడు హామీ ఇచ్చారు. కన్వీనర్ల నియామకం పేరిట ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎవరు అటువంటి వాటిని ప్రోత్సహించ వద్దని తెలిపారు. ఎంపీపీ శెట్టి నీలవేణి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కృష్ణమూర్తి కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా భీంపోలు ఎంపీటీసీ అశోక్ పార్టీ సీనియర్ నాయకులు రామునాయుడు సన్యాసిరావు శ్రీను కన్నమ్మ సీత కాశిపట్నం ఉపసర్పంచ్ రాంబాబు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్లకు కౌన్సిలింగ్



ముంచంగిపుట్టు, డిసెంబర్ 19 (ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పరిధిలోని ఏజెన్సీ 11 మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉప కేంద్రాల్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 147 మంది హెల్త్ అసిస్టెంట్లు నవంబర్ 5న పాడేరులో కౌన్సిలింగ్ నిర్వహించారు. అందులో భాగంగా 115 మందికి ఒక్కొక్క సచివాల యం కేటాయించడం జరిగింది. మిగిలిన 32 మందికి రెండు మూడు సచివాలయాలు దూర ప్రాంతంలో కేటాయించారు. దీనిలో భాగంగా ఒక్కొక్క సచివాలయానికి 30 నుంచి 40 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దీనిలో భాగంగా 32 మంది హెల్త్ అసిస్టెంట్లకు పని ఒత్తిడి కానుం డడంతో హెల్త్ అసిస్టెంట్లు ఆందోళన చెందుతున్నారు. మరల ఏజెన్సీ జిఓ 68 ప్రకారం జీరో కౌన్సిలింగ్ నిర్వహించి ఒక్కొక్క సచివాలయానికి ఒక్కరే హెల్త్ అసిస్టెంట్లను నియమించి తమకు తగు న్యాయం చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న 32 మంది హెల్త్ అసిస్టెంట్లను మైదాన ప్రాంతాలకు తరలిస్తుండడంతో మిగిలిన 32 మంది గిరిజన ప్రాంతాల హెల్త్ అసిస్టెంట్లకు ఈ సమస్య నెలకొందని వాపోతున్నారు. జిల్లా అధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా టెన్త్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

మాడుగుల డిసెంబర్ 19 (ప్రభాతవార్త



మాడుగుల మండలం ఓ రిసార్ట్‌లో 1986 సంవత్సరంలో చోడవరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ప్రస్తుతం వారంతా స్థిరపడిన ఉద్యోగాల్లో వ్యాపారాల గురించి చర్చించుకున్నారు. స్థిర స్థానం సంపాదించుకుని ఎన్నో ఒడిదుడుకులు దాటి ఒక స్థాయికి చేరుకున్న అందరూ పాత విద్యార్థుల్ని పాత మిత్రుల్ని కలుసుకోవడానికి చాలా దూరాల నుంచి చేరుకుని వాళ్ళ పాత జ్ఞాపకాలని తిరిగి నెమరు వేసుకున్నారు. లండన్ నుంచి వాసు, అమెరికా నుంచి పైలా ప్రసాదు, కోయంబత్తూర్ నుంచి మణికుమార్, గుంటూరు నుంచి పివిఎస్ఎన్ మూర్తి, విజయవాడ నుంచి జంపా శ్రీను, వెంకట కృష్ణారావు, హైదరాబాదు నుంచి రవిశంకర్, పద్మావతి, పైడిరాజు, విశాఖపట్నం, చోడవరం నుంచి మిగిలిన అందరు మిత్రులు ఆనందంగా పాల్గొన్నారు. మోహన్ కుమార్, గణేష్ కుమార్, పాత్రుడు, వివి కృష్ణారావు రమేష్, వెంకటేష్, రాజారావు అనుసంధానం చేశారు. ముఖ్యంగా నాగమణి, పద్మావతి, బాల జ్యోతి పార్వతి అందరూ ఉత్సాహంగా పాల్గొని పాత మిత్రులతో సమయం గడిపారు.

## సీఎం జన్మదిన సందర్భంగా షటిల్ పోటీలు



చోడవరం డిసెంబర్ 19 (ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులపాటు నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కరణ ధర్మ శ్రీ మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి బుధవారం చీడికాడ రోడ్డులో ఉన్న కృష్ణ షటల్ బాట్మెంట్ అకాడమీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బాడ్మెంట్ పోటీలు నిర్వహించినట్టు సోమవారం తెలిపారు. ఉదయం 9గం.ల నుండి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతాయి. అనంతరం గెలుపొందిన విజేతలకు శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా బహుమతుల అందజేస్తామని తెలిపారు. కావున ఆసక్తిగల క్రీడాకారులు ఈ షటిల్ పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

## మండల సమావేశంలో సమస్యలు ఏకరువు



మాడుగుల డిసెంబర్ 19 (ప్రభాతవార్త

మాడుగుల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ వి రామ ధర్మజ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో పలువు సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు తొలుత వ్యవసాయ శాఖ అధికారి ఎం.వాసుదేవరావు మాట్లాడుతూ అన్ని ఆర్‌బికెలు ద్వారా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నామని చెబుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై మాట్లాడుతుండగా ఎమ్.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో దాదాపు ధాన్యం కొనుగోల్లు ప్రారంభమయ్యాయని, మాడుగుల మండలంలోనే వెనుకబడి ఉందన్నారు. ధాన్యం కొనుగోల్లు ఇప్పటి వరకు ప్రారంభించక పోవడంతో మండలం నుండి వంద లారీల వరకు ధాన్యం రైతులు ప్రైవేట్ మార్కెట్‌కు అమ్మకాలు జరిపారని అన్నారు. దీనికి సమాధానంగా ఏవో మాట్లాడుతూ ఇప్పటికే ధాన్యం కొనుగోల్లుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఎంపిహెచ్‌వో పి.రవికుమార్ కె.జెపురం పిహెచ్‌సి ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి మాట్లాడు తుండగా, అదే గ్రామానికి చెందిన పిసిఎస్ పర్సన్ ఇన్‌ఛార్జ్ కాళ్ల రాము మాట్లాడుతూ పిహెచ్‌సిలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, ఇద్దరు డాక్టర్లు ఉండవల్సి ఉండగా ఒక్క డాక్టర్ మాత్రమే వస్తున్నారని, అదీ సమయపాలన పాటించడం లేదని, మరో డాక్టర్ వేరే చోట విధులు నిర్వర్తిస్తూ ఇక్కడ జీతం తీసుకుంటున్నారని, ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా చూడాలని సభ దృష్టికి రాము తీసుకువచ్చారు. దీనికి సమాధానంగా ఎంపిహెచ్‌వో బదులిస్తూ ఫిజీషియన్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో అమలు పరుస్తుండడంతో వైద్యులు ఆ సేవలకు వెళ్తున్నారని, ఇకపై మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎమ్ఎల్‌హెచ్‌పిలు మండలంలో ఎక్కడ విధులు నిర్వర్తిస్తున్నారో తెలియడం లేదని, వీరు చేసే సేవలు ప్రజలకు అందడం లేదని వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనువాసరావు, ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, గాదిరాయి సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు సభ దృష్టికి తీసుకువెళ్లారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ లెక్కల సత్యనారాయణ మండలంలో మంజూరైన ఇంటి నిర్మాణాలు వివరాలు చెబుతుండగా, ఎమ్.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కలుగజేసుకొని మూడున్నరేళ్లు అవుతున్నా తమ గ్రామంలో జగనన్న లే-అవుట్‌లో ఒక్కరూ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని, సమావేశాల్లో సమస్యలు సభ దృష్టికి తీసుకు వస్తున్నా, సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. శిశు సంక్షేమ శాఖ పిఓ సి.హెచ్ శ్రీదేవి, వైఎస్సార్ క్రాంతి పదం వెలుగు ఏపియం సి.హెచ్ అప్పలనర్సమ్మ, విద్యుత్‌శాఖ ఏఈ ఎమ్.కె.రాంబాబు, జలవనరుల శాఖ ఏఈ డి.భార్గవ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హెచ్. నర్సింహారావు, మండల పరిషత్ జెఈ ఎస్.శ్రీనువాసరావు, మండల విద్యాశాఖాధికారిణి బి.దేముడమ్మ, ఉపాధి హామీ పథకం నుండి ఈసి కోరాడ ఉమాశంకర్, సిహెచ్‌సి నుండి డాక్టర్ కె.శ్రీలక్ష్మి, కింతలి పిహెచ్‌సి నుండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాలంనాయుడు, బిసి వెల్ఫేర్, ఆర్‌అండ్‌బి జెఈ సాయి శ్రీనువాసరావు, అటవీ శాఖ, పలు శాఖల అధికార్లు జరుగు తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను సభలో ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఎండివో మీనా కుమారి, జెడ్పిటిసి కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్‌తో పాటు సర్పంచ్ ఎడ్ల కళావతి, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పందన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ భవాని శంకర్

నర్సీపట్నం, డిసెంబర్ 19 (ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిష్ఠాత్మక నిర్వహిస్తున్న స్పందనకు స్పందన లభిస్తుంది. ఆర్డీవో భవాని శంకర్ స్పందనలో వస్తున్న దరఖాస్తులను అధికారులు సమక్షంలో పరిశీలించి పరిష్కా రానికి సంబంధించి కింద స్థాయి సిబ్బందికి విచారణకు ఆదేశిస్తున్నారు. సిబ్బంది సమ న్వయంతో పనిచేయాలని నర్సీపట్నం ఆర్డీఓ భవాని శంకర్ పేర్కొన్నారు. ముందుగా సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి ఒక అంచనాకు రావాలని పరిష్కారానికి అంతే వేగంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అధికారులు కచ్చితంగా స్పందనలో హాజరు కావాలన్నారు.

## మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, డిసెంబర్ 19 (ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం మాకవరపాలెం మండలం జంగాలపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ టిడిపితోనే సమగ్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు. జంగాలపల్లిలో పార్టీ నాయకులతో కలిసి ఇంటిఇంటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. టిడిపి హయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు ఎవరికన్నా ఎటువంటి ఇబ్బందులు ఉంటే మన మండల గ్రామం నాయకులు అందరూ మీకు అనుకూలంగా ఉంటా రని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేసుకుని మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందామని అన్నారు. వైసీపీ చేస్తున్న రాజకీయాలను ప్రజలందరూ గుర్తించి ఆ పార్టీని కరిమికొట్టాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు. సర్పంచ్ అల్లు రామనాయుడు. కార్యదర్శి వెంకటరమణ, చిరంజీవి, దుంగల వెంకటరమణ, శ్రీను, శీరం రెడ్డి వెంకటరమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తాళ్లవలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, డిసెంబర్ 19 (ప్రభాతవార్త

ఈ నెల 20న మంగళవారం 33కెవి చిట్టివలస ఫీడర్, తాళ్లవలస సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు తాళ్లవలస, గొల్లల తాళ్లవలస, రాజుల తాళ్లవలస, చిన్నిపేట యాతపేట తిరుమల కాలేజీ, పెద్దిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, లెజెండ్ లే అవుట్, హాసిని లే అవుట్, రాయిపాలెం, ఎన్.ఆర్.ఐ. డబల్ రోడ్, వలందపేటలో విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీర్ తెలిపారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 20 డిసెంబర్ 2022


## పశ్చిమ నియోజకవర్గంలో గల క్రీడాకారులను ప్రోత్సహించిన ఆడారి ఆనంద్‌కుమార్




అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గంలో గల క్రీడా కారులను ప్రోత్స హించుట కొరకు వైఎస్ జగన్మోహన్‌రవెడ్డి పుట్టినరోజు సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టబోవు క్రికెట క్రీడా పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్న మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్లమిగతా11లో






ఎక్స్ అఫీషియో చీఫ్ సెక్రటరీ డా.సమీర్‌శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యదర్శి రొంగలి

## విశాఖలో డ్రోన్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలి

### రాజ్యసభలో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి



అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

దేశంలో వ్యవసాయంతో పాటు అనేక రంగాల్లో డ్రోన్ పరిజ్ఞానం వినియోగం పెరుగుతున్న దృష్ట డ్రోన్ టెక్నాలజీపై మరింత విస్తృత పరిశోధనలు జరిపేందుకు విశాఖపట్నంలో జాతీయస్థాయి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. నాలుగో పారిశ్రామిక విప్లవంలో ఆవిష్కృతమైన అత్యంత కీలక సాంకేతిక పరిజ్ఞానాలలో డ్రోన్ టెక్నాలజీ ఒకటి ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత వ్యవసాయం రక్షణ, రవాణా రంగాలతో పాటు అనేక రంగాలలో డ్రోన్ల వినియోగంలో దేశం ముందంజలో మిగతా11లో

## మహిళా సంఘాలకు అవార్డు ప్రదానం



దేవరాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను పద్మనాభం మండలం మహిళా సమైక్యకు ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ ప్రకటించిన జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. ఈమేరకు విశాఖ డిఆర్‌డిఏ పిడి శోభారాణి, దేవరాపల్లి తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి సభ్యుల పనితీరుపై మంత్రికి వివరించడం జరిగింది. అనంతరం సంఘాల పనితీరుపై మంత్రికి వివరించారు. అనంతరం సంఘాల పనితీరు ఆధారంగా అవార్డు ఎంపికైనందుకు ముత్యాలనాయుడు వారిని అభినందించారు. మరింత బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన సూచించారు.




## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లోగో ఆవిష్కరణ

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

వచ్చే ఏడాది మార్చి 3, 4 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు సంబంధించిన లోగోను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ఆవిష్కరించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏపీఐఐసీ, డిఐసి అధికారులతో సమావేశమైన మంత్రి అమర్నాథ్ సమ్మిట్‌కి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సమ్మిట్‌కి సంబంధించిన వెబ్‌సైట్ కూడా ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తేనున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే పలు దేశాలను చెందిన పారిశ్రామిక ప్రముఖులు ఈ సమ్మిట్ లో పాల్గొనేందుకు సముఖత వ్యక్తం చేశారని మంత్రి అమర్నాథ్ వివరించారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రస్థానంలో నిలపడమే కాకుండా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని మంత్రి అమర్నాథ్ మిగతా 11లో

Global Investors Summit 2023
ADVANTAGE ANDHRA PRADESH
March 03rd & 04th Visakhapatnam

## ఏపీలో త్వరలో మరిన్ని ఐటీ కంపెనీలు

### - 184 కోట్లతో అమెజాన్ ఫెసిలిటీ సెంటర్

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఏపీలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. మరో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ ఏపీలో పెట్టుబడులు పెడుతోంది. ఐటీ హబ్‌గా మారుతున్న విశాఖపట్నంలో త్వరలో అమెజాన్ సంస్థ డెవలప్‌మెంట్, ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో మరో దిగ్గజ కంపెనీ పెట్టుబడులు పెట్టనుంది. ఇప్పటికే పలు ఐటి కంపెనీలతో ఐటి హబ్‌గా మారుతున్న విశాఖపట్నంలో అమెజాన్ సంస్థ డెవలప్‌మెంట్, ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయనుంది. దీనికోసం ఆ సంస్థ 184.12 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనికి సంబంధించి అమెజాన్ ఇప్పటికే సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకుంది. 2023 కొత్త సంవత్సరంలో ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు పనులు ప్రారంభించనుంది. అమెజాన్ సంస్థ పెట్టుబడులపై సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా స్వయంగా ట్వీట్ చేసి వెల్లడించింది. అమెజాన్ సంస్థ ఏర్పాటు చేస్తున్న డెవలప్‌మెంట్, ఫెసిలిటీ సెంటర్లతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. అమెజాన్ వంటి కంపెనీ విశాఖలో పెట్టుబడులు పెట్టడం వల్ల త్వరలో మరిన్ని కంపెనీలు వచ్చే అవకాశాలున్నాయి. 2023 జనవరి నెలలో విశాఖపట్నం కేంద్రంగా ఐటీ సదస్సు, ఫిబ్రవరిలో గ్లోబల్ టెక్నాలజీ సదస్సుల నేపథ్యంలో విశాఖ మరింత ప్రాచుర్యంలోకి రానుంది.

## చేనేత వస్త్రాలపై రిబేటు పథకాన్ని కొనసాగించాలి

### -మంత్రి అమర్నాథ్‌ను కోరిన ఆల్‌ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నేతలు



గాజువాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ నాయకులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. సహకార సంఘ చేనేత వస్త్రాల అమ్మకాలకు రిబేటు పథకాన్ని కొనసాగించాలని అలాగే చేనేత కార్మికులకు త్రిఫ్ట్ మిగతా11లో



### వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వాహనాలనే ఉపయోగించండి




## గాజువాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే గాజువాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి దేవన్‌రెడ్డి చేతుల మీదుగా టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటూ చేసిన ఈ టోర్నమెంట్లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్, రాష్ట్ర మహిళా నాయకురాలు రోజారాణి,వార్డు ఇంచార్జులు బొగది సన్నీ, ధర్మాల శ్రీను, బొడ్డ గోవింద్, రాజన వెంకటరావు, గొందేసి శ్రీనివాసరెడ్డి పాము శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.





## యువత అన్ని రంగాల్లో రాణించాలి: కె కె రాజు





అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

యువత అన్ని రంగాల్లో రాణించాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురష్కరించుకొని ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు కైలాసపురం, డిఎల్‌బి గ్రౌండ్‌లో మిగతా11లో



## క్రికెట్ పోటీలు ప్రారంభించిన మంత్రి ముత్తంశెట్టి

భీమునిపట్నం డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భరంగా భీమిలి నియోజకర్గంలో జీవీఎంసీ భీమిలి జోన్ మినీ స్టేడియంలో క్రికెట్ పోటీలకు ప్రారంభించిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గ పరిశీకులు పసుపులేటి బాలరాజు అనంతరం ఎ.సి.సి. ఎమ్ కప్ రాష్ట్రస్థాయిక్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు గత కొన్ని రోజులుగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు నియోజకవర్గాల స్థాయిలో క్రికెట్ టీమ్స్ పోటీ పడగా మొదటి స్థానంలో భీమిలి నియోజకవర్గం గెలుపొందింది. ఈ క్రికెట్ టీంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో విజయవాడలో మ్యాచ్ ఆడనుంది ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేకూర్చేవి పార్కులే

### మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- 7వ వార్డు వాంబేకాలనీలో 42.5 లక్షల వ్యయంతో పార్కుకు శంకుస్థాపన
- ముఖ్యఅతిథులుగా హాజరైన విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున



భీమునిపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మధురవాడ జివిఎంసి 7వ వార్డు పరిధి వాంబేకాలనీలో 42.5 లక్షల వ్యయంతో 1.60 ఎకరాల విస్తీర్ణంలో వైఎంఆర్‌డిఎ నిధులతో నిర్మించబోయే పార్క్ నిర్మాణానికి మాజీ మంత్రి, భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి), విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ల మంగమ్మ వెంకట్రావు, సంయుక్తంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అవంతి మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన మిగతా11లో

## పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రతే-గిరిజనుల ఉపాధి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




## ఏపీ స్కిల్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన సలహాదారు జి.శ్రీధర్‌రెడ్డి





అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

విజయవాడ విధ్యాధరపురంలో ధీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏపి స్కిల్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు జి శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్మిగతా11లో




## 66 ఏళ్ల వృద్ధుడికి 20 ఏళ్ల జైలు

### బాలికపై అత్యాచారం కేసులో పోక్సో కోర్టు తీర్పు

## సిఎంఆర్ ఫ్యాషన్స్ ఘనంగా ప్రారంభం




అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్ మాల్ కొత్త కొత్త హంగులతో విశాఖనగర వాసుల అభిరుచికి అనుగుణంగా ప్రపంచ స్థాయి ఫ్యాషన్ తలపించేలా మన విశాఖపట్నం, జగదాంబ సెంటర్‌లో సిఎంఆర్ ఫ్యాషన్స్ డిసెంబర్ 19న చందన బ్రదర్స్ ఫౌండర్ చందన మోహనరావు సుబ్బలక్ష్మి షోరూమ్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీతార రాశీకన్నా చేతుల మీదుగా సిఎంఆర్ ఫ్యాషన్స్ లోగో ఆవిష్కరణ చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టపల్లి హనుమంతరావు తొలి కొనుగోలు చేశారు. ఈ మిగతా 11లో










## జోడుచెరువుల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

### తహశీల్దార్‌కు దళిత బహుజన పార్టీ వినతిపత్రం

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామానికి చెందిన జోడుచెరువుల భూములనుకబ్జాచేసిన శ్రీప్రకాష్ విద్యాసంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆధ్వర్యంలో దళితబహుజనపార్టీఅనకాపల్లి జిల్లాఅధ్యక్షుడు దువ్వాడచంటిబాబు తహసిల్దార్ జయప్రకాష్‌కు సోమ వారంవినతిపత్రం అందచేసారు. చెరువులు నదీగర్భాలను కబ్జాచేయకూడదని అలాగే ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆభూములను క్రయవిక్రయాలు జరపకూడదన్న నిభందనలనుభా రతఅత్యున్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు తహసిల్దార్ జయప్రకాష్‌కు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఇప్పటికేపూర్తిస్థాయిలో విచారణ చేపట్టామని భూఆక్రమణలకు గురైన 17ఎకరాల చెరువుభూ మిగాపూర్వరికార్డుల్లో ఉందని ఆదిశగా జిల్లాకలెక్టర్‌కు నివేదిక పంపిస్థామని కబ్జాదారులపైచట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జయప్రకాష్ తెలిపారు. ప్రభుత్వభూమినికబ్జాచేసిన వారిపై భూదురాక్రమణ నిరోదకచట్టం ప్రకారం కేసునమోదుచేయాలని కృష్ణస్వరూప్ తెలిపారు. ఈకార్యక్రమంలో పేటపట్టణ అధ్యక్షులు జెక్కలసూరిబాబు, పట్టణకార్యదర్శి చిరుకూరి అర్జునరావు, డిబిఎస్ఎఫ్ జిల్లాకన్వీనర్ పెదపాటినూకరాజు, మాలమహానాడు అసెంబ్లీఇంచార్జు మూర్తి సింహాచలం నాయకులు తాటిపర్తి అప్పలరాజు పాల్గొన్నారు.

## మండల కార్యాలయం ప్రాంతంలో చెత్తతొలగింపు

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలకార్యాలయం వద్ద చెత్తపేరుకుపోవడంతో ఇవోసార్,, పట్టించుకోండంటూ బీజేపీ నాయకులు కువ్వలకుమార్ తెలియచేసిన నేప ద్యంలో సోమవారం ప్రభాతవార్తలో వచ్చిన కథనంపట్ల పంచాయితీ ఇవో చంద్రశేఖర్ వెంటనే స్పందించారు. ఇవో ఆదేశాలమేరకు పంచాయితీ సిబ్బంది చెత్తను తొలగించి ఆప్రాంత ప్రదేశాన్ని పరిశుభ్రవాతావరణంగా ప్రస్తుతం మలిచారు.

## పేటలో జగన్‌జన్మదిన వేడుకలలో భాగంగా పలుకార్యక్రమాలు

### 33లక్షల 60వేలుతో రాజుగారి బీడులో డ్రైనేజీ ప్రారంభం

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అందులో భాగంగా పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు సోమవారం రాజుగారిబీడుప్రాంతం వద్ద మొక్కలనాటే కార్యక్రమంచేపట్టారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి పేరిట ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. పేట పట్టణంలోనూతనంగా నిర్మించిన ప్రభుత్వవైద్యాసుపత్రిని పరిశీలించారు. 15వఆర్థికసంఘం 33లక్షల60వేలనిదులతో పాయకరావుపేట పట్టణ రాజుగారిబీడులో నిర్మించిన డ్రేనేజీని ఎమ్మెల్యే గొల్లబాబూరావు ప్రారంభించారు. గతకొన్నేళ్ళుగా రాజుగారిబీడుప్రాంతవాసులు డ్రేనీజీసౌకర్యంలేక పడుతున్న ఇబ్బందులపట్ల స్పందించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు డ్రేనేజీని ఏర్పాటుద్వారా వారిసమస్యలు తొలగించారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయశాఖ సలహామండలి ఛైర్మన్ చిక్కాలరామారావు, జెడ్పీటీసీ లంకసూరిబాబు, మండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, మార్కెట్‌యార్డుకమిటీ ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, ఉపసర్పంచ్ జగతాభవానీశ్రీను, ఇసరపుతాతారావు, రాజేష్‌ఖన్నా, ధనిశెట్టిబాబి, అంబటిసీతారామ్, కేశనకుర్తిసత్తిబాబు తదితరులు ఉన్నారు.

## చత్రపతి శివాజీబొమ్మను గెడ్డంబుజ్జికి బహూకరించిన జనసేనరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



జనసేనసీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జనసేనరాష్ట్రకార్య దర్శి బోడ పాటిశివదత్ పాయకరావుపేట మండలం గుంట పల్లిలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిశా లువా తో సన్మానించారు. అనంతరం చత్రపతి శివాజీ బొమ్మను బహూకరించారు. ఈసంధర్భంగాబో దపాటిశివ దత్ తెలి యచేస్తూ అన్యాయాన్ని ఎదిరించడంలో గెడ్డం బుజ్జి చత్ర పతిశివాజీ వంటి మంచిలక్షణాలు ఉన్న మహోన్నతవ్యక్తిగా చెప్పారు. నియోజకవర్గంలో జనసైనికులుఎవరికి అ న్యాయం జరిగినా చత్రపతి శివాజీలా ప్రతిఘటిస్తూ ప్రత్యర్దుల్ని తరిమికొడ తారన్నారు.చత్రపతి శివాజీ లక్ష ణాలు గెడ్డంబుజ్జీలో ఉన్నాయని అందువల్లే ఆయనకు చత్రపతి శివాజీ బొమ్మను బహూకరించడం జగెడ్డం బుజ్జిని ఆదర్శంగా తీసుకుని తానుకూడా కార్యకర్తలకుఅండగా ఉంటున్నానని అన్నారు. స్ఫూర్తి దాయకమైన విషయాలు గెడ్డబుజ్జితో పంచుకోవడంఆనందదాయకంగా ఉందని శివదత్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## పెట్రోల్ బంక్‌లో డీజిల్‌ను పరిశీలించిన అధికారులు

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ ఇండియన్ ఆయిల్ బంక్‌లో గతరోజు ఆటోకార్మికులు డీజిల్‌లో కల్తీజరిగిందనిఆరోపిస్తూ నిలదీసారు. దీంతో ఈవిషయంపై నర్సీపట్నం ఎఎస్ఓ నందకిశోర్, సిఎస్‌డిటినాయుడు పరిశీలించారు. డీజిల్‌ట్యాంక్‌పై సంభందిత కొలమానపద్దతులద్వారా నిర్ధయనింగారు వేక్షించారు. నివేదికను జిల్లాస్థాయి అధికారులకు పంపడం ఉంటుందని వీరు ఈసందర్భంగాతెలియచేసారు. కాగా డీజిల్ కల్తీ జరిగిందన్న అంశంపై ఆరోపణలు చేసిన ఆటోకార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇక్కడ బంక్‌లో డీజిల్‌ను వాహనాలలో వేయడం వల్లఇప్పటికే బోర్‌లకు రావడం జరిగిందని అధికారులు తక్షిడమార్ తార్మార్ చేయకుండాడీజిల్ పర్యవేక్షణ స్పష్టంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు.

## ఏటిఎంలో దొంగ

### కార్డుహోల్డర్ అప్రమత్తంతో -పోలీసుల అదుపులో ఒకదొంగ,,మరొకదొంగపరార్

పాయకరావుపేట, డిశెంబర్ 19 ప్రభాతవార్త



ఏటియంలో కొత్తరహా దొంగతనానికి ఇద్దరు వ్యక్తులు వ్యూహం పన్ని అడ్డంగా దొరికిపోయారు.ఈనా ఒగతనం చేసేందుకు ప్రయత్నించిన తీరును బట్టి ఏటియంలో డబ్బులు తీసేటప్పుడుకార్డుహోల్డర్ ఎంతో జాగ్రత్తవహించాల్సిన అవసరం ఉంది. పాయకరావుపేట ఎస్‌బిఐమెయిన్‌బ్యాంకు వద్దగల ఏటియంలో మండలంలో మంగవరం గ్రామానికి చెందిన నూకరాజుఅనేవ్యక్తి తన ఏటియం కార్డును ఉపయోగించి డబ్బులు తీస్తుండగా ఇద్దరు వ్యక్తులు వెనకనుంచి వచ్చి ఏటియం కార్డుహోల్డర్ పిన్ నెంబర్‌తో సహా గుర్తించి చాకచక్యంగా ఏటియం కార్డును వెనుకనుంచి లాక్కుని వేరేకార్డు మెషిన్‌లో పెట్టేశారు. ఈవిషయం గుర్తించిన నూకరాజు తనచేతిలో ఉన్న కార్డును చూసేసరికి వేరేపేరుతోకార్డు ఉంది. వెంటనే వెనకవైపు ఉన్న ఇద్దరువ్యక్తుల్లో ఒకవ్యక్తిని పట్టుకుని తనకార్డు తీసుకున్నాడు. ఇంతలో మరో వ్యక్తి అక్కడినుండి పారిపోయాడు. ఏటియం కార్డుదొంగలించిన వ్యక్తినిపట్టుకుని స్థానికులు పోలీసులకు అప్పగించారు.దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిని స్థానికులు భాషను బట్టి వేరేరాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. ఈదొంగతనానికి సంభందించిన మరో వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## పచ్చతోరణం కార్యక్రమంలో.. మొక్కలు నాటిన జెడ్పిటిసి గిరిబాబు

గొలుగొండ డిసెంబర్ 19,ప్రభాతవార్త



పల్లెల్లో పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చతోరణ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రవేశపెట్టిందని జెడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. మండలంలోని ఎ కంఠవరం గ్రామ పంచాయతీలో ఉన్న తారురోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మొక్కలు నాటి పచ్చని పల్లెలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పోషల్ పారెస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని తెలియజేసారు. అలాగే ఈనెల 21న జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రతిపల్లెలో మొక్కలు నాటేకార్యక్రమం చేపట్టాలని సర్పంచ్ ఎంపిటీసీలను కోరారు. వార్డు పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇందుకు ప్రొఫెషనల్ పారెస్ట్ డిపార్ట్‌మెంట్ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ఎ కంఠవరంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను కూడా స్థానికంగా చూసేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోషల్‌పారెస్ట్ బీట్ ఆఫీసర్ బాగ్యలక్ష్మి,సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి,ఎంపీటీసీ యళ్ళ లక్ష్మీదుర్గ,గ్రామ పెద్దలు,వార్డు మెంబర్లు,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

### ఎక్సైజ్ సిఐ రాజారావు

గొలుగొండ డిసెంబర్19,ప్రభాతవార్త

గొలుగొండ ఎస్ఇబి స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 22న వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ రాజారావు తెలిపారు. స్టేషన్‌లో పట్టుబడి 7వాహనాలను 22తేది ఉదయం 10గంటలకు నర్సీపట్నం ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్‌లో వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లి అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో రవికుమార్ పర్యవేక్షణలో జప్తుచేయబడిన వాహనాలకు ఎంపిక నిర్ధారణ అనతరం ధర నిర్ణయించి బహిరంగ వేలం వేస్తారని తెలిపారు. వేలంలో పాడుకున్న వాహనాలకు నిర్ణయించిన ధరతోపాటు జిఎస్టి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి పాటలో పాల్గొనేవారు ముందుగా వేలం ప్రవేశ రుసుం చెల్లించి టోకెన్లు పొందిన అనతరం పాటలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకొని వారికి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తారని,ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని కోరారు. అన్ని నిర్ణయాలు అధికారులకు నిర్ణారణ అనంతరం ప్రకటించడం జరుగుతుందని తెలియజేసారు.

## ఏరుపు మయం అయిన పరవాడ

### - సిఐటియు బహిరంగ సభ విజయవంతం

పరవాడ, డిశెంబర్19, ప్రభాతవార్త



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు కార్మికుల హక్కులును కాలరాస్తున్నాయని, పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధానాలు అమలు చేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరి సింగరావు అన్నారు.ఆదివారం సిఐటియు ఆద్వర్యంలో పరవాడలో కార్మికులతో భారీ ర్యాలీ,బహిరంగ సభను నిర్వహించారు. ఈసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర అద్యక్షులు సిహెచ్ నరిసింగరావు మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల కు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రేవెట పరం చేస్తుందని ప్రజల సంపద అంబానీ,ఆదానిలకు కట్టబెడుతున్నారని, గంగవరం పోర్టు,కృష్ణపట్నంపోర్టు, ధర్మల్ పవర్ ప్రాజెక్టు, విమానాశ్రయాలు, రైల్వే ఆదానికి అప్పగించారని ,విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవెట్ చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వేతన చట్ట సవరణ చేయలేదని దీనివలన పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని స్కీంలో పనిచేస్తున్న ఆశ, అంగనవాడి మధ్యాహ్న భోజన పథకం,వెలుగు యానిమేటర్సు,వంటి రంగాలకు కనీస వేతనాలు అమలు కాక , రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు.గ్రామ పంచాయితీ కార్మికులు ఎటువంటి చట్టాలు అమలు కాక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.పరవాడ ప్రాంతంలో పరిశ్రమల కారణంగా కాలుష్యం పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోకవడంపై ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసె పరిస్దితి వచ్చిందని అన్నారు.కార్మిక సమస్యలపై కార్మికులు అందరు పోరాటంతోనే ప్రభుత్వాల నుండి డిమాండ్‌ల సాధన చేసుకో వచ్చని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ఐద్వా రాష్ట్ర అద్యక్షులు బి. ప్రభావతి,ఐకెపి రాష్ట్ర యూనియన్ అద్యక్షులు రూపాదేవి, జిల్లా సిఐటియు అద్యక్షులు రుత్తల శంఖరరావు, పరవాడలో సిఐటియు ర్యాలీ, బహిరంగ సభ రూపకర్త, సిఐటియు జిల్లా కార్యదర్శి గణిశెట్టి సత్యనారాయణ,నాయకులు విసత్యవతి, దేముడుబాబు, రాము,చంద్రశేఖర్ తదిరతులు ఆద్వర్యంలో సిఐటియు జండాలు పట్టుకుని పరవాడ తహశీల్దార్ జంక్షన్ కూడలి నుండి సంతబయలు వరకు పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీగా బహిరంగ సభ ప్రదేశానికి చేరుకున్నారు

## హక్కుల సాధనకు కార్మిక వర్గం ఐకమత్యంగా ప్రభుత్వంపై పోరాడాలి

### - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బేబి రాణి

పరవాడ,డిశెంబర్19, ప్రభాతవార్త



కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి ప్రభుత్వాల నుండి హక్కులు సాధించాలని సిఐటియు రాష్ట్ర ఉపాద్యాక్షులు బేబి రాణి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సిఐటియు మహా సభల్లో 2వ రోజు సోమవారం స్థానిక సీతారామా కళ్యాణమండపంలో సమావేశం నిర్వహిం చా రు. ఈస ందర్భంగా రాష్ట్ర ఉపాద్యాక్షులు బేబి రాణి మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా చట్టాల్లో మార్పులు తీసుకువచ్చె విధంగా చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు కొత్త చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.షెడ్యుల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు చట్టం సవరణ చేయాలని అమె డిమాండ్ చేసారు.ఫార్మా , ఎన్ఎఓబి,ఎస్ఇజెడ్‌లలో కనీస వేతనం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శులు జి కోటేశ్వరరావు, గణిశెట్టి సత్యనారాయణ,ఆర్ రాము, శంఖరరావు తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## గృహ సారథుల నియామకానికి సిద్ధం కండి

### - పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ,డిశెంబర్19, ప్రభాతవార్త

వైయస్‌ఆర్ పార్టీ తరుపున నియమించే గృహ సారథుల ఎంపిక పూర్తి చేసి వారి వివరాలు తనకు వెంటనే ఇవ్వాలని మండలంలో పార్టీ నాయకులును అదేశించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో అదీప్‌రాజ్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అయన మాట్లాడుతు పార్టీ అదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు5.20 లక్షల మందిని గృహ సారథులుగా నియమించనున్నారని అన్నారు. ప్రతి క్లష్టర్‌కు ఇద్దరు చొప్పున సారథులను నియమించాలని వారికి ప్రతి వాలెంటీరును మ్యాపింగ్ చేయాలని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్‌లను నియమించాలని వారిలో ఒకరు మహిళ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం వెంటనే పూర్తి చేసి తనకు లిస్టులు ఇవ్వాలని నాయకులను కోరారు. సమావేశంలో వైసిపి సిఇసి సభ్యుల పైల శ్రీనువాసరావు, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, చింతకాయల ముత్యాలు సుజాత, పెదిశెట్టి పూజ శేఖర్,చేపల మషేను,వెన్నల అప్పారావు, నాయకులు చల్లా కనకారావు, గొర్లిగోపి,కబాడి అప్పారావు,ఎరుకునాయుడు,పూర్ణానందశర్మ,వెన్నల సన్యాసిరావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరు చెప్పి ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం

### భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

సింహచలం ప్రభాతవార్త -



సింహచలంలో 98వ వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో చంద్రబాబు ఆదేశాలు మేరకు ఇదేమి కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ.రాజబాబు విశాఖ పార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల.ప్రసాద్ పాల్గొన్నారు. పాతఅడవివరం గ్రామంలో గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణి చేస్తూ ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలును అన్ని కూడా మోసపూరితమైనవి అని వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో రాజబాబు మాట్లాడుతూ వైఎస్సాఆర్ పార్టి ప్రజలకు దగ చేస్తూందని, ఇచ్చేది ఒక కుటుంబానికి ఒక ఏడాదికి 30 నుండి35వేలు, సంక్షేమ కార్యక్రమం ద్వారా ఇవ్వగా, టెక్స్‌లు రూపంలో నిత్యావసర సరుకులుగాని, విద్యుత్ చర్జీలు ,గ్యాస్, మద్యం, చెత్తపన్ను పై ఇలా అని కలిపి ఒక కుటుంబానికి ఒక ఏడాదికి సుమారు లక్ష యభై వేలు రూపాయలు టెక్స్ రూపంలో వసూలు చేస్తున్నారు అని అన్నారు.ఇసుక సిమెంట్ ,మద్యం అంతా బినామిలపైన నడుస్తుందని అని అన్నారు.అనంతరం పి.వి.నరసింహం మాట్లడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటుకున్నాయి అని సాధారణ ప్రజలు బ్రతకడం కష్టతరం అవుతుంది. కౌన్సిల్ సమావేశంలో సింహచలం బి.ఆర్.టి.ఎస్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలి అని ఎన్నిసార్లు విన్నవించిన ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని, సింహచలం పంచగ్రామలు భూసమస్య పరిష్కారం కాకపోవడం గాక, రిపేరు వర్క్స్ కూడా ఆటంకము కలిగించి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు అని, గతరెండు పరియాలు భీమిలి అసెంబ్లీ నుండి ఎన్నిక అయిన మాజిమంత్రి ముత్తంశెట్టి. శ్రీనువాసరావు భూసమస్య పరిష్కారిస్తాము అని బోల్లు మాటలు చెప్పి గెలిచిన ఎమ్.ఎల్.ఎ. ఏమిచేస్తున్నారు. ప్రతిపక్షం లో ఉన్న టిడిపి పలుమార్లు భూసమస్య పరిష్కారం కోసము పోరాడుతున్న స్థానిక వైఎస్సాఆర్ పార్టి నాయకలు కనీసము మాట్లడటం లేదు అని విమర్శంచారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షుడు పంచదార్ల. శ్రీనివాస,సతివాడ.శంకరరావు, లండ.రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి ,కనకరావు, తదితరులు పాల్గోన్నారు.

## 55ఎస్ సింహచలం టూ తగరపువలస ఆర్.టి.సి. బస్సు ప్రారంభం

సింహచలంప్రభాతవార్త -



సింహచలం డిపో నుండి 55.ఎస్ సింహచలం టూ తగరపువలస ఆర్‌టిసి బస్సు ను సోమవారం డిపో మేనేజర్ కోమర.రాజశేఖర్ ప్రారంభించారు. సుమారు 35 కిలోమీటర్లు రూట్ అని అన్నారు.రోజు ఉదయం నాలుగు ట్రిప్పులు ,సాయంత్రం నాలుగు ట్రిప్పులు నడు స్తాయి అనిఅన్నారు. త్వరలోనే సింహ చలం మాడుగుల రూట్‌ను, శ్రీకాకుళం ,అరసవల్లికి సన్నహలు చేస్తున్నారు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సాయి తులసి, మెకానికల్ ఇన్‌చార్జ్ కోండలరావు యునియన్ నాయకలు ,నాయుడుమూర్తి పాల్గోన్నారు.

## పెళ్ళి కొడుకు ఉరివేసుకుని ఆత్మహత్య : కేసు నమోదు

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



వివాహం అయ్యి మూడో రోజున పెళ్ళికొడుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. మృతుని చినాన్న, వార్డుమెంబరు దాసరి ఏసుబాబు ఇచ్చిన పిర్యాదులో వివరాలను జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ వెల్లడించారు. ఈనెల 17 తేదీన బోర్నగూడెం గ్రామానికి చెందిన కూరగాయలు వ్యాపారి బాలెం నాగభూషణం (30) ఇదే మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో కాకినాడ జిల్లా యర్రవరం పంచాయతీ సోమవరం గ్రామలో గల ఆలయంలో శాస్త్రోక్తంగా వివాహం అయ్యింది. 18 తేదీన మొదటిరాత్రి కార్యక్రమం అయిన పిదప 19 తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలు సమయంలో బహిర్భూమికి వెళ్ళి వస్తానని చెప్పి గ్రామసమీప వాగు వద్ద ఉన్న నెమలిచెట్టుకు తాడుతో నాగభూషణం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికులు చూసి మృతదేహాన్ని మృతుని ఇంటికి తీసుకుని వచ్చారు. సంఘటనా ప్రాంతాన్ని రాజవొమ్మంగి సిఐ రవికుమార్ పరిశీలించారు. మృతుని పెదనాన్న ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. ఈకార్యక్రమంలో చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎస్ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్ గంగాధర్, విఆర్ఓ నాగేశ్వరరావు, విఆర్ఏ సాగిన అర్జున్ పాల్గొన్నారు.

## గుడ్ గవర్నెసి వీక్.. శుభ పరిపాలన వారం

గొలుగొండ డిసెంబర్ 19,ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న శుభ పరి పాలన వారముకార్యక్రమం తాహ శిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జి అనందరావు తెలిపారు. గుడ్ గవర్నెసీ వీక్ ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరిచేందకు వారము రోజులు పాటు కోనసాగుతుదని అన్నారు. ప్రజలు అదిస్తున్న ధరఖాస్తులు ఈవారము స్వీకరించి వాటి పరిష్కార పురోగితిపై అధికారులు పరిశీలిస్తారని అన్నారు. ప్రజలు,రైతులు తమ ధరఖాస్తులను అందించాలని కోరారు. 19నుండి 25వరకు ఈ శభ పరిపాలన వారము కోనసాగుతుందని తెలియజేసారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ జివిఎంసి సొంతం

### -నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, డిసంబర్, 19 ప్రభాతవార్త





రేంజర్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినందుకు జివిఎంసికి వండర్ బుక్ ఆఫ్ రికార్డు దక్కిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిష నర్ పి.రాజాబాబు సోమవారంతెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ విశేష కృషి చేస్తుందని, అందులో భాగంగా దాదాపు రెండు లక్షల పైనే జివిఎంసి కి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడంతో పాటు, వారి తల్లిదండ్రులకు విద్యార్థులచే అవగాహన కల్పించి వారిచే నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలను వివరించి ప్రత్యామ్నాయ వస్తువులు, పర్యావరణహితమైన వస్తువులు వాడే విధంగా అవగాహన కల్పించారని తెలిపారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డును జివిఎంసికి అందించారని మేయర్ తెలిపారు. పాఠశాలల విద్యార్థులందరికి అభినందనలు తెలిపారు.

## జివిఎంసిలో స్పందనకు 62 వినతులు



విశాఖపట్నం, డిసంబర్19 ప్రభాతవార్త

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు స్పందన కార్యక్రమంను జివిఎంసి కమిష నర్ పి.రాజాబాబు నిర్వహించారు.

**స్పందన కార్యక్రమంలో స్వీకరించిన 62 ఫిర్యాదులు**

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీక రించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 3, రెండవ జోనుకు 9, మూడవ జోనుకు 15, నాలుగవ జోనుకు 7, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 9, ఎనిమిదవ జోనుకు 6, మెయిన్ ఆఫీసు నకు 3, మొత్తము 62 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ అండ్ హార్టికల్చర్ విభాగానికి 2, రెవెన్యూకు 12, ప్రజారోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్‌కు 24, ఇంజినీరింగ్‌కు 11, యుసిడికి 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి.నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం.దామో దర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ అండ్ ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) ఫణిరాం, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇం జినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాపులుప్పాడులో వ్యర్థాల డంపింగ్‌పై కమిషనర్ ఆగ్రహం

విశాఖపట్నం, డిసెంబర్19 ప్రభాతవార్త



కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలను ప్రధాన మార్గం ఇరువైపులా వేయడంపైన, రికార్డులు సరిగా నిర్వహించనందున జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌ను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ వ్యర్థాలు విచ్చలవిడిగా డంపింగ్ చేయకుండా చూడాలని అధికారులకు సూ చించారు. రికార్డులు సరిగా నిర్వహించనందున వాహనాలలో వచ్చిన వ్యర్థాలను లోపలకు తీసు కెళ్లి ఒక క్రమ పద్ధతిలో డంపింగ్ చేయవలసిన బాధ్యత శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేనని, వ్యర్థాలు ప్రధాన మార్గం ఇరువైపులా వేయడంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఛార్జ్ మెమో ఇవ్వాలని అదనప కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావును ఆదేశించారు. ప్రధాన గేట్లకి ఇరు వైపులా ఉన్న వ్యక్తులను వారం రోజుల్లో లోపలికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన మార్గంలో 360 డిగ్రీస్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం వేయింగ్ మిషన్‌ను పరిశీలించి తడి-పొడి వ్యర్థాలు ఎంతెంత పరిమాణంలో వస్తున్నాయని ఆరా తీశారు. తదుపరి జిగ్మా, జిందాల్‌ను సందర్శించారు. జిందాల్ కంపెనీ విద్యుత్‌కు అవసరమ య్యే 1200 టన్నుల వ్యర్థాలకు గాను జివిఎంసి 800 టన్నుల వ్యర్థాలు సప్లై చేస్తుందని మరో 4 టన్నులు వ్యర్థాలను పెంచాలని కమిషనర్‌కు ఫ్యాక్టరీ యాజమాన్యం కోరారు. ప్రస్తుతం 10 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నామని దీనిని ఏపీఎస్పిసిబి గ్రిడ్‌కి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పర్యటనలో అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్.కిషోర్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, ఇతర అధికారులు, జిందాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వాహనాలనే ఉపయోగించండి

విశాఖపట్నం, డిసంబర్19 ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని స్పందన కార్యక్రమంతో పాటూ ఇతర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బస్సులో తమ క్యాంప్ ఆఫీస్‌కు చేరు కున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో భాగంగా వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాను ఉపయోగించాలని, అందుకు నగర పరిధిలో వున్నా ప్రభుత్వ, ప్రైవేట్ యజమన్యులు వారి వారి ఉద్యోగులకు వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాన్ని ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 66 ఏళ్ల వృద్ధుడికి 20 ఏళ్ల జైలు

### -బాలికపై అత్యాచారం కేసులో పోక్సో కోర్టు తీర్పు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వృద్ధుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ.4 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. నగరంలోని హెచ్.బి కొలనీకి చెందిన బాలిక(7) రెండవ తరగతి చదువుతుంది. పాఠశాల ముగిసిన తర్వాత బాలిక వీధిలో ఆడుకొనేది. ఇదిలా ఉండగా అదే ప్రాంతానికి చెందిన సరిక వెంకట రమణ అలియాస్ విజయరాజు అలియాస్ చాక్లెట్ అంకుల్ (66) ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వీధిలో పిల్లలకు చాక్లెట్స్ ఇచ్చి ఇంటికి తీసుకెళ్తుండేవాడు. 2020 మార్చి 23వ తేదీన సరిక వెంకట రమణ ఇంటి బయట ఆడుకొంటున్న బాలికకు చాక్లెట్లు చూపించి ప్రలోభపెట్టి ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక ద్వారా తెలుసుకొన్న తల్లి ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్ట్ చేశారు. పోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సూచనల మేరకు క్రైమ్స్ డీసీపీ నాగన్న పర్యవేక్షణలో దిశా ఏసీపీ సిహెచ్ వివేకానంద కోర్టులో సాక్షులను హాజరుపరిచారు. పోక్సో కోర్టు ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ నిందితుడి నేరాన్ని రుజువు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.400 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కాగా బాధితురాలికి రూ.4 లక్షలు పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రత - గిరిజనులు ఉపాధి : కలెక్టర్

పాడేరు, డిసెంబర్19,ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచటంతో పాటు పర్యాటకులకు కల్మషం లేని ఆహ్లాదకరమైన వాతావరణం అందించటమే లక్ష్యంగా పర్యాటక ప్రాంతాల రహదారులను శుభ్రపరచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం గొందూరు సమీపంలో గల మెట్ట బంగళా వద్ద రోడ్డు పరిసరాలను డివిజనల్ అటవీ శాఖాధికారి వినోద్ కుమార్, పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్ తో కలసి పరిశీలించారు. రహదారి ఇరువైపులా చెత్తను తొలగించే కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా పాడేరు నుండి గరికబంద, అరకు నుండి చిలకలగెడ్డ, పాడేరు నుండి జి.మాడుగుల మధ్య గల ప్రాంతాన్ని క్లీన్ డ్రైవ్ చేపట్టి పైలట్‌గా శుభ్రపరచాలని సూచించారు. ఈ ప్రాంతాలలో ముందుగా 15 రోజులు పరిశీలించి తదుపరి మిగిలిన ప్రాంతాలకు కూడా విస్తంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని డిఎఫ్ఓ ను ఆదేశించారు. అందుకు అవసరమైన 47 మంది నిరుద్యోగ గిరిజనులను గుర్తించి వారికి ఉపాధి కల్పించాలని, ఒక్కొక్కరికి రోజుకు రూ.500లు వేతనం చెల్లించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక డంపర్ బిన్ను ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన డంపర్ బిన్నులను అందించాలని ఎంపిడిఓను ఆదేశించారు. అవసరమైతే డంపర్ బిన్నులు కొనుగోలు చేయాలని, పాడేరు పట్టణంలో ప్రతి దుకాణదారు వారి వారి దుకాణాల ముందు డస్ట్ బిన్నులు ఏర్పాటు చేసుకొని అందులోనే చెత్త వేసుకునే విధంగా చైతన్య పరచాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వీలైనన్ని మొక్కలు పెంచాలని సూచించిన కలెక్టర్ ఒకటి రెండు రోజుల్లో ప్రణాళిక అమలు చేసే విధంగా చర్యలు దీసుకోవాలన్నారు. అటవీ సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించాలని సూచించారు. డిఎఫ్ఓ వినోద్ కుమార్ వారి సిబ్బంది, పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్ పాల్గొన్నారు.


## నేడు ఏపీహెచ్‌బి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం సూచనల మేరకు 20 డిసెంబర్‌న 33/11కెవి పీఎం పాలెం, 33/11కెవి బక్కన్నపాలెం సబ్‌స్టేషన్‌లో 11కెవి బక్కన్నపాలెం, ఏఈపీహెచ్‌బి, హెచ్‌పీసీఎల్ ఫీడర్ మరమ్మత్తు పనులు చేపట్టిన కారణంగా 1,2,3వ బస్టాప్, ఏపీహెచ్‌బి కాలనీ, ఆర్‌హెచ్ కాలనీ, లక్ష్మివానిపాలెం, హెచ్‌పీసీఎల్ లేఅవుట్, ఎఫ్‌సీఐ లేఅవుట్, అశోక్ నగర్, సౌండ్ అండ్ సౌండ్ లేఅవుట్ తులసి నగర్ ప్రాంతాలకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు సరఫరా అంతరాయం కలుగునని ఏఈఈ డి.నరేష్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన పశ్చిమ నియోజకవర్గం క్రికెట్ పోటీలు
### ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో...

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటాలను హిందూస్థాన్ షిప్ యార్డ్ గ్రౌండ్, సింథియా నందు ప్రారంభించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు. ముందుగా ఆయన టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా



రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మొత్తం ప్రతి నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాధ్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, కార్పొరేటర్లు, గుండపు నాగేశ్వరరావు, కొణతాల సుధా, బల్ల లక్ష్మణరావు, వార్డు ఇన్చార్జులు పుర్రె సురేష్, రేవల్ల సత్యనారాయణ, గులిగిందల కృష్ణ గొడ్డి కిరణ్, ముర్రు నానాజీ చుక్కా ప్రసాదరెడ్డి, అప్పలస్వామి నాయుడు, పిలకా రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, సోమాదుల సురేష్, కోరమండల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు కార్యకర్తలు నాయకులు, యువత, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి
### విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రవిరెడ్డి బెహరా భాస్కరరావు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. టేక్ ద ప్లెడ్జ్ ఏ లైఫ్ అనే నినాదంతో భవిష్యత్‌లో అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి సుముఖంగా ఉన్నావారిచే వైఎస్ఆర్‌సిపి బ్లడ్‌డోనేషన్‌క్యాప్.కమ్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమం సోమవారం క్రీడలు పోటీలు, మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులతో జగనన్న పరిపాలన రాష్ట్ర సంక్షేమ అభివృద్ధిపై చర్చా వేదికలు ముందుస్తు జన్మదిన వేడుకలు. బుధవారం కేక్ కటింగ్‌లు రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు మహిళలకు పలు రకాల పోటీలు, పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంపిణీ కావున పైన పేర్కొన్న కార్యక్రమాలే కాకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విభిన్న రీతుల్లో డ్వాక్రా మహిళా కుల ప్రజాసంఘాలు, మేధావులు, అభిమానులు మరీ ముఖ్యంగా లబ్ధిదారులను భాగస్వామ్యం చేస్తూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని విజయవంతం కావాలని కోరుతున్నాము.



ద్రోణంరాజు సత్యనారాయణ 90వ జయంతి సందర్భంగా సిరిపురం జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి (అల్లిపురం, ప్రభాతవార్త)

## 13వ వార్డులో ముగ్గుల పోటీలు
### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక 13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమెన్ స్పూన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిధిగా వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరై ఆటల పోటీలు పరిశీలించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజున బహుమతులు అందించనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, పిళ్లి వీర్రాజు, శ్రీను, పోలారావు, అప్పలనాయుడు, బాబూరావు, వేగం తదితరులు పాల్గొన్నారు.

## జగన్ జన్మదినోత్సవం పండుగలా జరుపుకుందాం
### కార్పొరేటర్ రోహిణిరామన్

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం వారోత్సవాలు పండుగలా జరుపుకుందామని 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ అన్నారు. ఈమేరకు సోమవారం ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న మైదానంలో కార్పొరేటర్ పర్యవేక్షణలో మహిళలకు ఉత్సాహభరితంగా పలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ వైఎస్సార్ పార్టీ అని, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అండగా నిలుస్తున్న జగనన్న అందరికీ ఆదర్శమన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజున బహుమతులు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బరాజు, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, విశాఖ యూత్ జనరల్ సెక్రటరీ బొక్కా శేఖర్, నగరాల డైరెక్టర్ మీనాక్షి, బాలరాజు, రౌలాలి శ్రీను కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 90వ జయంతి సందర్భంగా సిరిపురం ద్రోణంరాజు సర్కిల్ వద్ద ఉన్న సత్యనారాయణ విగ్రహానికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో కాకుండా ప్రజాసేవకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన ఘన చరిత్ర కలిగిన కుటుంబం ద్రోణంరాజు దని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, పాత్రుడు, రమేష్, రవి, సురేష్, కాళిదాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వాడ్రపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం
### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మునగపాక మండలం వాడ్రపల్లి సచివాలయం వాడ్రపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) ఎలమంచిలి నియోజకవర్గం అబ్జార్వర్ రొ ంగలి జగన్నాథం నిర్వహించడం జరిగింది. జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధిగురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పధకాలు అందలేదా అని అడిగి



తెలుసుకున్నారు. కొంతమంది గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం తక్షణమే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం వాడ్రాపల్లి గ్రామంలో కడు పేదరికంలో వుండి వికాలాంగులైన ముగ్గురికి ట్రై సైకిల్ కొనుక్కోవడానికి ఎమ్మెల్యేని ఆర్థికసహాయం కోరగా మల్ల పార్వతికి 5వేలు, కోయిలాడ దశావతారంకి 5వేలు విల్లూరి మణికంఠకి 5వేలు మొత్తం 15 వేల రూపాయలు ఎమ్మెల్యే, యు.సుకుమార్ చేతుల మీదుగా ఆయన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం చేశారు. ఈనెల 21వ తేదీన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. ఈ



కార్యక్రమం అనంతరం సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు ఏర్పాటుచేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలుచేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్ యువ నాయకుడు తేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మండలాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు పరిధిలోగల సింహిగిరి కాలనీ కొండవాల ప్రాంతంలో సోమవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 250 మందికి ఈసీజీ, బీపి, షుగర్ పరీక్షలు జరిపి ఉచితంగా రోగికి మందులు అందజేశారు. అదేవిధంగా 90 మందికి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్యులు డాక్టర్ ఎస్. కుసుమ, డాక్టర్ చిన్ని కృష్ణ, వార్డు అధ్యక్షులు నీలపు రామ్మోహన్‌రెడ్డి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, ఈశ్వరరావు, అప్పలరాజు, ఆర్.పి. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ప్రాంగణంలో కె కె రాజు నేతృత్వంలో సోమవారం వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు



నిర్వహిస్తున్న కోకో, త్రో బాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సంబంధించిన టాస్‌ను వేసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఆయన జన్మదిన వేడుకలు పలుసేవా కార్యక్రమాలు చేపడుతూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు క్రీడాలను ప్రోత్సహించే విధంగా వాటితో పలు క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, కార్పొరేటర్లు సాడి పద్మ, ఉషశ్రీ, ఆళ్ల లీలావతి, కె వి యన్ శశికళ, యాత్ర కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రత్నం, వరలక్ష్మి, దమయంతి అమ్మాజీ సీనియర్ మహిళలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చియ్యపేట, పూడిమడక కబడ్డీ టీమ్‌లను పరిచయం చేసిన శంకరరావు

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన మ్రదినం సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) ఆధ్వర్యంలో



బుచియ్యపేట, పూడిమడక కబడ్డీ పోటీని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు డి.శంకరరావు, అచ్చుతాపురం సర్పంచ్ విమల వెంకునాయుడు, చోడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీను, సర్పంచ్ రాము పాల్గొని క్రీడలను ప్రారంభించారు.

## శాసనసభ సినిమాను చిత్రాలయ మాల్ థియేటర్లో వీక్షించిన
### ఎస్‌వికె సినిమా నిర్మాత, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ -నిర్మాత షణ్ముగం సప్పాని

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



చిత్రాలయం మాల్‌లో శాసనసభ నూతన సినిమాను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆ సినిమా నిర్మాత షణ్ముగం అభిమానులతో కలిసి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఒకమంచి సినిమాను రూపొం దించారని నటీనటులు కూడా చాలా అద్భుతంగా నటించాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలలో మార్పు వచ్చి రాజకీయ చైతన్యం కలిగి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవకే పనిచేసే నాయకులకు అవకాశాలు కలిపంచడం ద్వారా నటి సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చూడదగ్గ సినిమా అని నటీనటులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆసుపత్రిలకు దీటుగా విమ్స్ ఆసుపత్రి
### - రెండు మూడు నెలల్లో రూ. 250 కోట్లతో విమ్స్ అభివృద్ధి పనులు ప్రారంభం
### - 1000 యూనిట్లు సామర్ధ్యంతో రూ. 1.5 కోట్లతో విమ్స్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభం
### : రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు

ఆరిలోవ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా విశాఖ విమ్స్ ఆసుప్రతి అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు అన్నారు. ఈమేరకు సోమవారం ఉదయం విమ్స్‌లో రూ. 1.5 కోట్లతో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లికార్జునతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో వైద్యంతో పాటు, ఇతర మౌలిక సౌకర్యలలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కావల్సిన నిధులను సమకూర్చునున్నామన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ఆసుపత్రులకు వందల కోట్లు రూపాయులను కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కెజిహెచ్ అభివృద్ధికి సుమారు 600 కోట్లతో నాడు-నేడు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.



తిరుపతి సిమ్స్ తరహాలో విశాఖలో విమ్స్ ఆసుప్రతి అభివృద్ధి చేయనున్నామన్నారు. రెండు మూడు నెలల్లో 250 కోట్లతో విమ్స్‌లో నూతన భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. విమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విమ్స్‌లో న్యూరో సర్జరీ, కార్డియాలజీ విభాగాలను సూపర్ స్పెషాలటీల విభాగాలుగా అభివృద్ధి చేయనున్నామన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్నందున ట్రోమా కేర్ సెంటర్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గత ఏడాదికాలం నుంచి విమ్స్ ఆసుపత్రిలో అత్యధిక శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని, సర్జరీలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు బ్లడ్ స్టోరేజ్ మాత్రమే కలిగి ఉన్న విమ్స్ కేధ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి విమ్స్ ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైదలీ, ఆర్.ఎం.ఓ డాక్టర్ హారికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డులో మౌలికసదుపాయలను పరిశీలించిన దామా



అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జ్ అయిన దామా సుబ్బారావు వార్డు పర్యటనలో భాగంగా రాజీవ్ నగర్ శివాలయం దగ్గర రోడ్లు కాలువలను పరిశీలించి వాటి మరమ్మత్తుల గురించి కాలనీ పెద్దలతో చర్చించి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగొండి శ్రీను, కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ప్రగతిలో ఘనమైన పాత్ర క్రీడాకారులది
### స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్స్ సలహాదారు గాదె శ్రీధర్‌రెడ్డి

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



సమాజ పురోగతిలో క్రీడాకారుల పాత్ర గణనీయమైనదని ఏపీ ప్రభుత్వ సలహాదారు స్కిల్ డ్రైనింగ్ అండ్ జాబ్స్ ఏపీ గాదె శ్రీదర్‌రెడ్డి పేర్కొన్నారు. పొట్ట మన్మధరావు మెమోరియల్ సొసైటీ శివాజీపాలెం విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆంధ్రా యునివర్సిటీ బాస్కెట్‌బాల్ మైదానంలో ఈనెల 15న ప్రారంభమైన ఛాంపియన్‌షిప్ పోటీలు పురుషులు మహిళలు 2022 ముగింపు ఉత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఈ జిల్లా స్థాయి ఆహ్వాన బాస్కెట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలు పురుషులు మహిళలు 2020 ముగింపు కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురుగతికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దడం అంటే అత్యున్నతమైన సమాజ మూల స్తంభాలను అందించడమే అవుతుందన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సహానికి ఇతోధికంగా కృషి చేస్తుందని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో బాస్కెట్‌బాల్ పురోగతిలో ఎందరో క్రీడాకారులు వృద్ధిలోకి వచ్చారని ఉపాధి ఉద్యోగ అవకాశాలను ఎక్కువగా పొందినవారు ఎక్కడే ఉన్నారని తెలియడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఏపీ ప్రభుత్వం తరపున విజయ్‌సాయిరెడ్డి నాయకత్వంలో బాస్కెట్బాల్ క్రీడకు మరింత ప్రోత్సహం లభించగలదన్నారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం అవసరమైన బాస్కెట్బాల్ క్రీడాకారులను అందించేందుకు సిద్ధంగా వున్నానని అన్నారు. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వగలని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ధీటుగా వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచిన ఎందరో క్రీడాకారాలు విశాఖపట్నం నుంచి వెళ్లిన వారిని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికీ అటు పురుషులలోనూ ఇటు మహిళలా క్రీడాకారులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన వారు సంఖ్య ఎక్కువ గా ఉండటం అభినందనీయమన్నారు. గాది శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో బాస్కెట్బల్ క్రీడతో పాటు మిగిలిన క్రీడలకు కూడా మరింత ప్రోత్సాహం లభించగలరని ఆయన అభిలాసించారు. ఎప్పటికి ప్రభుత్వం సాంస్కృతిక క్రీడా రంగాలలో ఇతోధికమైన ప్రోత్సహాన్ని ఇస్తున్న విషయాన్ని గుర్తుచేసిన గంట్ల శ్రీనుబాబు భవిష్యత్తులో బాస్కెట్బల్ క్రీడాకారులకు మరింత మరిన్ని ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. పుట్ట మన్మధరావు మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ జిల్లాస్థాయి ఆహ్వాన బాస్కెట్‌బాల్ ఛాంపియన్ పోటీలు పురుషులు మహిళలు 2022వ సంవత్సరపు ప్రధాన నిర్వాహకులు ముఖ్య శిక్షకులు అయిన అన్నెపు రామచందర్ మాట్లాడుతూ తాను బాస్కెట్బల్ శిక్షకునిగా ఎవరి దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా ఫీజు తీసుకోనని వెల్లడించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రలలోనూ ఎందరో క్రీడాకారులు సెలెక్ట్ అయి బాస్కెట్‌బాల్‌లో తమ ప్రతిభను చాటుకోవడం చూసి ఆనందించడంలోనే తాను సంతృప్తి పొందుతున్నట్టుగా తెలిపారు. ఎందరో బాస్కెట్బల్ క్రీడాకారులను తయారు చేయడంలో తనకు సహకరించిన ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంచాలకులు డా.విజయమోహన్ అలాగే రిటైర్డ్ అదనపు ఎస్పీ జిల్లా బాస్కెట్బల్ అసోసియేషన్ చైర్మన్ టిఆర్ఎస్ ప్రసాద్ అధ్యక్షులు సునీల్ మహంతి తనకు గురుదేవులుగా బాస్కెట్బల్ క్రీడలో నడిపించిన బొజ్జ రామయ్య, విబిడిఏ కార్యదర్శి భూషనం తన క్రీడా ప్రతిభను పదిమందికి ఉపయోగపడేలా ప్రొత్సహి స్తుండడంతోనే తాను ఇంతమంది విద్యార్థులను బాస్కెట్బల్ వైపు మక్కువతో వచ్చి తర్ఫీదును పొంది సుశిక్షితులై ప్రతిభావంతులై ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొంది జీవితంలో స్థిరపడడానికి కారణమైందని అన్నారు. ఇదే కార్యక్రమంలో విశాఖ బాస్కెట్బల్ జిల్లా అసోసియేషన్ సలహాదారులగా వ్యవహరించిన సీనియర్ బాస్కెట్బల్ క్రీడాకారాలు బాస్కెట్బల్ పూర్వ కార్యదర్శి ఆంధ్ర రీజియన్ అయిన బొజ్జా రామయ్య నిర్వహకులు తరుపున శ్రీధర్‌రెడ్డి గంట్ల శ్రీనుబాబు భూషణం ప్రమోద ఇత్యాదులు గజమాల పూల కిరీటం బంగారపు ఉంగరము దృశ్శాలువాతో సత్కరించారు. పుట్ట మన్మధరావు మెమోరియల్ సొసైటి శివాజీ పాలెం విశాఖ ఆధ్వర్యంలో సిల్వలర్ జూబ్లీ బాస్కెట్బల్ గ్రౌండ్ ఏయూలో ప్రాంగణంలో ఈనెల 15వ తేదీన ప్రారంభమై 18వ తేదీ రాత్రి వరకూ అత్యంత వేడుకగా జరిగిన జిల్లాస్థాయి ఆహ్వాన బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు పురుషులు మహిళలు 22 వేడుకలకు నిర్వాహక కమిటీ సభ్యులుగా వ్యవహరించిన ఎం.రాంప్రసాద్ బి.భవాని సహాయకులుగా కార్తీక్ సిద్ధార్థ గీతేష్ తదితరులు టోర్నమెంట్ నిర్వహణలో మమేకమయ్యారు. సీనియర్ పాత్రికేయులు ప్రముఖ వ్యాఖ్యాత ఆకాశవాణి విశాఖ కేంద్రం క్యాజువల్ అనౌన్సర్ బిఎస్‌చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విజేతలైన బృందాలకు సుమారు ఆరు అడుగుల ఎత్తులో ఉండే ట్రోఫీలను అందజేసి బాస్కెట్‌బాల్ క్రీడాకారులను సంభ్రమాశ్చర్యాల్లో ముంచేత్తారు. అన్నపు రామచందర్ వందన సమర్పనతో కార్యక్రమం ముగిసింది.


### స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 21-12-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312, 8500297996

## మొక్కలను నాటుదాం... పర్యావరణాన్ని రక్షిద్దాం



చింతపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

మొక్కల్ని నాటండి పర్యావరణాన్ని రక్షించండి ఇప్పుడు మొక్కలు నాటితే అవి మనకు పర్యావరణంతో పాటు స్వచ్ఛమైన గాలిని కూడా ఇస్తాయని కంజూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు దూనబోయిన రమణ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏపీ ఆర్ కళాశాలలో, చిన్న గెడ్డ ఎంపీ యుపి పాఠశాలలో ఉచిత మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో రోజురోజుకీ అడవులో ఉన్న వృక్షాలను నరికి వేయడం వలన వర్షాలు కురవడం లేదన్నారు. మొక్కలను పెంచడం వల్ల మనకు ఆక్సిజన్ లభిస్తుందని తెలిపారు. కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలను ఇంట్లో చాలామంది పెట్టుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి మొక్క అయినా ఏ చెట్టు అయినా పెంచగలిగితే ఇష్టం ఏర్పడుతుందన్నారు. అందువలన ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కంజ్యూమర్ రైట్స్ ఆర్గనైజింగ్ జాతీయ అధ్యక్షులు జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ, కార్యదర్శి, వికాస్ పాండే ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస్ నాయుడు సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చూడంగా సీతారామరాజు జిల్లా కార్యదర్శి శేఖర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిరి గూడెం కొత్త వీధి మండల అధ్యక్షులు గుత్తుల లావరాజు మండల అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాలు



పీఎం పాలెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఏటా డిసెంబర్‌లో నిర్వహించే ఇంధన పొదుపు వారోత్సవాలు కార్యక్రమం ఇపిడిసిఎల్ జోన్-3 మధురవాడ జోన్‌లో డిఇ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంధన పొదుపుపై భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, అన్ని కార్యాలయాల్లో ఇంధన పొదుపు, ఇంధన పరిరక్షణ వాటి చిట్కాలపై అవగాహన కల్పించామని, విద్యుత్ కార్యాలయంలో ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో ఇంధన పొదుపు అవగాహన పోస్టర్ అతికించాలని తద్వారా వినియోగదారునికి అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ఏడిఇ, సెక్షన్ ఏఇ పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : ఐటీడీఏ పీఓ సూరజ్ గనోరే



రంపచోడవరం, డిసెంబరు 19 ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు, వ్యక్తిగత సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యల దరఖాస్తులు సంబంధిత అధికారులు పంపడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లాజాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతానికి సంబంధించిన సమస్యల దరఖాస్తులను కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యల దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. సుమారు 55 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ వారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన దరఖాస్తులు, ఉద్యోగాలు అవకాశాలు కొరకు, వ్యక్తిగతానికి సంబంధించిన సమస్యల దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, డిఎల్‌పిఓ జాన్ విల్సన్ ఏడిఎం అండ్ హెచ్‌వో డా.అనూష. డా.సతీష్. పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు డా.గోపిక, పీహెచ్ఓ, కె.చిట్టిబాబు, సిడిపిఓ, సంధ్యారాణి, డిపిఎం అపర్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, సాయిసతీష్, దుర్గాప్రసాద్, అల్లాడి వెంకటేశ్వరరావు, రంగనాథ్, నరసింహారావు, రాజేంద్ర బాబు, ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి రాంబాబు, ఎడిఎ, సావిత్రి, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ బి.కిషోర్, ఏజెన్సీ డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఎంవివి రమణ, డివిజనల్ సివిల్ సప్లై అధికారి, సి.శ్రీహరి. డిప్యూటీ తహశీల్దార్, తాతారావు, రవీంద్ర బాబు, చైతన్య బాబు, విశ్వనాథం,సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఎం.సావిత్రి, లీగల్ సెల్ న్యాయవాది ఎవి సత్యనారాయణ పాల్గొన్నారు.

## జ్యోతుల నవీన్ పాదయాత్రకు మద్దతుగా శీతంశెట్టి వెంకటేశ్వరరావు



దేవీపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

దేవీపట్నం డిసెంబర్ జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో కాకినాడ అరకు పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్రకు మద్దతుగా రంపచోడవరం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు మద్దతు తెలియజేశారు. పాదయాత్రలో పాల్గొన్న శీతంశెట్టి పలువురు పార్టీ పెద్దలను కలిసారు. రాబోయే రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా మళ్ళీ నువ్వే రావాలి అనే నినాదంతో ముందుకు కదలాలని యువతకు పిలుపునిచ్చారు. పాదయాత్రలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ దగా పాలన కొనసాగుతుందని వెంటనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని రాబోయే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి యువ నాయకులు శీతంశెట్టి సీతారామ వెంకట రత్తి రెడ్డి మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, రాచ శ్రీనివాస్ రెడ్డి జ్యోతుల నవీన్‌కి పూలమాలలు వేసి తమ మద్దతును తెలియజేశారు.

## గంజాయి సాగు, నాటు సారా విక్రయాలకు దూరంగా ఉండాలి : సిఐ



హుకుంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఆదివాసులు గంజాయి సాగు, సారా తయారీ విక్రయాలకు దూరంగా ఉండాలని పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధకార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తీగలవలస పంచాయితీ పాములాయి గ్రామంలో ఆయన స్థానిక పోలీసులతో ఆకస్మికంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో గంజాయి సాగు, నాటు సారా విక్రయాలకు దూరంగా ఉండాలంటూ గిరిజనుకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతు గంజాయి సాగు, సారా తయారీ విక్రయాల వలన గిరిజన యువత బంగారు భవిష్యత్ కోల్పోయి చెడు వ్యసనాలకు దగ్గరవుతున్నారని వీటి ద్వారా కుటుంబాలు రోడ్డున పడుతున్నారని అన్నారు. ఈ విషయం గిరిజనులు దృష్టిలో పెట్టుకుని నాటు సారా తయారీ, గంజాయి ప్రతీ ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామల్లో ఎక్కడైన గంజాయి సారా విక్రయాలు చేస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జర్రెల పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలి: టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్



గూడెంకొత్తవీధి డిసెంబర్ 19 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో జర్రెల ఆశ్రమ పాఠశాలకు నాడు నేడు మంజూరైన పాఠశాల భవనం పూర్తిగా కాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుచున్నారని, అలాగే జర్రెల ఆశ్రమ పాఠశాలలో ప్రహరి గోడ సైతం ఇప్పటికి నిర్మాణానికి నోచుకోలేదని విద్యార్థులు వసతిగృహాలు శిథిలా వ్యవస్థకు చేరుకొని విద్యార్థులు నివసించడానికి కూడా ఇబ్బందిగా ఉంటుందని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని గూడెంకొత్తవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు డిమాండ్ చేశారు. మాజీ టిడిపి జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, గూడెంకొత్తవీధి మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు చెక్క నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు బూడిద సోమలింగం పాల్గొన్నారు.

## ఎస్తాలులో స్కూల్ భవనానికి భూమిపూజ



జి.మాడుగుల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ ఎస్తాలు గ్రామంలో స్థానిక సర్పంచ్ కె.సుబ్బలక్ష్మి వైసీపీ సీనియర్ నాయకులు(సూపర్ సర్పంచ్) కె.సత్యనారాయణ స్థానిక ఎంపీటీసీ జి.సన్యాసి దొర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన బడి నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక సార్ధతో ఎస్తాలు గ్రామంలో రూ.38 లక్షలతో నిర్మించనున్న స్కూల్ భవనాన్ని భూమిపూజ చేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ మన బడి నాడు నేడు కార్యక్రమం ఇది వరకు ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా ముఖ్యమంత్రి కొండ కొనాల్లో ఉన్న మారుమూల గిరిజన గ్రామాల్లో ఉన్న పాఠశాలలను గుర్తించి అన్ని పాఠశాలలు రూపురేకలు మార్చి పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలని మన బడి నాడు నేడు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. హెచ్ఎం చందన పాత్రుడు ఉప సర్పంచ్ జి.గణపతి ఎస్.నీలకంఠం గ్రామ పెద్ద వి.బాలన్న ఇంజనీర్ అసిస్టెంట్ ఉమారాణి వెల్ఫర్ శివపడాల్ వాలంటీర్ నాయుడు గ్రామస్తుల పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్రీడా సంబరాలు ప్రారంభం





అడ్డతీగల, డిసెంబరు19, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు క్రీడా పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండల కేంద్రంలో గల స్థానిక అనంత చక్రరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ క్రీడా పోటీలు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఆమె కొబ్బరికాయ కొట్టి క్రీడా పోటీలు లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న సరే ఏ విధమైన ప్రచార ఆర్భాటం లేకుండా పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గ పరిశీలకులు కర్రీ పాపారాయుడు మాట్లాడుతూ రంపచోడవరం నియోజవర్గంలో ప్రజలు రెండుసార్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించారని అదేవిధంగా ముందుకు కొనసాగాలని సూచించారు. నియోజవర్గ పరిశీలకులు కర్రీ పాపారాయుడు, అడ్డతీగల పంచాయితీ ప్రెసిడెంట్ పప్పుల చిట్టెమ్మ, వైస్ ప్రెసిడెంట్ ముప్పన శెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నక్కా మోహన్, అడ్డతీగల ఎంపిటీసీలు వడ్లమూరి రత్నం, నక్కా ఈశ్వరి, తిమ్మాపురం ఎంపిటిసి కరణం వెంకటరమణ, వార్డు మెబర్లు కొడుతూరి కాసులమ్మ, మిర్తివాడ రాజబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గంగవరం మండలం ఇన్‌చార్జ్ సిహెచ్.రఘు నాథ్, కోటి, జనుమహంతి శ్రీను, నిమ్మల శ్రీను, అడపా పెదకాపు, దాకమూరి శ్రీను, భూముల ప్రసాద్, సతీష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించండి : కలెక్టర్



పాడేరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త

ఓటర్ల నమోదు, తొలగింపులు, చేర్పులు మార్పులకు సంబంధించి ఫారం 7,8,9 పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎఇఆర్ఓ (తహశీల్దార్లు)లను, సబ్ కలెక్టర్లను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 22వ తేదీ తుది గడువుగా నిర్దేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి తహశీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 5న ఓటర్ల జాబితా తుది ప్రచురణ ఉన్నందున పెండింగ్ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రతి క్లెయిమ్‌తో పాటు సంబంధిత 7,8,9 ఫారం తప్పనిసరిగా ఉండాలని, అదేవిధంగా సంబంధిత విచారణ నివేదిక జతపరచి భౌతికంగా కార్యాలయంలో ఫైల్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విచారణ నివేదికపై సంబంధిత బిఎల్ఓతో పాటు తహశీల్దార్ సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ఓటర్ల జాబితాకు సబంధించిన పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. బిఎల్ఓలు సహకరించనట్లు దృష్టికి వస్తే నిభందనల ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ పాడేరు జిల్లా సందర్శించే అవకాసమున్నందున బిఎల్ఓలు, తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజినీరింగ్ సహాయకులు సహకరించటం లేదని దుంబ్రిగుడ తహశీల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ, తహశీల్దార్లు సహాయ ఎన్నికల అధికారులైనందున వారికి సహకరించాల్సిందేనని, లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. ఇంకా ఎక్కడైనా విఆర్ఎలు ఎన్నికల విధులలో ఉంటె వారిని మార్చి ప్రత్యామ్నాయంగా వేరే వారిని నియమించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు సిద్ధంగా ఉంచాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వెనుకబడి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, మండలాల నుండి తహశీల్దార్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీల బ్రతుకులు ఛిద్రమౌతాయి : ఆదివాసీ జెఏసి



ముంచంగిపుట్టు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

గిరిజన జాబితాలో బోయవాల్మీకి, బెంతి ఒరియాలను చేర్చితే ఆదివాసీల బ్రతులు ఛిద్రమవుతాయని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో మండలంలో గ్రామగ్రామాన ఆదివాసీ హక్కుల పరిరక్షణయాత్ర చేస్తూ, బోయవాల్మికి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి మాజీ ఐఏఎస్ అధికారి అయినా శామ్యూల్ ఆనంద్‌ను ఏక సభ్య కమీషన్ వేస్తూ జిఓ నెం.52ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆ జిఓని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైనా పాడేరులో ఆదివాసీ గర్జన పేరుతో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని, ఆ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ జెఏసి నేతలు పిలుపునిచ్చారు. బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కల్పొద్దని, జిఓ నెం52ను, శామ్యూల్ ఆనంద్ కమీషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జెఏసి కన్వీనర్ బి.బాబురావు, గిరిజన ఉద్యోగుల సంఘం అసోస్యోట్ అధ్యక్షులు ముఖి రామక్రిష్ణ, అధ్యక్షులు రెయ్యవ రామక్రిష్ణరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు సీసా క్రిష్ణరావు, సొలగం మాలయ్య, నాయకులు రాజుపడాల్, సురేష్ కుమార్, రామలింగం, నాగేశ్వర్రావు, కేశవరావు, భగత్ రామ్, కామేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిరసాని కిషోర్, రవీంద్ర, అనిల్, కామరాజు, సూరిబాబు, వెంకట్రావు, ఉదయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన జగనన్న జన్మదిన వేడుకలు



మాడుగుల డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం నుంచి మాడుగుల నియోజకవర్గంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వ్యాస రచన, ఆటల పోటీలను నిర్వహించారు. జగనన్న విద్య కానుక, అమ్మ ఒడి పథకాల ద్వారా విద్య విధానంలో వచ్చిన మార్పులపై మాడుగుల మండలం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొంది విజేతలకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం సాయంత్రం కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. వారిలో మాడుగుల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి విద్యార్థిని వి.రోస్ మేరీకి మొదటి బహుమతి, ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి డి వరహాలు నాయుడుకి రెండవ బహుమతి, కేజీబీవీ పాఠశాలకు చెందిన ఏ.త్రివేణికి మూడవ బహుమతి గెలుచుకున్నారు. వీరికి ఉపముఖ్యమంత్రి బహుమతులను ప్రధానం చేశారు. ఎంపీపీవీ రామ ధర్మజ, జడ్పిటిసి కే రమణమ్మ,మండల ఉపాధ్యక్షులు టీవీ రాజారాం కొత్తపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, జేడీపేట సర్పంచ్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాబురావు




కోటవురట్ల,డిసెంబర్19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గెడ్డమూరి గోపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. అనంతరం వైస్ ఎంపిపి దత్తుడు సీతబాబుతో కలిసి కాసేపు ఎమ్మెల్యే షటిల్ అడారు. ఈనెల 21న సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

## ప్రజల ఆరోగ్యాలను కాపాడండి

### అధికారులకు చింతకాయల పద్మ వినతి



నర్సీపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వ్యర్థాలతో చుట్టుపక్కల ప్రజల రోగాల బారిన పడుతున్నారని మున్సిపాలిటీ కౌన్సిలర్ మాజీ మంత్రి అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా ఆమె సోమవారం స్థానికులు ఆసుపత్రి నుంచి వస్తున్న వ్యర్థాలు, దానివల్ల పడుతున్న ఇబ్బందులను పద్మావతి దృష్టికి తీసుకు వచ్చారు. ఆమె మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్, పోస్టుమార్టమ్ నుంచి వచ్చే వ్యర్థాలన్నీ బయటకు వచ్చి 27వ వార్డులోని వీధుల్లోకి వస్తున్నాయన్నారు. చుట్టూ ఉన్న గోడ బలహీనంగా ఉండటం వల్ల ఈ దుస్థితి వస్తోందన్నారు. దీనిపై ఇప్పటికే ఆసుపత్రి సూపరిండెంట్‌కు నాలుగుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజి నిర్మాణానికి సంబంధించి మున్సిపాలిటీలో 20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు హామీ ఇచ్చిన ఇంత వరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. దీనివల్ల ఈ వ్యర్థాలు అన్ని బయటకు వచ్చి వార్డులోని ప్రజలంతా నిత్యం రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ సైతం సెప్టిక్ ట్యాంకులను సకాలంలో క్లీనింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించండి : బూడి



మాడుగుల డిసెంబర్ 19 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం మాడుగులైన రూ.50 లక్షలతో నిర్మాణాలు ప్రారంభించిన మాడుగుల రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహ పనులను పరిశీలించిన చేస్తూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే రూ.10 కోట్లలతో మాడుగులతో పాటు మండలంలోని ఇంటింటి కొళాయి పనులు సిమెంట్ రోడ్డు నిర్మాణాలు వంటివి చేపడుతున్నామని వాటిని కూడా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనులపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా మాడుగుల పంచాయితీలో పూర్తిస్థాయిలో పరిశుధ్యాన్ని మెరుగు పరిచే విధంగా పంచాయితీ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో మూడు రోజులు పాటు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నందున ఈనెల 20న ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటాలని చెప్పారు. 21న నియోజవర్గ స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అని చెప్పారు.

## గరుడవాహనంపై గోవిందుడు



నక్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లిమండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా నాలుగవ రోజు మార్గశిర బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇత్తడి గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి సేవ నిర్వహించారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం గరుడాద్రి పర్వతంపై కొలువైయున్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్కు ఆలయ అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకాలు బాల భోగరాజు భోగి నివేదనలు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి ఉపాలయాలలోనూ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలాచార్యులు నల్లాన్ చక్రవర్తులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఇత్తడి గరుడ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవా కార్యక్రమం నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో నీరాజన మంత్రపుష్పాలు తిరుప్పావైలోని ఆళిమళై కన్నా పాశురంతో ప్రత్యేకంగా నీరాజనాలు సమర్పించి భక్తులందరికి తీర్థ గోష్ఠి ప్రసాద్ వినియోగం నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది నవీన్ మహేష్ విజిలెన్స్‌కి చెందిన ఓఎం సురేష్ నక్కపల్లికి చెందిన నన్ను సుభాష్ మామిడి తాతాజీ గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు రాణించాలి.. హాకీ పోటీలు ప్రారంభం



నక్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

హాకీ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేటట్లు కృషి చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బాలుర హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ సారథ్యంలో నియోజకవర్గస్థాయి హాకీ పోటీలను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ పోటీలను నానాజీతోపాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, స్కూల్ చైర్మన్ కర్రి పద్మలు ప్రారంభించారు. ఈ మేరకు నానాజీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక విద్యే కాదు క్రీడా రంగానికి కూడా అధిక ప్రాధాన్యతను కల్పించారని, అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించేందుకు ఈ పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల పోటీలు నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహించాలంటే ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. హాకీ ప్రధాన కార్యదర్శి కొల్లాటి తాతాజీ, అల్లాడ కొండబాబు, కొలనాటి నానాజీ ఉన్నారు.

## అనిత పరామర్శ



నక్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ఎంపీటీసీ సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ మామిడి అప్పారావు కుటుంబాన్ని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు. ఉపమాక శివారు అయ్యన్నపాలెంలో ఉన్న వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మత్స్యకార నాయకులు గోసల చినదాతారావు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాబురావు



కోటవురట్ల,డిసెంబర్19, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కోటవురట్ల రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తులు, మిల్లర్లు చేతిలో రైతన్నలు మోసపోకుండా, ప్రభుత్వం మద్దతు ధర ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. మండోస్ తుఫాన్ కారణంగా వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అధికారులకు సూచించారు. వైస్ ఎంపిపి దత్తుడు బాబు, తహశీల్దారు జానకి, ఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విజయవంతంగా డా.వైస్సార్ యుహెచ్.ఎస్. ఇంటర్-యూనివర్శిటీ తైక్వాండో ఉమెన్స్ టీమ్ ఎంపిక



భీమునిపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని సంగివలసలోని అనిల్ నీరుకొండ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆవరణలో డాక్టర్ వైఎస్సార్ యు.హెచ్.ఎస్.ఇంటర్-యూనివర్శిటీ తైక్వాండో ఉమెన్స్ టీమ్ ఎంపిక విజయవంతంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్, తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.ఆనందరావు ఎంపిక కమిటీ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. అండర్ 57 కేజీల విభాగంలో ఎల్.భువనేశ్వరి (డెంటల్ విద్యార్థిని), అండర్ 63 కేజీల విభాగంలో ఆర్ ప్రసూన (మెడిసిన్ విద్యార్థిని)లు మెరుగైన ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. అమృత సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీ ఆవరణలో 2023 జనవరి తేదీ 9 నుండి 12 వరకు జరుగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు వీరు హాజరు కానున్నారు. విజేతలను సంస్థ జనరల్ సెక్రటరీ డి.జె భరత్ రెడ్డి, సి.ఇ.ఓ నిరంజన్, అన్నిట్స్ డెంటల్ కాలేజీ ప్రిన్సిపల్ డా.వంశీకృష్ణారెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాధా మాందా త్రిపాఠి మెడికల్, కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి, డెంటల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.అనిల్‌లు అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఏవోలు జేవిడి నాయుడు, శివప్రసాద్‌తో పాటు ఫిజికల్ డైరెక్టర్ గున్నాజి తైక్వాండో కోచులు వినీష్ హేమంత్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


## సచివాలయం భవనం ప్రారంభం



భీమునిపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థులు టాలెంట్ బయటకితీసే క్రీడా పోటీలు విద్యాపరమైన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ క్యాడర్‌కు మాజీమంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మారదర్శక చేశారు. సోమవారం జీవీఎంసీలో స్మార్ట్ సిటీ కార్యక్రమంగా ప్రాథమిక పాఠశాల నిర్మాణ కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు. భీమిలి జీవీఎంసీ పరిధిలో ఆరు పాఠశాలలకు 8 కోట్ల 50 లక్షలతో ఆధునికరణకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడా పరంగా, విద్యా పరంగా, ఇతర రంగాల్లో గుర్తించాలని అన్నారు. పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించాలన్నారు. మనకి కావాల్సిన ఆర్థిక సహాయం నేను అందిస్తానని అన్నారు. నూతన భవనం ఏడు నెలల పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పనులు పూర్తయ్యే వరకు పాఠశాలను షిఫ్టీ సిస్టంలో54 నడపాలని అన్నారు. మూడో వార్డ్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మూడవ ఇన్‌చార్జ్ మైలపల్లి షణ్ముఖరావు, రెండవ వార్డు ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి, వంశీ రెడ్డి, స్థానిక జీవీఎంసి జోనల్ కమిషనర్ వెంకటరమణ, హెచ్.ఎం.సంతోష్, పాల్గొన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపకుడు కె.ఎస్. ఆర్.కృష్ణారావు చెన్నై వారు ఇచ్చిన భీమిలిలో దక్షిణ భారత సభ కార్యాలయం కొరకు వినతిపత్రం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అందజేశారు.

## ఇంటెన్‌షిప్ వాలంటీర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం



అరకులోయ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలిలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఇంటెన్‌షిప్ వాలంటీర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ ఎన్‌వైకె ద్వారా దేశ సేవలో భాగస్వాము లయ్యే అవకాశం రావడం చాలా అదృష్టం అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయ లక్ష్మి ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## రైతు సమస్యలపై కలసికట్టుగా పోరాడుదాం

### అఖిలపక్షం సమావేశంలో మాజీ మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నంలోని రాయల్ రిసార్ట్స్ నందు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎం, నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 21న జరగవలసిన రైతు నిరసన ర్యాలీని, 23న ప్రపం చ రైతు దినోత్సవం రోజున కార్యక్రమం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కావున ప్రతి ఒక్కరు కూడా పార్టీలకతీతంగా రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్క రైతు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జనసేన తరఫున రాజన్న వీర సూర్యచంద్ర, బిజెపి తరఫున కాళ్ళ సుబ్బారావు, సిపిఐ సిపిఎం బాలినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. వీరందరూ కూడా కలిసికట్టుగా రేపు 23న రైతులకు జరుగుతున్న అన్యాయంపై వైసీపీ ప్రభుత్వం రైతులు చేస్తున్న అన్యాయంపై పోరాడాలని తీర్మానం చేశారు. ఇప్పటికైనా రైతుల ఆదుకోవాలని వాళ్ళకి ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం కాంపౌండ్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ చేసి ఆర్డిఓ ఆఫీస్ దగ్గర ధర్నా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## సేవకుల కుటుంబాల ఐక్యక్రిస్మస్



భీమునిపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

భీమిలి పాస్టర్స్ ఫెలోషిప్ (బిపిఎఫ్ఎస్) ఆధ్వర్యంలో సేవకుల కుటుంబాలు ఐక్యక్రిస్మస్ సోమవారం సంగివలసలో ఓ రెసి డెన్సీలో ఘనంగా జరిగింది. ఫెలోషిప్ అధ్యక్షులు డా. రెవ. మోహన్ కుమార్ కాటన్ అధ్యక్షత వహించారు. తొలుత క్రిస్మస్ పాటలు ఆలపించి డాన్సులు చేశారు. క్రిస్మస్ సందేశాన్ని రెవ.డా. కుమార్ రాజు, రాజాం, విజయనగరం సీతం ఇంజనీరిం గ్ కాలేజీ చైర్మన్ డా.శశిభూషన్ దేవునికి మహిమ పరుస్తూ ఆరాధన చేశారు. ప్రేమ విందు ఏర్పా టు చేశారు. పాస్టర్లు జాకబ్ సంతోష్ పాల్, జాన్ కాంతయ్య, జాన్ ఎ.రావు, జాషువా పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జమ్ముచెరువు

### -చర్యలు తీసుకోవాలని 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ వినతి



భీమునిపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

గతంలో ఆధ్యాత్మికతకు, హిందూ సాంప్రదాయా నికి నిలయంగా ఉన్న భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న జమ్ముచెరువు నేడు కొంతమంది ఆకతాయి లకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింద ని కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. గ్రీవెన్స్‌లో భాగంగా సోమవారం భీమిలి జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణకు స్థానికంగా ఉండే పలు సమస్యలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజుతో కలసి వినతిపత్రం సమ ర్పించారు. ఆమె మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన సమాచారం మేరకు ఒక ఆధ్యా త్మికతకు నిలయంగా జమ్ము చెరువు ఉండేదని అన్నారు. భక్తులు ఇక్కడ చెరువులో తెల్లవారు జామున స్నానం చేసి దేవాలయాలకు వెళ్లి పూజలు ఆచరించేవారని అన్నారు. ఎంతో హుందాగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండే జమ్ముచెరువు నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిం దని అన్నారు. ఎంతో దూరం నుండి ఎడ్లబండి మీద కుటుంబాలతో వచ్చి ఈ పరిసర ప్రాం తాల్లో వంటలు చేసుకొని భోజనాలు చేసేవారని అన్నారు. చెరువులో స్నానం ఆచరించిన అనం తరం భీమిలిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంతో పాటు పలు దేవాల యాలను సందర్శించి మొక్కులు తీర్చుకొనేవారని అంతటి ప్రాముఖ్యం ఉన్న ఈ జమ్ము చెరు వు నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందంటే అది ఇక్కడ సంస్కృతి సాంప్రదా యాలను అగౌరవపరిచడమేనని గంటా అప్పలకొండ ఆవేదన వ్యక్తం చేసారు. అందు వలన జోన ల్ అధికారులు సందర్శించి సందర్శకులకు ఇకపై ఎటువంటి ఇబ్బందులు కలుగకుం డా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు మాట్లాడుతూ భీమిలి బీచ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు పాడై ఉన్నాయని, వాటిని అలానే ఉంచినట్లయితే పూర్తిగా శిధిలావస్థకు వచ్చి ఎందుకు పనికిరాకుండా పోతాయని అన్నారు. చిన్న పిల్లలు దగ్గర నుండి పెద్ద వాళ్ళు, మహిళలు కూడా ఈ జిమ్‌ను ఉపయోగిస్తున్నారని అందు వలన త్వరతగతిన మరమ్మతులు చేపట్టాలని కోరారు. వర్షాలకు దెబ్బ తిన్న గౌతమ్ బుద్ధిని విగ్రహాన్ని సరిచేయాలని వినతిపత్రంలో కోరామని గంటా నూకరాజు తెలి యజే శారు. తెలుగు దేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్ప లనాయుడు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, కంచెర్ల కామేష్, రాజగిరి రమణ, జల గడుగుల ముర ళి, వాడమొదలు రాంబాబు, కందుల సుందర్‌రావు, పైడిపిల్లి నర్సింగరావు, అశోక్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులకు నేడే తుది గడువు : సంయుక్త కలెక్టర్

పాడేరు, డిసెంబర్ 19:ప్రభాతవార్త

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులైన బియ్యం, కంది పప్పు, పంచదార విడిపించుకోటానికి ఈ నెల 20వ తేదీ తుది గడువని జిల్లా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు తెలిపారు. కావున అర్హత గల కార్డు దారులందరూ త్వరపడి వారి వారి సరుకులను పొందవలసినదిగా జే.సి విజ్ఞప్తి చేశారు. కార్డు దారులు మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనం ద్వారా ఆయా సరుకులను పొందాలని వివరించారు.

**21 నుంచి ఉచిత బియ్యం పంపిణీ**

ప్రధానమంత్రి ఘరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం క్రింద పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం ఈ నెల 21వ తేదీ నుంచి పిఎంజికెఎవై కార్డు దారులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల ని సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు కోరారు. అర్హులైన కార్డుదారులు సంబంధిత చౌక ధరల దుకాణం నుండి పిఎంజికెఎవై ఉచిత బియ్యాన్ని ఉచితంగా పొందవచ్చని జే.సి సూచించారు.

**డిసెంబర్ 21న వినియోగదారుల వ్యవహారాల సమన్వయ సమావేశం**

ఈ నెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని 21వ తేదీన వినియోగదారుల వ్యవహారాల సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు తెలిపారు. ఈ ఏడాది జాతీయ వినియోగదారుల దినోత్సవం వినియోగదారు కమిషన్లలో కేసులను సమర్థవంతంగా పరిష్కరించటం అనే అంశంపై ఉంటుందని, అందుకు సంబంధిం చిన చర్చ జరుగుతుందని, వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన స్టేక్ హోల్డర్లు అందరూ హాజరు కావాలని జే.సి కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు

యలమంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 18మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు సోమవారం ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇటీవల నమోదు చేసిన 18కేసులకు కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో 11 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.10000వేలు చొప్పున జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## మొక్కలు నాటిన భీమిలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం.మహేష్



పద్మనాభం డిసెంబర్ 19 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో భీమిలి వైసిపి పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. నిర్మాణదశలో ఉన్న "వెల్నెస్ సెంటర్" హాళ్లను, ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి నిర్మాణ దశలో ఉన్న వాటిని పూర్తిచేసి ప్రజలకు అందు బాటులో ఉండేటట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పద్మనాభం ఎంపీపీ కె రాంబాబు జెడ్పిటిసి ఎస్ గిరిబాబు మండల పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ రేవిడి సర్పంచ్ కోన రమణ ఎంపీటీసీ ఎస్ సూర్యుడు అబద్దం, పిహెచ్ వైద్యాధికారులు ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది : ఎన్ఆర్ఐ టిడిపి జనరల్ సెక్రెటరీ



యలమంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ మహిళలతో ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టిడిపి జనరల్ సెక్రెటరి అడుసుమల్లి కృష్ణప్రియ, బొబ్బిలి మాజీ ఎంపీపీ విజేత ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కృష్ణప్రియ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇదే రాక్షస పాలన కొనసాగుతుందని చెప్పారు. ధూళి రంగనాయకులు, మండల పార్టీ ప్రెసిడెంట్లు గొర్లె నానాజీ, హితంశెట్టి రాజు, జనపరెడ్డి నర్సింగరావు, వసంతవాడ దిమిలబాబు, దొడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, టౌన్ సెక్రటరీ రమణ బాబు, అడిమూర్తి ఎమ్మెల్సీ జకర్ల తెలుగు మహిళా అధ్యక్షురాలు పూడి పుష్పలత, జిల్లా తెలుగు మహిళా సెక్రటరీ పిల్ల వరలక్ష్మి, ఆడారి జానికి, రాంబిల్లి తెలుగు మహిళా అధ్యక్షురాలు కొరాది ఎల్లమ్మ దేవి, అచ్యుతాపురం తెలుగు మహిళా అధ్యక్షురాలు లాలం శాంతి, నియోజకవర్గ తెలుగు మహిళలు, మహిళా మూర్తులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు విచ్చేశారు.

## ఆల్ ఇండియా మీట్‌కు ఎంపికైన అరకువేలి విద్యార్థి



అరకులోయ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి విద్యార్థి ఎస్.దినేష్ బిఏ పంజాబ్ గురునానక్ దేవ్ విశ్వ విద్యాలయంలో ఈనెల 23 నుంచి 28 వరకు జరిగే ఆల్ఇండియా మీట్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ కె.వరలక్ష్మి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ పి.నాగబాబు, కళాశాల పిడి ఎస్.అప్పారావు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

## పశ్చిమ నియోజకవర్గంలో గల క్రీడాకారులను ప్రోత్సహించిన ఆడారి ఆనంద్‌కుమార్

7వపేజీ తరువాయి

రమేష్‌బాబు ప్రారంభిస్తారని తెలిపారు. కావున కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జులు, వివిధ కమిటీల సభ్యులు, అనుబంధ సంగాల సభ్యులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనవలసినంది ఆడారి ఆనంద్‌బాబు కోరారు.

## ఎక్స్ అఫీషియో చీఫ్ సెక్రటరీ డా.సమీర్‌శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యదర్శి రొంగలి

అల్లిపుర, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పార్క్ హోటల్ లో ఎక్స్ అఫీషియో చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సమీర్ శర్మ ని మర్యాద పూర్వకంగా కలిసి ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకుని ముచ్చటించిన వైఎస్ఆర్ సిపీ రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి నియో జకవర్గం పరిశీలకు రొంగలి జగన్నాథం

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లోగో ఆవిష్కరణ

7వపేజీ తరువాయి

చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ,జనరల్ మేనేజర్ సిహెచ్ గణపతి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం వి కరుణాకర్ ఏపీఐఐసీ జెడ్ ఎం సిహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో డ్రోన్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలి

7వపేజీ తరువాయి

ఉంది. దీన్ని మరింత ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా వ్యవసాయ రంగంలో క్రిమసంహారక మందులు చల్లేందుకు పొలాల్లో తేమ శాతాన్ని పర్యవేక్షించేందుకు పంట ఎదుగుదలలో వివిధ దశలకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ సాయంతో తక్కువ శ్రమతో రైతులు పంట దిగుబడులను 15శాతం వరకు పెంచే అవకాశం ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 65 శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడ్డారు. వ్యవసాయ రంగంలో కొత్త పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి సాగులో ప్రయోగాలకు రాష్ట్ర రైతాంగం ఎప్పుడూ ముందుంటారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రాష్ట్ర అపారమైన మానవ వనరులను కలిగి ఉందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఐటీ నిపుణులు అనేక నూతన ఆవిష్కణలతో తమ ప్రతిభా పాటవాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఆహార ధాన్యాలతో పాటు పండ్లు, కూరగాయాల సాగులో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి, రైతులు క్రమేణా ఆయిల్ పామ్ సాగు వైపు కూడా మళ్ళుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన పురోగతి సాధించడం ద్వారా రైతులు దేశ ప్రగతికి తోడ ్పడుతున్నందున వారికి ఎంతగానో ఉపకరించే డ్రోన్ల పరిజ్ఞానాన్ని మరింత విస్తృతపరిచేందుకు విశాఖపట్నంలో జాతీయ డ్రోన్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చేనేత వస్త్రాలపై రిబేటు పథకాన్ని కొనసాగించాలి

7వపేజీ తరువాయి

ఫండ్ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. సహకార సంఘాలు నగదు పరపతిపై పావలా వడ్డీ పథకం అమలు చేయడం వల్ల కార్మికులపై వడ్డీ భారం తగ్గివారికి నిరంతరం పని కల్పించే అవకాశం లభిస్తుందని నేతలు మంత్రి అమర్నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘాలకు డిసిసిబి బ్యాంకుల్లో 2018 మార్చి 31వ తేదీ వరకు ఉన్న రుణాలను మాఫీ చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందని ఇందుకోసం అవసరమైన 46 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రి అమర్నాథ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ఈ సంవత్సరం ఒక్కొక్క 24 వేల రూపాయలు చొప్పున అందజేస్తోందని కొన్ని కారణాల వల్ల మరికొంతమంది చేనేత కార్మికులు ఈ పథకాన్ని అందుకోలేకపోతున్నారని వారికి కూడా ఈ పథకం వర్తించేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులు మగ్గం షెడ్లు నిర్మించుకునేందుకు 50వేల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని వారు కోరారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. మంత్రి అమర్నాథ్ కలిసిన వారిలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, ఫెడరేషన్ అధికార ప్రతినిధి రాపోలు జగన్ కవి, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంతం మహేష్, ఏపీ స్టేట్ వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పు రాజారావు, డాక్టర్ మహేష్, ఏపీ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు తెడ్లపు వెంకటేశ్వరరావు, కొడిదాసు శ్రీనివాసరావు, ఆకిన వసంత్‌కుమార్, దేవంగ విశాఖ జిల్లా అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, మాడెం సూరి అప్పారావు, పద్మశాలి డైరెక్టర్ దొడ్డి నాగరాజు, నామాల పెంటయ్య, పిల్లి చంద్రరావు, గిడుతూరి నాగరాజు, నాలి అప్పారావు, తిప్పల అప్పలరాజు, వానపల్లి ముకుందేశ్వరరావు, శెట్టి భావనారిషి, చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి: కె కె రాజు

7వపేజీ తరువాయి

జరగుతున్న జెఎంఆర్ కప్ క్రికెట్ మ్యాచ్‌ను విశాఖ పార్లమెంట్ సభ్యులు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబుతో కలిసి కె కె రాజు సోమవారం ప్రారంభించారు. ముందుగా క్రీడా కారులను పరిచయం చేసుకున్న అనంతరం టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించే విధంగాడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారికి ఉద్యోగ అవకాశాలతో పాటుగా తగిన ప్రోత్సాహకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. విద్య ఉపాధి వైద్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడులను పురస్కరించుకొని మూడు రోజులపాటుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా యువతకు మహిళలకు క్రీడలను ప్రోత్సహించే విధంగా పలు క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని డిఎల్‌బి గ్రౌండ్‌లో నిర్వహించనున్న జెఎంఆర్ కప్ క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి మొత్తం 31 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ బాణల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు స్టాండింగ్ కమిటీ సభ్యులు సారిపిల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మ,ఆళ్ల లీలావతి ఉషశ్రీ రెయ్యి వెంకట్‌రమణ, కె వియన్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు వార్డు ఇంచార్జి నీలి రవి, సీనియరన్ నాయుకులు కిరణ్ రాజు, పేడాడ రమణికుమారి, బొడ్డేటి కాశీ విశ్వనాథం, వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేకూర్చేవి పార్కులే

7వపేజీ తరువాయి


వాతావరణాన్ని చేకూర్చేవి పార్కులేనని, వాంబే కాలనీ ప్రజలకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ పార్క్‌ను వీఎంఆర్‌డిఎ సౌజన్యంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పార్క్‌లో వాకింగ్ ట్రాక్స్, ప్లాంటేషన్, కాంపౌండ్ వాల్స్ నిర్మించి అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్క్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వీఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిళ్లసుజాత, సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ 5,6,7 వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్ళ కృష్ణమూర్తి పాత్రుడు, ముదుండి రాజేశ్వరి, సీనియర్ నాయకులు పిల్లా సూరిబాబు, గాదేరోసిరెడ్డి, 7,6 వార్డు మహిళా అధ్యక్షురాలు చేకూరి రజిని, వరలక్ష్మి, మొజ్జాడ రమణమూర్తి, గుంటుబోయిన సంజీవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ స్కిల్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన సలహాదారు జి.శ్రీధర్‌రెడ్డి

7వపేజీ తరువాయి

సెంట్రల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలల్లో స్థిరపడాలని సూచించారు. విస్యాధరపురంలో ప్రభుత ్వం ఏర్పాటు చేసిన రెండు సెంటర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం పరిచారు. అనంతరం విద్యార్థులు హాజరు శాతం కంప్యూటర్ ల్యాబ్లను సందర్శించి విద్యార్థులకు పలుసూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్ప్రైజ్ డెవప్మెంట్ ఈడి పార్థ సారధి ఆయా కేంద్రాల సమన్వయ కర్తలు, జెడి ఎం లు పాల్గొన్నారు.

## ద్రోణంరాజు సత్యనారాయణ 90వ జయంతి



గాజువాక, డిసెంబర్19, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో దివంగత నేత ద్రోణంరాజు సత్యనారాయణ 90వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర టైగర్‌గా సమితి ప్రెసిడెంట్‌గా రాజకీయం ప్రారంభించి గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక పదవులు చేపట్టిన నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్న ఉత్తరాంధ్రకు మరుపురాని వ్యక్తిగా ద్రోణంరాజు సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడు వాత్సవ, ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, మార్పు శేషు, దాసరి అప్పుడు, సబ్బవరపు ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ద్రోణంరాజుకు ఘననివాళులు



గాజువాక, డిసెంబర్19, ప్రభాతవార్త.

బీసీ రోడ్డు టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 90వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డివిచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జుత్తాడ కరణం నుండి కేంద్రంలో రాజ్యసభ సభ్యుడిగా ఎదిగి అంచెలంచెలుగా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎదిగి ఉత్తరాంధ్ర జిల్లాలో ఎంతో మందిని రాజకీయంగా ఆయన నాయకత్వంలో నాయకులుగా తయారు చేసిన మహా నాయకుడని విశాఖ జిల్లాలో ఆయన మాజీ ఉడా చైర్మన్‌గా, అలాగే రాజ్యసభ సభ్యులుగా, గాజువాక నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు స్టీల్‌ప్లాంట్ నిర్వాశితుల కొరకు ఆయన ఎంతో సేవ చేసి ఉపయోగపడే విధంగా విశాఖ ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా స్థానం సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలోరాజాన వెంకటరావు, గంగులూరి రోజారాణి, ధర్మాల శ్రీనివాసరెడ్డి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, వెంపాడ అప్పారావు, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, తొక్కడ అప్పారావు, పల్లా పెంటారావు, కాకినాడ పెంటారావు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గేదెల మధుసూధన్, మంత్రి శంకర్‌నారాయణ, బొడ్డ గోవింద్, గురుసు సత్యంరెడ్డి, పిట్టారెడ్డి, పూర్ణశర్మ, వాస్ అప్పలరెడ్డి, మంగ నాయడు, కనితి శివ, ప్రదీప్ చందు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కబడ్డీ కప్ సాధించాలి : వంశీరెడ్డి

గాజువాక, డిసెంబర్19, ప్రభాతవార్త.

ఈనెల 21న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో గాజువాక పేరు రాష్ట్ర వ్యాప్తంగా వినిపించాలని 74వ వార్డు కార్పొరేటర్, విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పిలుపునిచ్చారు. జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయిలో సత్తా చాటడంతో పాటు నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ పోటీల్లోనూ విజయం సాధించిన గాజువాక కబడ్డీ జట్టు సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా వంశీరెడ్డిని కలిశారు.

## రాష్ట్రంలో వైసీపీ సర్కార్ ద్వారా గడప గడపకు జరుగుతున్న సంక్షేమాన్ని చూడలేని అంధత్వ సమస్యతో ప్రతిపక్షం బాధపడుతుంది

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి



అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త


ఏ ప్రభుత్వం అందించలేని అభివృద్ధి పథకాలతో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో దాలివలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి బూడి ముత్యాలనాయుడు వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించారు గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాలను అందుతున్నది లేనిది అడిగి



స్వయంగా తెలుసుకున్నారు. పథకాలకు అర్హులైన అందలేని వారు ఎవరైనా ఉంటే సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో అభివృద్ధికి కోటి రూపాయల పైగా మంజూరు చేయడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ ఇప్పటివరకు 350 కనెక్షన్స్ వేయడం జరిగిందని మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మరో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ స్తంబాలు వైరన్లకు మంజూరు చేయడం జరిగిందని పంచాయితీరాజ శాఖ మంత్రి బూడి తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ముఖ్యమంత్రి సారధ్యంలో జరగుతుందని మంత్రి తెలిపారు. మరింత అభివృద్ధి కొరకు వైసీపీ శ్రేణులు పాటుపడి మరొకసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సర్పంచులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

అల్లిపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజవకర్గం మునగపాక మండలం వాడ్రాపల్లి సచివాలయంలో వాడ్రాపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఈ 3సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించి అనంతరం ఈనెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ తేజా, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాధం ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక సర్పంచ్‌లు వాడ్రపల్లి సర్పంచ్ సచివాలయం సిబ్బంది అచ్చుతాపురం రాంబిల్లి మండలాల నాయకులు, కార్యకర్తలుగ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 170 మంది గీతం ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు



రుషికొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఎంబిఎ తదితర మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసిస్తున్న 170 మందికి పైగా విద్యార్థులకు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు లభించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ప్రొడక్ట్ యుటిఐ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ పర్‌పెట్టి అండ్ సీషెల్ లాజిస్టిక్ ఆక్సెస్ పార్ట్‌నర్స్ బాజాజ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫోఎడ్జ్ కెపిఎంజిలతో పాటు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తదితర కంపెనీలు మార్కెటింగ్ బిజినెస్ డవలప్‌మెంట్ మేనేజర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్ ఫైనాన్స్ వంటి ఉద్యోగాలకు ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయిని పేర్కొన్నారు. వీటిలో ఎర్నస్ట్ అండ్ యంగ్ కంపెనీ గీతం విద్యార్థులకు రూ.11.59 లక్షల వార్షిక వేతన ఆఫర్ చేయగా ఇంటెలి ప్యాట్ సంస్థ రూ.9 లక్షల వార్షిక వేతనాన్ని యుటిఐ సంస్థ రూ. 7.96 లక్షల వార్షిక వేతనాన్ని డెలాయిట్ రూ. 7.86 లక్షల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రానున్న నెలలో మరికొన్ని సంస్థలు హిందుస్థాన్ లీవర్, నెస్లే, కోల్గేట్ పామోలివ్, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రానున్న నెలలో మరికొన్ని సంస్థలు హిందుస్థాన్ లీవర్, నెస్లే కాల్గేట్ పామోలీవ్, టర్నింగ్ మైండ్స్ ఫరపెట్టీ సహితం ప్రాంగణ నియామకాలను నిర్వహించనున్నాయని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులలో ఎంబిఎ విద్యార్థిని సాహితీ ప్రయాగా మాట్లాడుతూ గీతంలో అందించిన నైపుణ్య శిక్షణ ద్వారా డెలాయిట్‌లో మొదటి సమ్మర్ ఇంటర్న్‌సిప్ లభించిందని తద్వారా రూ. 11.59 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించడానికి ఉపయోగపడిందన్నారు. సీసెల్ లాజిస్టిక్స్ కంపెనీలు ఉద్యోగం సాధించిన పసుపులేటి ధనుష్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం గీతం అధ్యాపకులు శిక్షణ తనకు ఉపయోగపడ్డాయని తెలిపారు. ఎంబిఎ విద్యార్థులు టి.భవ్యమానవి, కర్ర సాయిరామ్ తాము ఉద్యోగాలు సాధించడంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అందించిన శిక్షణ మార్గదర్శకం మరవలేనిదని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

నక్కపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వద్ద బైకు అదుపు తప్పడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పాయకరావుపేట మండలం పి.ఎల్.పురానికి చెందిన పి.శివ నక్కపల్లిలో పనిముగించుకొని ఇంటికి వెలుతుండగా వాహనం అదుపు తప్పడంతో కిందపడ్డాడు. బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రికి వైద్యచికిత్సకు తరలించారు. ఈ ఘటనపై కేసునమోదు చేయాల్సింది.

**చికిత్స పొందుతూ యువకుడు మృతి**

రాజయ్యపేట సమీపంలో ఉన్న హెటిరో హాస్టల్ సమీపంలో బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురైన ఒక యువకుడు చికిత్స పొందుతూ, విశాఖ కేజిహెచ్‌లో సోమవారం మృతిచెందినట్లు హెచ్.సి వెంకటరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బుచ్చిరాజుపేటకు చెందిన కాళ్ల లోవరాజు(20) నవంబర్ 23న ప్రమాదానికి గురైయ్యాడు. అప్పటి నుంచి విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. హెచ్.సి వెంకటరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

### - తరలివచ్చిన క్రీడాకారులు - అభినందించిన ఎమ్మెల్యే బాబూరావు - ముఖ్యమంత్రి జన్మదినాన్ని ఘనంగా నిర్వహిద్దాం

నక్కపల్లి, డిసెంబర్19,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం వద్ద ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా సోమవారం ప్రారంభమయ్యాయి. ఈపోటీలను వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, బొల్లం బాబ్జీ, జనపరెడ్డి శేషారత్నం, గొర్ల బాబూరావు, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందు, గొర్ల నర్సింహమూర్తి తదితరుల సారథ్యంలో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కబడ్డీ పోటీల్లో నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన జట్లు తలపడ్డాయి. ముందుగా ఎమ్మెల్యే బాబూరావు ఈ పోటీల్లో క్రీడాకారులతో పాటు ఆడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహిద్దామని, ఇప్పటికే నాలుగు మండలాల్లో పలు క్రీడాకార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ప్రజల సహకారంతో మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు మాతా గురునాధరావు, పార్టీ నాయకులు చేకూరి శ్రీరామచంద్రరాజు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకునాయుడు, శ్రీపతిరాజు లతో పాటు పలువురు పార్టీ నాయకులు అల్లు రమణ, ఎరిపల్లి నగేష్ తదితరులు ఉన్నారు.

## శ్మశానం ఆక్రమణకు గురైంది - సర్వేకు వినతి

నక్కపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:

మండలంలోని ఉపమాక శివారు మనభవానిపాలెంకు చెందిన ఎకరాల 40 సెంట్లు శ్మశానానికి కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం ఈ భూమి అన్యాక్రాంతం అవుతుందని, తక్షణమే సర్వేచేసి గ్రామానికి అప్పచెప్పాలని కోరుతూ, సోమవారం గ్రామస్థులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన జి.సత్యనారాయణ, పాము గణేష్, మనబాల చిన్న, కొర్రా అప్పలనాయుడు, గొర్ల అప్పారావు, మనబాల దేముళ్లు తదితరులు తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి, సర్పంచ్ జి.అప్పలనర్స ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

## సిఎంఆర్ ఫ్యాషన్స్ ఘనంగా ప్రారంభం

7వపేజీ తరువాయి

కార్యక్రమంలో సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ డైరెక్టర్ మావూరి వెంకట పద్మావతి మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ, జనరల్ మేనేజర్ నూలు లింగమూర్తి, ఈ నేపథ్యంలో మాట్లాడుతూ 40 సంవత్సరాలు క్రితం చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను అప్పటి ప్రజల అభిరుచికి అనుగుణంగా ప్రారంభించి ప్రజల ఆదరాభిమానాలు పొందుతూనే ఉన్నాము, ఇప్పటి విశాఖ ప్రజల అభిరుచికి అనుగుణంగా ప్రపంచ స్థాయి ఫ్యాషన్ తలపించేలా అన్నిరకాల ఫ్యాషన్ వస్త్రాలను లేటెస్ట్ కలెక్షన్స్‌తో అందరికీ అందుబాటు ధరలలో లభించేలా సిఎంఆర్ ఫ్యాషన్స్‌ను ప్రారంభించామన్నారు.

# ఇంకా ఎంతకాలం ప్రజలను మోసం చేస్తారు



– మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఎన్నికలకు ముందు లేనిపోని హామీలతో ప్రజలను మభ్యపెట్టి వైసీపీ పార్టీ రాష్ట్రం లో అధికారం చేపట్టిందని, ఇంకా ఎంత కాలం మాయ మాటలుతో ప్రజలను మొసం చేస్తారని ఎస్.కోట నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం లక్కవరపుకోట మండలం కళ్లేలెల్లి గ్రామంలో "ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి" కార్యక్రమం టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మఖ్య అతిథిగా పాల్గొని వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు వివరిస్తూ ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలో గడిచిన మూడున్నరేళ్ళలో రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, హింసలు, రైతులు ఆత్మహత్యలు తప్పా అభివృద్ధి శూన్యం మన్నారు. చెత్తపై పన్నులు, ఆస్థి పన్నులు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంపు, విధ్యత్ చార్జీలు పెంపు, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు, నిరుద్యోగం, ఉపాధి కరువు ఇలా అన్ని విధాలుగా వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అతలాకుతలం మైందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లకవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సీహెచ్ మల్లునాయుడు, మాజీ ఎంపిపి కొల్లి వెంకటరమణమూర్తి, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరావు, మాజీ వైస్ ఎంపిపీ కన్నబాబు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కొత్తవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త: కొత్తవలస మండలం కొత్తవలస రైతు భరోసా కేంద్రం పరిధి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడుబండ శ్రీనివాసరావు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా దీన్ని సద్వినియోగం చేసుకుని దళారుల చేతిలో మోసపోకుండా ఉంటారని భావిస్తూ ప్రభుత్వం ద్వారా ఈ కార్యక్రమం చేపడుతుంది కాబట్టి క్వింటాకు సాధారణ రకం 2040 రూపాయలు గ్రేడ్ ఏ రకం అయితే 2060 రూపాయలు ఇవ్వబడుతుంది. గోనెసంచులు, రవాణా ఖర్చులు, కూలీలను రైతు పెట్టుకుంటే రైతు అకౌంట్ లోనే నేరుగా జమ అవుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ ఎస్.శ్రీదేవి, ఎపిపి గోపమ్మ, కొత్తవలస పంచాయతీ సర్పంచ్ రామస్వామి, కొత్తవలస -4 ఎంపీటీసీ గొరపల్లి శివ, విరోతి కొండలరావు, తహశీల్దార్, ఎంపీడీవో, సివిల్‌డిటి, ఎంఈఓ, మండల వ్యవసాయ అధికారి, విఏఏ, విహెచ్ఎలు, వైఎస్ఆర్ పార్టీ సభ్యులు పెద్దలు, సివిల్ సప్లయి ఇన్‌ఛార్జి సీఈఓ రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి



రామభద్రపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : రామభద్రపురం మండల టిడిపి కార్యాలయంలో సోమవారం మండల నాయకులు, కార్యకర్తలు సమావేశంకు ముఖ్య అతిథిగా బొబ్బిలి నియోజకవర్గం (టిడిపి)ఇన్‌చార్జి బేబి నాయన హాజరయ్యారు. ఈ సమావేశం మండల అద్యక్షుడు కరణం విజయ బాస్కర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. బేబినాయన మాట్లాడుతూ ఈ నెల 23,24 మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొబ్బిలి సందర్శిస్తున్న తరుణంలో ఆయన దృష్టికి సమస్యలైమైనా ఉంటే తీసుకురావాలన్నారు. అనంతరం భారీ బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్రోతు తిరుపతిరావు, శంకరరావు, ప్రెసిడెంట్ ఈశ్వర రావు, ఎంపిటిసిలు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాలు అందరి భాగస్వామిగా ఉండాలి



బొబ్బిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలకుఅందిరి భాగస్వాములుగా చేసారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. సోమవారం పట్టణంలో 16వార్డు సచివాలయం పరిధిలో 30వార్డులో గడపగడపకు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు కె.రాజేశ్వరరావుతో కలసి ఇంటింటికి వెల్లి ప్రభుత్వపథకాలు అందుతున్నాయా లేవా అని ఆరాతీసారు. దీనిపై లబ్ధిదారులు మాకు అందుతున్నాయని తెలియజేయడంతో వారంతా హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, చెలికాని మురళీకృష్ణ, బుడా చైర్మన్ ఇంటిగోపాలరావు, వార్డుకౌన్సిలర్ వాడపల్లి వనజ కుమారి. మండలపార్టీ అధ్యక్షులు శంబంగి వేణు గోపాలనాయుడు, రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మహిళపై మాస్టారు ఉదారత



సాలూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : కుటుంబ సభ్యులు భారం అనుకున్నారో ఏమిటో పక్ష వాతంతో బాధపడుతున్న ఒక మహిళ నీడ, గూడు లేక ఎవరు ఆదరణ లేక పట్టణ శివారులో రాత్రి చలిలో ఉంటూ ఆకలితో ఉంటుండడం చూసిన మాస్టారు అనాధపై తన ఉదారత చూపెట్టారు. పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ద్వారా ఆకలితో ఉన్న అభాగ్యులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా అక్కడికి రాలేని వారికి సేవా సమితి సభ్యుడు కోడూరు సాయి శ్రీనివాస్ మాస్టారు తన స్కూ టీపై అనాధలకు భోజనాలు అందిస్తుంటారు. పట్టణ శివారులో ఉన్న అనాధ మహిళలకు కూడా ప్రతినిత్యం అల్పాహారం, భోజనం ఆమె దగ్గరికి తీసుకు వెళ్లి అందజేసి ఆకలి తీరుస్తున్నాడు. ఇలా సేవ చేయడం తనకు ఎంతో తృప్తిని ఇస్తుంది కాని నిరాశ్రయ గిరిజన మహిళా విషయంలో చాలా బాధగా ఉందని, భోజనం, అల్పాహారం అయితే అందివ్వగలం కానీ రాత్రి చలిలో ఆమె అలా అరుగు మీద పడుకోవడం చాలా బాధగా ఉందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చొరవ తీసుకుని పార్వతీపురంలో ఉన్న రైతు బజార్ ఎదురుగా ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించడానికి చర్యలు తీసుకుని ఆమెను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని స్థానిక విలేకరులకు తెలియజేశారు.

# జగన్ ప్రభుత్వంలో పేదవాడు బతకలేని పరిస్థితి



గంట్యాడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త : జగన్ ప్రభుత్వంలో పేదవాడు బతకలేని పరిస్థితి నెలకొందని గజపతినగరం మాజీ శాసనసభ్యులు కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నందం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆయన అధ్యక్షుడు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పు నుంచి పప్పు వరకు ప్రతి నిత్యవసర ధరలు విపరీతంగా పెరగడంతో లేదా మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిరుద్యోగులకు దిక్కు తోచని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తెలిపారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, అల్లు విజయకుమార్, రంధి చిన్నరామనాయుడు, బూడి గాంధీ, శంకర్ రామనాయుడు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



పూసపాటిరేగ, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని కొప్పెర్ల గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని దళారుచేతిలో మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కళ్యాణి మండల వ్యవసాయ అధికారి నీలిమ మరియు ఎమ్మార్వో ఎంపీడీవో మండల నాయకులు మహంతి శ్రీనివాసరావు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజన్నకు బ్రహ్మారథం పట్టిన మంచాడవలస గ్రామస్తులు



పాచిపెంట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలో మంచాడవలస గ్రామంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న గ్రామస్తులు బ్రహ్మారథం పట్టారు. సోమవారం గడప గడప కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం మంచాడవలస గ్రామానికి వి చ్చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ చీమల సావిత్రి ఆధ్వర్యంలో జరిగింది. సీఎంజగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలును ఇంటింటికీ వెళ్లి డిప్యూటీ సీఎం సర్పంచ్ వివరాలను తెలియజేశారు. దేశంలో ఎవరూ చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజలు యోగక్షేమాలను ఎన్నికల ముందు తెలుసుకొనీ అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ రకాలుసంక్షేమ ఫలాలు అర్హతను బట్టి అందిం చారని ఆయన అన్నారు. అర్హులైన వారు ఎవరికైనా అందలేదో మళ్ళీ గ్రామ వాలంటీరు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ప్రజలకు వివరించారు. ఇప్పటి వరకువరకు ఎవరు చెయ్యని విధంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజాప్రతినిధులు అధికారుల వారి సమస్యలు తెలుసుకుని త క్షణమే వారి అర్హతను బట్టి సంక్షేమ పలా లను అందించేందుకై సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రజలకు తెలియ జేసారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు కోరారు. ఈయన వెంట జిల్లా వైయస్సార్ పార్టీ డోల బాబ్జి ఎంపీపీ ప్రతినిధి పి వీరమనాయుడు మాజీ మండల ఉపాధ్యక్షుడు టీ.గౌరీశ్వరరావు కోటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, మోసూరు సర్పంచ్ ప్రతినిధి రాము, పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

– విజేతలకు బహమతులను ప్రధానం చేయనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



విజయనగరం (ప్రభాత వార్త) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవం పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ అవనాపు భావన ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం రెండు సెమీఫైనల్స్ మ్యాచ్‌ల నిర్వహణ అనంతరం మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నట్లు అవనాపు విక్రమ్ తెలిపారు. ఇదిలా ఉండగా మంగళవారం జరిగే సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లకు పవర్ తండర్స్, బీసీ స్మాషర్స్, అంబేద్కర్ ఎలివేన్స్, పూల్‌బాగ్ పైరెట్స్ జట్లు అర్హత సాధించాయి. సెమీఫైనల్స్ విభాగంలో ఇన్నింగ్స్ 10 ఓవర్లుగా నిర్ణయించగా, ఫైనల్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 12 ఓవర్లు అవకాశం కల్పించారు. టోర్నీలో విజేతలకు సాయంత్రం 4 గంటలకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేయనునట్లు పేర్కొన్నారు. టోర్నీలో విజేతగా నిలిచిన క్రీడాకారులకు రూ.50,000, ద్వితీయ స్థానం దక్కించుకునే క్రీడాకారులకు రూ.25,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు అవనాపు విక్రమ్ తెలిపారు. అదేవిధంగా టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులకు, ఆర్గనైజర్లకు, వారి కుటుంబ సభ్యులకు నగరానికి చెందిన ఎన్.ఆర్.ఐ.ఆసుపత్రి ద్వారా హెల్త్ కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను సోమవారం క్రీడాకారులకు అందజేశారు.

# ఏనుగులు కాకపోయినా కనీసం పందులను తరలించండి

– జాయింట్ కలెక్టర్‌ను కోరిన జనసేన పార్టీ నాయకులు



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గత ఐదేళ్లుగా పార్వతీపురం ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఏనుగులను తరలించే చర్యలు చేపట్టాలని, ఏనుగులను కాకపోయినా కనీసం పందులనైన ప్రజలకు దూరంగా తరలించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి ఏనుగులు, పందులు సమస్యపై ప్రజలు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు మాట్లాడుతూ ఏనుగులు పార్వతీపురం, కొమరాడ, జిఎంవలస, గరుగుబిల్లి, సీతానగరం, బలిజిపేట, కురుపాం తదితర మండలాల్లో విచ్చలవిడిగా చంచరిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తూ, రైతుల పంటలను, ఆస్తులను ధ్వంసం చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఆదివారం రాత్రి కొమరాడ మండలం రావికర్రవలస, కందివలస గ్రామాలలో దాడులు చేస్తూ రెండు మూగజీవాలను పొట్టన పెట్టుకొని పంటలను ధ్వంసం చేసాయన్నారు. మరి కొంతమంది ప్రాణాలు తీయక ముందే ఏనుగులను తరలించాలన్నారు. ఇదిలా ఉండగా పార్వతీపురం పట్టణం లోని కొత్తవలస, బెలగాం, పట్టణం, జగన్నాధపురం తదితర ప్రాంతాల్లో పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వాటిని దూరంగా తరలించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. పందులు తరలింపునకు చర్యలు చేపడతామన్నారు.

# నేడు అవంతి విద్యాసంస్థల స్నాతకోత్సవం




గరివిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : అవంతి విద్యాసంస్థల స్నాతకోత్సవం ఈ నెల 20న తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు అవంతి విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. అవంతి విద్యా సంస్థకు చెందిన 1200 మంది విద్యార్థులకు సాత్నకోత్సవంలో పట్టాలు ప్రదానం చేయనున్నారు. మాజీ రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్న కార్యక్రమానికి అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించనున్నారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు యర్లగడ్డ లక్ష్మీప్రసాద్, జె.ఎన్.టియు.కె.వైస్ చాన్సలర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, గౌరవ అతిథులుగా హాజరు కానున్నారు. తగరపువలస, గరివిడి, భోగాపురంలలో ఉన్న అవంతి విద్యా సంస్థలకు చెందిన 2022 విద్యా సంవత్సరంలో పట్టభద్రులు 1200తో పాటు వివిధ కోర్సుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన 60 విద్యార్థులకు స్వర్ణ, రజత పతకాలు అందివ్వనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది.

# వృత్తిలో మంచి పేరు తీసుకురావాలి : జెడ్పి చైర్మన్



గుర్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త : వృత్తిలో మంచి పేరు తీసుకురావాలని కొత్తగా అంగన్వాడీ సూపర్ వైజర్ బాధ్యత చేపట్టిన నాగమణికి జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను సూచించారు. గుర్ల వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు సతీమణి నాగమణి అంగన్వాడి కార్యకర్త నుండి సూపర్ వైజర్‌గా ప్రమోషన్ రావడంతో జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను సోమవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. నాగమణి కి ప్రమోసన్ రావడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈమెను స్ఫూర్తిగా తీసుకుని మిగతా సిబ్బంది అభివృద్ధి చెందాలని సూచించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన నాగమని పలువురికి ఆదర్శప్రాయం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ ఇంచార్జి కెవి సూర్యనారాయణ రాజు, మాజీ ఎంపిపి వరదా ఈశ్వర రావు, రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ చైర్మెన్ కేశలి అప్పారావు తదితరుల ఉన్నారు.

# ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి



గజపతనగరం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పోలీసు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సౌకర్యార్థం తాము ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగించుకోవాలని సిఐ లెంక అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక సాయి సిద్దార్ధ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఈ నోటిఫికేషన్ మంచి అవకాశమని, పోటీ పరీక్షలకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఏ పరీక్షకైనా శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఏ పరీక్షకైనా శిక్షణ, అందుకు తగిన ప్రణాళిక అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మానాపురం, టి.బూర్జవలస ఎస్.ఐలు బమ్మిడి బాగ్యం, జి.రాజేష్, సాయిసిద్ధార్థ కరస్పాండెంట్ శీరంరెడ్డి చంద్రశేఖర్, హర్షవర్ధన్ కరస్పాండెంట్ వి.ప్రదీప్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 20 డిసెంబర్ 2022

కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్‌కి

# జెడ్పీ చైర్మన్, కలెక్టర్ అభినందనలు



విజయనగరం (ప్రభాత వార్త) : ఇటీవల న్యూజిలాండ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పథకాలు సాధించిన బోధంకి అనిల్ కుమార్‌ను జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అభినందించారు. ఇలాంటి విజయాలు భవిష్యత్తులో మరిన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. అనిల్ కుమార్ నవంబర్ నుంచి డిసెంబర్ వరకు న్యూజిలాండ్‌లో జరిగిన క్రీడల్లో భారతదేశం తరఫున పాల్గొని పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పథకాలు సాధించాడు. సోమవారం స్పందన కార్యక్రమంలో అనిల్ కుమార్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులను మార్యదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ దుశ్శాలువా కప్పి సత్కరించారు. జిల్లా స్థాయి అధికారులందరూ అనిల్ కుమార్‌కు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# అయ్య బాబోయ్... పనిచేయలేం..!!

– ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల 'అయిష్టత' – కొరవడిన అధికారుల సహకారం

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : విజయనగరం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో పెరుగుతున్న పనిభారం, అధికారుల సహకారం కొరవడటంతో ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లగా వ్యవహరిస్తున్న ప్లానింగ్ సెక్రటరీలు అయిష్టతను వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల కొరత ఉండటంతో వార్డు సచివాలయాల్లో సమర్థవంతంగా పనిచేస్తున్న ఐదుగురు ప్లానింగ్ సెక్రటరీలను ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు. అయితే ఆయా సచివాలయాల్లో ప్లానింగ్ సెక్రటరీలుగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లగా వ్యవహరిస్తూ అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వీరికి అన్నివిధాల అండదండలు అందించాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారుల సహకారం కొరవడటంతో ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా కొనసాగడానికి ఇష్టం చూపడం లేదు. ఈ మేరకు ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా పని చేస్తున్న ఎస్.జానకిరాంనాయుడు మినహా, లింగం వంశీప్రసాద్, చింతల జగదీష్‌కుమార్, తెర్లి జనార్థనరావు, గురజాడ అశోక్‌కుమార్, అన్‌విల్లింగ్ తెలియజేస్తూ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు సి.హెచ్.మధుసూధనరావు, పి.అమ్మాజీరావుకు లేఖలు ఇచ్చినట్లు తెలిసింది. నగరపాలక సంస్థలో 50 డివిజన్లు ఉండగా పి.ఫిలిప్ ఒక్కరే రెగ్యులర్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీరి స్థానంలో ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లగా వార్డు సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలను నియమించారు. అయితే వీరికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకుండా కేవలం ఇన్‌ఛార్జీ బాధ్యతలకు మాత్రమే అప్పగించడంతో తడిసిమోపెడవుతున్న ఖర్చులను భరించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో అనధికార భవన నిర్మాణాలు, డెబ్రిస్ తొలగింపు తదితర బాధ్యతలను నిర్వహించడం వీరికి తలనొప్పిగా మారింది. దీనికితోడు ఒకవైపు మితిమీరిన రాజకీయం, మరోవైపు అధికారుల ప్రోత్సహం, సహకారం కొరవడటంతో ఇన్‌ఛార్జీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా పని చేయడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు.

# గిరిసీమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

– ఇంటి ముందే వైఎస్ఆర్ పథకాలు : ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి



కురుపాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గిరిసీమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. సోమవారం మండలం గుమ్మ గ్రామ పంచాయతీ గిరిజన గ్రామాల్లో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ప్రతి గ్రామంలో గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ఇంటి ముందే ప్రభుత్వ పథకాలు అందిస్తుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో ఏ పని ఉన్నా అధికారులు చుట్టూ తిరేగేవారని ఈ ప్రభుత్వంలో అధికారులు సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, ఎంపీటీసీలు రంగారావు, ఏఎంసి చైర్మన్ వెంకటరావు మండల పార్టీ కన్వీనర్ గౌరీశంకరరావు, మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి, వైసిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఎ.కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ దమయంతి, జిల్లా పరిషత్ కోఆప్సన్ సభ్యులు, మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా ఫ్లెక్సీలు..!

– టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం – ప్రజలకు ఇబ్బందులు





విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నగరంలోని విచ్చలవిడిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ నుంచి అనుమతులు తీసుకోకుండా అనధికారికంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా ప్రధానమైన జంక్షన్‌లలో రోడ్లను తవ్వి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ విషయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదు. కలెక్టరేట్, ఆర్.అండ్.బి జంక్షన్, ఎత్తుబ్రిడ్జి, ఆర్టీసీ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా నిషేధం ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఫెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగం అనుమతులు తీసుకోకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వల్ల నగరపాలక సంస్థ ఆదాయానికి గండిపడటమే కాకుండా వీటిని తొలగించడం తలకుమించిన భారంగా పరిణమిస్తోంది. అనధికార ఫ్లెక్సీలను తొలగించేందుకు రెండు స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసినప్పటికీ, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల స్క్వాడ్స్‌ను నిర్వహించే కాంట్రాక్టర్ పెద్దగా ఆసక్తి చూపనట్లు తెలుస్తుంది. అనధికార ఫ్లెక్సీలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అసిస్టెంట్ సిటీప్లానర్లు పి.అమ్మాజీరావు, సి.హెచ్.మధుసూధనరావు, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ పద్మావతి కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివాహాలు, పుట్టిన రోజులు, ఇతర శుభకార్యాలు సందర్భంగా ఎవరికి నచ్చినట్లుగా వారు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్‌ను బ్యాన్ చేసినప్పటికీ నగరంలో ఫ్లెక్సీలను నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా దృష్టిసారించి అనధికార ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు బృందం



గజపతినగరం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గజపతినగరం నకు చెందిన సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమల కొండకు బయలుదేరారు. 41 రోజుల దీక్ష ముగించుకుని ,సోమవారం ఉదయం ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. ఈ ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వాముల శరణు గోసతో మూడు కోవెల ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

## సారా అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కు పాదం



పాచిపెంట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలో నాటసార మద్యం, ఖైనీ, గుట్కా, గంజాయి అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు తనదైన శైలిలో ఉక్కు పాదం మోపుతున్నారు. పోలీసులు వివరాలు ప్రకారం మండల కేంద్రానికి అది దగ్గరలో సోమవారం సారా అక్రమ రవాణా చేస్తుండగా 1200 సారా ప్యాకెట్లతో పాచిపెంట గ్రామానికి చెందిన యజ్జల గౌరీసు కిల్లాడ నానిబాబు పోలీసులు పట్టుబడినట్లు ఎస్సై మామిడి వెంకటరమణ స్థానిక విలేకరులకు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు. మత్తు పదా ర్థాలు పదా ర్థాలు క్రయవిక్రయాలు జరిపినట్లైతే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు.

## కమీషనర్‌కు పారిశుద్ధ్య కార్మికులు వినతి



సాలూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : సాలూరుపట్టణ మున్సిపాలిటీ పారి శుద్ధ్య కార్మికుల ఈ ఏడాది 9,11 నెలలకు సంబంధించి అలవెన్సులు విడు దల చేయాలని కమీషనర్ హెచ్. శంకర్రావుకు సోమవారం ఉదయం వినతిపత్రం అందించారు. అనంతరం వారి సమస్యలు తెలియజేస్తూ పారిశుద్ధ్య కార్మికులుగా వి ధులు నిర్వహిస్తున్న వారు మరణించిన తర్వాత వారి స్థానాల్లో కుటుంబ సభ్యులకు నేటికీ ఉపాధి కల్పించక పోవడంతో పస్తులతో ఉంటున్నారన్నారు. అందువల్ల వెంటనే కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశం కల్పిం చాలని లేనిచో కార్మికులు ఆందోళన చేపట్ట డానికి అధి కారులు బాధ్యత వహించవలసి వస్తుందని ఈ సంద ర్భంగా తెలియజేశారు. టి.రాముడు, శంకరరావు, శ్రీను, రవి, పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బొమ్మి శ్రీనివాసరావు



బొబ్బిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : బొబ్బిలి మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నిమించిన బొమ్మి శ్రీనివాసరావు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు వద్దకు వచ్చి కృతజ్ఞతలు తెలియజేసారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వచ్చి బొమ్మి శ్రీనివాసరావును బొబ్బిలి అగ్రకల్చర్ మార్కెట్ కమీటి నూతన చైర్మన్‌గా నియమాకం ఉత్తర్వులు వెలువడిన అనంతరం మర్యాదపూర్వకంగా వచ్చి పుష్పగుచ్ఛం అందజేసారు. బొబ్బిలి నియోజవక వర్గ పార్టీ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ కె.రాజేశ్వరరావులను కలసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈయనతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పట్టాలపై రాకపోకలు నిరోధక చర్యలపై సర్వత్రా వ్యతిరేకత



గరివిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గరివిడి నడిబొడ్డున ఉన్న రైలు పట్టాలపై రాకపోకలు నిరోధానికి రైల్వేశాఖ అడ్డుగోడ నిర్మించడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 15 గ్రామాల ప్రజలు, కొండ పాలెం మేజర్ పంచాయతీకి చెందిన 20 వేల జనాభా నిత్యకృత్యం ఈ పట్టాలు దాటి తమ దయనందిన కార్యక్రమాలు నిర్వర్తించుకోనాల్సి ఉంది. గరివిడి పట్టణంలో సగం జనాభా పట్టాలుకి ఇవతల, మరో సగం జనాభా పట్టాలుకి అవతల నివసిస్తున్నారు. ప్రతీ కార్యక్రమానికి ప్రతీ పనికి పట్టాలు దాటాల్సి వస్తోంది. రైల్వే వంతెన నిర్మాణంలో రెండుగా విడిపోయిన గరివిడి కాస్తా వంతెన దిగువలన నడిచి వెళ్ళే వెసులుబాటు ఉండటంతో ప్రజలు ఆ కాస్తా ఊపిరిపీల్చుకుని తమ నిత్య అవసరాలు తీర్చుకునేందుకు పట్టాలు దాటుతూ పయనించేవారు. అయితే రైల్వేశాఖ ప్రమాదాలు నివారణ కారణం చూపిస్తూ అడ్డగోడ నిర్మాణానికి ఉద్యుక్తులవడంతో గరివిడి పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. పట్టాలపై రాకపోకలు నిరోదిస్తే ప్రజలు దైనందిన కార్యక్రమాలుకి తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. వంతెన నిర్మాణంతో అనేక మంది వ్యాపారులు గృహ వాసులు తీవ్ర నష్టానికి గురయ్యారు. అయితే వంతెన కిలోమీటరు పొడవుపై భాగం నుంచి దాటి వాహన చోదకులు వెళతారే తప్ప పాదచారులు, సైక్లిస్టులు వంతెనపై నుంచి వెళ్ళలేని స్థితి నెలకొంది. ప్రజలు రాకపోకల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని లేదా పట్టాలపై రాకపోకలు సాగించే విధంగా కొనసాగించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. కాగా విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ దృష్టికి గరివిడి ప్రజలు వైకాపా నేతలు తీసుకెళ్ళారు. గరివిడి జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎస్ఎంస్ డైరెక్టర్ వాకాడ గోపి, ఆదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు రెస్కోమాజీ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ తదితరులు ఎం.పి బెల్లానకు వినతిపత్రం అందించారు. సమస్యకు పరిష్కారం చూపాలని విన్నవించారు. అందుకు ఎంపి సానుకూలంగా స్పందించి డిఆర్ఎంతో చర్చిస్తానన్నారు. కాగా పది ఎకరాలు రైల్వే స్థలం గరివిడి వంతెన ప్రాంతంలో ఉందని రైల్వే స్టేషన్ ఇక్కడికి తరలించే విధంగా కూడా రైల్వేశాఖ చర్యలు చేపట్టే విధంగా ఎంపి బెల్లాన చొరవ చూపాలని వాకాడ సోదరులు, వలిరెడ్డి, యడ్ల కోరారు.

## పది వేల ఎకరాలకు మడ్డువలస నీరు విడుదల



వంగర, డిసెంబర్ 19 ప్రభాతవార్త : వంగర మండలం మడ్డువలస ప్రాజెక్టు కుడికాలు నీటిని సోమవారం ప్రాజెక్టు డిఈ నర్మదా పట్నాయక్ చేతుల మీదుగా విడు దల చేశారు. వంగర, రేగిడి, ఆమదాల వలస, సంతకవిటి, జీ సిగడం మండలాలకు చెందిన పదివేల ఎకరాల రబీ పంటలకు నీటిని విడుదల చేయడం జరిగిందని ప్రాజెక్టు ఇంజనీర్లు తెలిపారు. సోమవారం నాడు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రోజురోజుకు పెంచుతూ 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎఇ లు నితిన్ కుమార్, అనిల్ కుమార్, అన్వేశులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందన కరువు : సీపీఎం



సీతంపేట, ప్రభాతవార్త డిసెంబర్ 19 : గిరిజన సమస్యల పరిష్కారం కోరుతు వినతిపత్రాలు ఇచ్చిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఎం వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతు మన్యం ప్రాంతంలో రహదారులు దారుణంగా ఉన్నాయన్నారు.దీని పై వినతిపత్రాలు ఇచ్చిన స్పందన లేదన్నారు.ఒక ప్రక్క ఐటిడిఎ అధికారులు నిధులు లేవంటుంటే, మరో ప్రక్క ప్రజాప్రతినిధులు నిధులకు డోకాలేదని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.ఈ నెలాఖరు నాటికి పనులు ప్రారంభం కాకుంటే ఐటిడిఎ వద్ద ఆందోళన చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి భాస్కరరావు, సాంబయ్య, జె.శ్రీరాములు ఉన్నారు.

## రహదారి భద్రతపై పోలీసుల అవగాహన

### - జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు



విజయనగరం క్రైం, డిసెంబర్ 19 ప్రభాత వార్త : రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబరు నేరాలు, దిశ యాప్ తదితర అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వివిధ కూడళ్లలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహన తనిఖీలు చేపట్టి, ప్రజలకు, విద్యార్థులకు రహదారి భద్రత, దిశా యాప్, రుణ యాప్, మహిళల భద్రత, సైబరు మోసాలు, నియంత్రణ పట్ల అవగాహన కల్పించి, మోటారు వెహికల్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఈ-చలనాలు విధించారు.

## పైపులైన్ల లీకులు అరికట్టాలి : వాటర్‌వర్క్స్ డీఈ అప్పారావు



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నగరంలో మంచినీటిపైపులైన్ల లీకులను ఎప్పటికప్పుడు అరికట్టాలని నగరపాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (వాటర్‌వర్క్స్) సబ్బవరపు అప్పారావు ఆదేశించారు. తన కార్యాలయంలో సోమవారం వాటర్‌వర్క్స్ ఫిట్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షితమంచినీరు అందించేందుకు క్షేత్రస్థాయిలో ఫిట్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పైపులైన్లు లీకులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలన్నారు. నగరంలో అన్ని వార్డుల్లో ప్రజానీకానికి మంచినీటి అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వాటర్‌వర్క్స్ ఏఈ రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



గంట్యాడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని పెనసాం, బోనంగి గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. దీంతో రైతులకు ధాన్యం విక్రయించేందుకు వెసులుబాటు కలుగుతుందని గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని గ్రామ పెద్దలు ఆయా రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో బోనంగి గ్రామ పెద్దలు,పెనసాం గ్రామ సర్పంచ్ పాపయమ్మ, ఎంపీటీసీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పరివర్తన కుటుంబాలకు ఆర్థిక సాయం



విజయనగరం రూరల్, డిసెంబర్ 19 ప్రభాత వార్త : అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పరివర్తన 2.0 కార్యక్రమంలో భాగంగా జీవనోపాధి నిమిత్తం 79 కుటుంబాలకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందింది. ఈ మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.43.31 లక్షల విలువ గల చెక్కులను పాత నేరస్థులకు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సోమవారం అందజేశారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎక్సైజ్, డిఆర్‌డిఎ, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పరివర్తన 2.0 కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సారాయి, ఇతర మత్తు పానీయాలు తయారు చేసేవారు ప్రజలకు, సమాజానికి హాని కలిగించే వృత్తులకు స్వస్తి పలికి, సాధారణ జీవితంలోకి రావాలని అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో గతంలో ఈ తరహా నేరాలకు పాల్పడిన 121 మందిని గుర్తించి, వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపుతూ వివిధ శాఖలు రుణ సదుపాయం కల్పించాయి. సంబంధిత చెక్కును అందజేసిన కలెక్టర్ మాట్లాడుతూ రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్, అదనపు ఎస్పీ ఆస్మా పర్వీన్, డిఎస్పీ శైలజారాణి, డి.ఆర్.డి.ఎ. పీడీ కళ్యాణ్ చక్రవర్తి, పశు సంవర్ధక జేడి రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించండి

### లేకుంటే కఠిన చర్యలు తప్పవు : ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ



వంగర డిసెంబర్ 19 ప్రభాతవార్త : వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది మండల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఎంపీపీ ఉత్తరవల్లి. సురేష్ ముఖర్జీ అన్నారు. సోమవారం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వైద్యాధికారులు సిహెచ్ జ్యోతి, సుస్మిత, వైద్య సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం వారి సమస్యల పట్ల, ఉద్యోగుల వివరాలు, ఏ ఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అన్న వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలున్నా తన దృష్టికి తేవాలని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ నిర్మాణం కొరకు మండల పరిషత్తు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. నాడు నేడు పనులు పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని ఆస్పత్రి సిబ్బంది ఎంపీపీ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు, హాస్పిటల్లో మందులు రూమ్లు పరిశీలించి, రోగులకు అవసరమైన మందులన్నీ ఉన్నాయా, లేవా, ఇంకా ఏం అవసరం అన్న వాటిపై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా అనునిత్యం వైద్య సేవలు అందించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చొక్కాపు రామారావు, సీనియర్ ఏఎన్ఎం గంట కవితమ్మ, ఆర్.ఎం.పి వైద్యులు ఊగిరి ముత్యాలు, వంగర ఎంపీటీసీ కనగల భారతి, సర్పంచ్ ప్రతినిధి కనగల పారనాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


## జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

### - సబ్ కలెక్టర్ నూరల్ కమర్




పాలకొండ, ప్రభాతవార్త డిసెంబర్ 19 : పాలకొండ అర్బన్ పరిధిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ ఆదేశించారు.సోమవారం స్థానిక రెవెన్యు డివిజనల్ సబ్‌కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్, మున్సిపల్, సచివాలయ,రెవెన్యు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటి వరకు ఇంకా నిర్మాణాలు చేపట్టని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం అందిస్తున్న గృహాలను సకాలంలో పూర్తిచేసుకోని సొంతింటి కళను నిజం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు నిర్మాణాలను ప్రారంభించకుంటే వారి పట్టాలను అర్హులైన వారికి అందజేసేలా చర్యలు తీసుకుంటామని,అంతవరకు లబ్ధిదారులు తెచ్చుకోకుండా త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం లుంబూరు లేఔట్‌లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ సమీక్షలో హౌసింగ్ అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాలు మంజూరు చేయండి.. స్పందనలో పలువురు వినతి



సీతంపేట ప్రభాతవార్త డిసెంబర్19 : టెంటుహౌస్, కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని పెద్దసంకిలి, మామిడిగుడ్డి గ్రామాలకు చెందిన విజయలక్ష్మి, గణేష్‌లు కోరారు. సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీవో బి.నవ్య ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పందనకు వివిధ సమస్యలు పరిష్కారం కోరుతు అతితక్కువ వినతులు వచ్చాయి.పాండ్ర అక్కన్నగూడ గ్రామానికి మంచినీటి సదుపాయం కల్పించాలని సవర భూగన్న కోరారు.లివిరి నుండి మూలగూడ గ్రామం వరకు రహదారి మంజూరు చేయాలని బిడ్డిక రామారావు కోరారు.ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు స్పందనకు 20వినతులు వచ్చాయి. స్పందనలో పీవోతో పాటు టిడబ్ల్యు ఇఇ జి.మురళీ, సీడీపీవో రంగలక్ష్మి, జీసీసీ డిఎం సంధ్యారాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగన్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



పాలకొండ,ప్రభాతవార్త డిసెంబర్ 19 : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపిడివో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయానికి నీటి సదుపాయం ఏర్పాటుకు అవసరమైన మోటారును స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు డోల జగన్మోహనరావు, ఎంపిడివో డి.త్రినాధులు, కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికుడినై పనిచేస్తా : గురాన అయ్యలు





విజయనగరం (ప్రభాత వార్త) : పార్టీ అభివృద్ధికి జన సైనికుడినై పనిచేస్తానని యువనాయకుడు, వ్యాపారవేత్త గురాన అయ్యలు అన్నారు. పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలోచేరి, సోమవారం విజయనగరం చేరుకున్న ఆయనకు వై-జంక్షన్ వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఎత్తు బ్రిడ్జి మీదుగా రైల్వే స్టేషన్, ఎన్‌సిఎస్ రోడ్డు మీదుగా, కన్యకా పరమేశ్వరీ కోవెల, గంటస్తంభం, పైడితల్లి అమ్మవారి కోవెలవరకు సాగింది. అనంతరం అమ్మవారిని గురాన అయ్యలు దర్శించుకున్నారు. అనంతరం కోట మీదుగా అంబేద్కర్ జంక్షన్‌కు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న జిఎస్ఆర్ ఇంటర్నేషనల్ హోటల్ వద్ద ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా అయ్యలు విలేకరులతో మాట్లాడుతూ జనహితమే జనసేన మతమని, రాష్ట్రంలో ప్రజలు బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## వ్యాయామం జీవితంలో భాగం కావాలి

### - జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



నెల్లిమర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరికి వ్యాయామం జీవితంలో భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు.నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఏర్పాటు చేసిన ప్రైవేటు వ్యాయామశాలను సోమవారం సాయంత్రం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేసిన వారు మిగిలిన వారి కంటే ఆరోగ్య పరంగా మెరుగ్గా ఉంటారని అన్నారు.మంచి ఆరోగ్యం పొందాలంటే ప్రతి దినం వ్యాయామం చేయాలని అన్నారు. వ్యాయామం చేసిన వారు రోగాలకు దూరంగా ఉంటారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాఫెడ్ డైరెక్టర్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణరాజు (పులిరాజు), నగర పంచాయితీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్‌మద్దిల వాసు,జరజాపుపేట వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి,పాండ్రంకి సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు,నల్లి బంగారు చంద్రశేఖర్,కనకల హైమావతి,మాత సంధ్య, మద్దిల శ్రీను,టిడిపి నాయకురాలు కింతాడ కళావతి,సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, వ్యాయామశాల నిర్వాహకులు కర్రి శ్రీనివాసరావు, తిరుమరెడ్డి సూర్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిజాలు చెప్పండి : ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నిజాలు చెప్పడం నేర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి ప్రజలను కోరారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గృహానికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే అర్హులై ఉండాలని అన్నారు. బీసీ కాలనీవాసులు కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని, మంచినీటి బోరుబావి ఏర్పాటు చేయాలని, కాలువలు కూడా నిర్మించాలని, వర్షాలు పడితే మురికినీరు మా గృహాల్లోకి చేరిపోతుందని దళిత మహిళలు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఇన్‌చార్జ్ ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ కె.పాపారావును ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు డోల జగన్ మాట్లాడుతూ గ్రామాల్లోకి ఎమ్మెల్యే పరిశీలకులు వచ్చినప్పుడు అందుబాటులో అధికారులు ఉండాలని, ప్రతి దానికి కేకలు వేయలేము మీరు సహకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.గౌరమ్మ, ఎంపిపి డి.వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఎపిఎం జి.శివునినాయుడు, ఎపిఓ జి.సత్యం నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, వైకాపా యువనేత దమలపాటి ఉమామహేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కె.ఎల్.ప్రసాదరావునాయుడు, ఎంఎల్ఎస్ అధ్యక్షులు పి.సుజాత, పార్టీ పట్టణ అధ్యక్షులు డి.లలితకుమారి, బి.లక్ష్మినారాయణ, బోగి లతా మణిక్య చంద్రశేఖర్, ఎంపిటిసి ఎం.హేమలత, నల్లబిల్లి సుహాసిని, మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు, భూకబ్జాలపై చర్యలు తీసుకోండి

### పోలీసు స్పందనలో బాధితుల మొర



విజయనగరం క్రైం ప్రభాత వార్త : జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. 45 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందనలో సిఐలు జే.మురళి, రుద్ర శేఖర్, జి.రాంబాబు, ఎస్ఐ వాసుదేవ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలి

సంతకవిటి (ప్రభాత వార్త) : మండలంలో గృహ నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో రఘునాథచార్య ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నింటికి బిల్లులు చెల్లించారు, ఎన్నింటికి ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉంది, ఎన్ని గృహాలు ఇంకా ప్రారంభం కావాల్సిందే అంశాలను పూర్తిస్థాయిలో నివేదిక రూపంలో అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా గృహ నిర్మాణాలు చేసుకున్న వారికి విడుదలవారీగా నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించాల్సిందని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాజకీయాలకు అవకాశం కల్పించవద్దని ఆయన ఆదేశించారు.



# మెగాస్టార్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్...

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిరంజీవి టీజర్, రవితేజ టీజర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాస్ పార్టీ సాంగ్ 28 మిలియన్ల వ్యూస్‌ను క్రాస్ చేసి రీల్ మేకర్స్‌కు ఫేవరేట్‌గా మారింది. ఇపుడు సెకండ్ సింగిల్ 'నువ్వు శ్రీదేవి. నేను చిరంజీవి'. మేకర్స్ విడు దలచేశారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మెగాస్టార్ తన గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌లతో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. చిరం జీవి స్టైలిష్‌గా ఉన్నారు. శ్రుతిహాసన్ రంగురంగుల చీరల్లో అద్భుతంగా ఉంది.. వారి జంట చూడముచ్చ టగా ఉంది.. మంచుతో కప్పబడిన లొకేషన్, మరో హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ యూరప్ లో పూర్తిచేసుకుని చిరంజీవి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.. వాల్తేరు వీరయ్య చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# అంచనాలకు మించి ఉంటుంది

## 'ధమాకా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా బాగుంటుందన్నారు. మీ టీం అంతా చాలా నమ్మకంగా ఉన్నామన్నారు.. నిర్మాతలు చాలా పాజిటివ్‌గా ఉంటారన్నారు. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాలను నిర్మిస్తారని అన్నారు. ఈనెల 23న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, రవితేజగారు గొప్ప స్ఫూర్తి అన్నారు. మేం కూడ ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా జర్నీని స్టార్ట్‌చేశామన్నారు. మొదటిసారిగా సోలోగా లార్జ్ కమర్షియల్‌గా ధమాకా చేశామన్నారు. తెలుగమ్మాయి శ్రీలీల ఈ సినిమాలోచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. బీమ్స్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, ఈచిత్రం అదిరిపోయేలా ఉంటుందన్నారు. డైలాగులు మామూలుగా ఉండవు అని అన్నారు. డబుల్ ఇంపాక్ట్‌గా ఉంటుందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకంతోఉన్నామన్నారు. కార్యక్రమంలో రచయిత ప్రసన్నకుమార్, దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, వివేక్ కూచిభొట్ల, అభిషేక్ అగర్వాల్, బీమ్స్ సిసిరోలియో, ప్రముఖ దర్శకుడు మారుతి, సముద్రఖని, హైపర్ ఆది, దర్శకుడు శ్రీవాస్ తదితరులు మాట్లాడారు.

# 'మంచి చిత్రానికి దక్కిన విజయమిది'

ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ హీరోహీరోయిన్లుగా సీనియర్ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ , సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం శాసనసభ.. తాజాగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై తులసీరామ్ సాప్పని , షణ్ముగం సాప్పనిలు నిర్మించారు.



వేణు మడికంటి దర్శకత్వం వహించారు. ఈసినిమా ప్రేక్షకుల ఆదరణ పొందటంతో యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మంచి సినిమాను ప్రేక్షకులు వదులుకోరు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఇది నా దశాబ్దాల నట జీవితంలో చూసిన అనుభవం అన్నారు. ఈచిత్రానికి విడుదలైన మూడో రోజుకు 60 థియేటర్లు పెరిగాయంటే ఊరికే కాదు అన్నారు. సినిమా అందరికీ నచ్చితేనే థియేటర్స్ పెంచుతారన్నారు.. నారాయణస్వామి పాత్రలో నా నటనకు పేరొచ్చిందంటే దానికి మొదటి కారణం రచయిత, తర్వాత దర్శకుడు క్రెడిట్‌లో మూడోస్థానం నాది అని అన్నారు. కార్యక్రమంలో కథ, మాటలు అందించిన రాఘవేంద్రరెడ్డి, దర్శకుడు వేణు మడికంటి, నటుడు భూషణ్, హీరో ఇంద్రసేన, నటులు అనీష్ కురువిల్లా, అమిత్, దిల్‌రమేష్, సినిమాటోగ్రాఫర్ మురళి తదితరులు మాట్లాడారు.

# 'ఎర్ర గుడి' ప్రారంభం

1990ల్లో సామాజిక స్థాయి బేదాలు, పరువు హత్యలు ప్రేమికుల పాలిట శాపాలుగా నడస్తున్న కాలంలో కట్టు బాట్లకు,సంప్రదాయాలకు, ప్రేమ అతీతమైందని అమ్మవారే సాక్షిగా నిలిచి గెలిపించిన సరికొత్త ప్రేమ కథ ఇది.. అన్విత ఆర్ట్స్ వారి ఎర్రగుడి చిత్రం ప్రారంభోత్సవం సోమవారం అన్నపూర్ణ స్టూడి యోస్‌లో ప్రారంబ మైంది.. హీరో వెంకట్ కిరణ్, హీరోయిన్ శ్రీజిత ఘోష్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ జెవిఆర్ కెమెరా స్విచ్చాన్‌చేశ్యారు.. సీనియర్ దర్శక ,నిర్మాత తమ్మా రెడ్డి భరద్వాజ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. దర్శకుడు సంజీవ్ మేగోటి మాటాడుతూ, ఈచిత్రం లవ్, సెంటిమెంటన, స్పిరిట్యూవల్ అంశాలతో ఉంటుందన్నారు. 1975 ప్రాంతంలో కథ మొదలై 1992తో పూర్తవుతుందన్నారు. గ్రామీణ నేపథ్యంలో అమ్మ వారి చుట్టూ అల్లుకున్న ప్రేమకథ అన్నారు. అందరి సహకారంతో ఈచిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తిచేస్తామన్నారు.. హీరో వెంకట్ కిరణ్ మాట్లాడుతూ,ఒక పవర్‌ఫుల్ స్టోరీలో హీరోగా చేసే అవకాశం కల్పించినందుకు మేకర్స్‌కు ధన్యవా దాలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీజిత ఘోష్, నటుడు సమ్మెట గాంధీ, నిర్మాణ సారధి ఘంటా శ్రీనివాసరావు, లైన్ ప్రొడ్యూసర్ ఆర్‌డి ఎస్, అతిథిగా విచ్చేసిన నిర్మాత జెవిఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గోరెంట శ్రావణి మాట్లాడారు.



# అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు

## నార్త్ అమెరికా సీమ ఆంధ్రా అసోసియేషన్ ఏర్పాట్లు



2023లో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా లెజండరీ దివంగత నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవం కోసం ఎన్‌జెలోని ఎడిసన్ సిటీలో ఒక ప్రధాన భూమి ని కేటాయించటానికి ఎడిసన్ సిటీ మేయర్ సమ్మతి తెలిపారని నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ పేర్కొంది. ఇటీవల ఎడిసన్ నగరం ఒక నిర్దేశిత ప్రాంతంలో ప్రపంచ నాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేయటానికి చొరవచూపింది.. మెజారిటీ తెలుగువారు తమ యుఎస్ ప్రయాణాన్ని సిటీ ఆఫ్ ఎడిసన్ నుంచి ప్రారంభించారు. న్యూయార్కన్క నగరంలో చాలా మంది తెలుగువారి పనికి అతిథ్యం ఇస్తున్నారు.. లెజెండరీ ఎన్టీఆర్‌కు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ తమ హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. భారతీయ చలనచిత్రంలో ప్రముఖ నిర్మాత, వ్యవస్థాపకుడు టిజి విశ్వప్రసాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంలో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసనన సిటీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి పాదనను తీసుకున్నారు.. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ గొప్ప ఆలోచన యునైటెడ్ స్టేట్స్‌లోని మిలియన్ల మంది తెలుగు అభిమా నులను ప్రేరేపించింది. వారు ఈ గొప్ప ఆలో చనకు తమ మద్దతు అందించారు.. ఎడిసన్ మేయర్ సామ్ జోషి ప్రతిపాదనను సమీక్షించిన తర్వాత అంగీకరించారు విగ్రహాన్ని స్థాపించ టానికి నగరంలో సరైన స్థలం కోసం వెతక మని ఆయన తన బృందాన్నిన ఆదేశించారు.. మేయర్ సామ్ జోషి ఎడిసన్ నగరంలో భారత దేశానికి చెందిన మొదటి మేయర్.. ఎన్‌జె గవర్నర్ ఫిల్ మర్ఫీచే నియమింపబడిన సాకేత చదలవాడ, కమీషనర్ -న్యూజెర్సీ స్టేట్ ఆసి యన్ అమెరికన్ మరియు పసి ఫిక్ ద్వీప వాసుల కమిషన్, మరియు ఎడిసన్ న్యూజెర్సీ నగరానికి చెందిన సాంస్కృతిక ,కళా కమిటీ సభ్యుడు ఉజ్వల్ కుమార్ కస్త్రాల, మేయర్‌తో కలిసి భూమి గుర్తింపును అమలు చేయటానికి కృషిచేస్తున్నారు.. ఈ విగ్రహానికి అనుమతులు సానుకూలంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ ద్వారా నిధులు సమకూర్చటంతో పాటు నిర్వహించనుంది.. ఎడిసన్ నివాసితులు సహా యునైటెడ్ స్టేట్స్‌లోని అనేక మంది నివాసితులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.



ఇందులో శ్రీ అట్లూరి, స్వాతి అట్లూరి, నాసా, తానా సంస్థ ముఖ్యంగా అంజియ చౌదరి తానా అధ్యక్షుడు, మరియు రవి పొట్లూరి తానా 2023 కన్వెన్షన్ చైర్‌కు చెందిన పలువురు వాలంటీర్లు ఉన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహసిత్తున్నారు. ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ముందుండి యుఎస్ఎ లోని లెజెండ్ ఎన్టీఆర్ విగ్రహం ద్వారా తెలుగు సినిమా వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంచేస్తున్నారు.




# 50 ఏళ్లు నిండిన వాశిరాజు 'కాలం మారింది'

మనుషులందరూ ఒకటే. కులమత బేధాలు లేని సమాజమే ఆదర్శంగా 1972లో సీనియర్ జర్నలిస్టు , జాతీయ అవార్డుల గ్రహీత వాశిరాజు ప్రకాశం నిర్మించి అత్యంత విజయవంతంగా అదే ఏడాది డిసెంబర్ మాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేసిన చిత్రం 'కాలం మారింది'.. ఈచిత్రం 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నేటికీ ఈచిత్రం ప్రజాదరణ పొందటం తనకు ఆనందకరమని నిర్మాత తెలిపారు. ఈ కథాంశాన్ని ఆ రోజుల్లో చాలా మంది అగ్రశ్రేణి హీరోలు నిరుత్సాహ పరిచినా,, తాను సమాజ శ్రేయస్సుగా, మానవతా పరి మళమే లక్ష్యంగా నిర్మించినట్టు నిర్మాత వాశిరాజు ప్రకాశం తెలిపారు. ఆబాల గోపాలానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.. 50 సంవత్సరాల క్రితమే కాలం మారింది.. నిర్మాణంలో చక్కని ప్రోత్సాహం అందించిన దర్శకుడు విశ్వనాథ్‌గారికి హీరో, హీరోయిన్లు శోభన్‌బాబు, శారద తదితర తారాగణానికి నిర్మాత తెలియజేస్తూ.. ఈచిత్రం అపుడే చెన్నై అశోక హోటల్‌లో వైభవంగా ప్రసిద్ధ తమిళ హీరోలు శివాజీ గణేశన్ అధ్యక్షుడిగా శత దినోత్సవం జరుపుకున్న వేడుకను జ్ఞాపకం చేశారు.. ఆర్థికంగా విజయం అందించిన కాలం మారిది 1974 ఆగస్టు 25న రవీంద్ర భారతిలో అలనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతులమీదుగా మూడు నంది పురస్కారాలు అందుకోవటం సినీ చరిత్రలో ఒక వెలుగుదీపం అన్నారు. ఈ 50 సంవత్సరాల విజయోత్సవాన్ని ఈ జనవరి మాసంలో హైదరాబాద్ కేంద్రంగా రవీంద్రభారతి ప్రధాన కళామండపంలో అతిరథ మహారథుల సమక్షంలో నిర్వహించే సన్నాహలు చేస్తున్నామన్నారు.. దళిత సంక్షేమ సందేశాన్ని ఒక మాధ్యమంగా అందిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధానమైన ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి నట్టు తెలిపారు. ఈ దళిత సంక్షేమ ఉద్యమానికి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని మంత్రి మహమ్మద్ అలీ, కొప్పుల ఈశ్వర్‌లకు నిర్మాత కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పూజ్యబాపూజీకి ఈచిత్రం అంకితం చేశామని అన్నారు.



# ఎన్నికల డేట్ ప్రకటించకుండా తెలుగు నిర్మాతల మండలి కాలయాపన

నాలుగేళ్లుగా కౌన్సిల్‌లో ఉన్న సభ్యులందరికీ జమ ఖర్చులు తెలియజేయకుండా, అలాగే రెండేళ్లకోసారి పెట్టాల్సిన తెలుగు నిర్మాతల మండలి ఎలక్షన్స్ నాలుగు సంవత్సరాలైనా కూడ నిర్వహించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని కౌన్సిల్‌లోని కొందరు నిర్మాతలు (సభ్యులు) ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో సోమవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్, రామకృష్ణ గౌడ్, గురురాజ్, యలమంచిలి రవిచందర్, రవీంద్ర గోపాల్, మిత్తాన ఈశ్వర్, డివి గోపాల్‌రావు, బాసూరి నాగరాజు, సి.వీరారెడ్డి, వరప్రసాద్‌లతో అనేక మంది నిర్మాతలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాటాడారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, 1998లో కౌన్సిల్ పుట్టిందన్నారు. అప్పటి నుంచి కూడ సిస్టమేటిక్‌గా రన్ అయ్యిందన్నారు. అయితే కౌన్సిల్‌లోని ఒక వ్యక్తి ప్రవేశించినప్పటి నుంచి సిస్టం గాడితప్పిందన్నారు. నేనే రాజును, నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది అమలు చేయాల్సిందే. అనే విధానం మొదలైందన్నారు. కౌన్సిల్ బైలా ప్రకారం ఏడాదికి ఒకసారి మెంబర్స్‌కు లెక్కలు సబిమిట్ చేయాలన్నారు. ప్రస్తుతం మాకు లెక్కలు చెప్పి మాకు నాలుగు సంవత్సరాలు అయ్యిందన్నారు. అలాగే ప్రతినెలా ఈసి మీటింగ్ ఉండాలన్నారు. ఇప్పటికే మేం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల ఆరు నెలలు అయినా కూడ 10 మీటింగ్‌లు కూడ పెట్టలేదన్నారు.. వారి ఇష్టానుసారంగా ఇష్టం వచ్చినట్టు చేస్తాం అనేటటువంటి తీరు వ్యవస్థకు మంచిది కాదన్నారు.. అందుకనే దీన్ని మేం వ్యతిరేకిస్తున్నామన్నారు.. ఎలక్షన్ జరపాలని మేం అధ్యక్షుడు కల్యాణ్ గారికి ఈ విషయం తెలియజేస్తే వారు జనరల్ బాడీ మీటింగ్ పెట్టారన్నారు.. వారు మాతో 15 రోజుల్లో ఎలక్షన్ స్టార్ట్‌చేస్తామని చెప్పారని, అయితే వారు చెప్పిన తర్వాత మూడు నెలలైనా కూడ ఇప్పటికీ ఎలక్షన్ ప్రాసెస్ స్టార్ట్‌చేయలేదన్నారు. డేట్ ఫిక్స్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నిర్మా తలకు ఒక ప్రధానమైన సమస్య డిజిటల్ ప్రొవైడర్స్.సింగిల్ స్క్రీన్స్‌ల్లో ఇప్పటికే ఏషియన్ చార్జెస్ బలవంతంగా వసూలుచేస్తూ నిర్మా తలను డిస్ట్రిబ్యూటర్స్ ఇబ్బంది పడుతున్నా రన్నారు. చాలా మల్టిపుల్ థియేటర్లలో ఓనర్లకు సర్వర్లు ఉన్నప్పటికీ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు నుంచి విపిఎస్ చార్జీలు వసూల పేరుతో దారుణమైన దోపడీ చేస్తున్నారన్నారు. థియేటర్స్ గుత్తాధిపత్యం ఒకవైపు, డిజిటల్ ప్రొవైడర్స్ గుత్తాధిపత్యం మరోవైపుతో మమ్మల్ని దోచుకుంటున్నారన్నారు. ఈ విధానాన్ని మార్చుకుని ఇండస్ట్రీ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని తాము కోరుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో నిర్మాత యలమంచిలి రవిచందర్ తదితరులు మాట్లాడారు.

-ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్.. - హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో నిర్మాతలు ధర్నా




# టిటిడి బోర్డు సభ్యునిగా 'దాసరి' ప్రమాణస్వీకారం

టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుని గా ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్ కుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయం లోని బంగారు వాకిలి చెంత ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం దాసరి కిరణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకన్నారు. తదుపరిరంగనాయకుల కల్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు , చిత్రపటాన్ని దాసరి కిరణ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ కస్తూరిబాయి, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోర్డు సభ్యుడు దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సేవ కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు బోర్డు సభ్యుడిగా సేవచేసుకునే భాగ్యం కల్పించినందుకు ఆయనకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. 15ఏళ్లుగా సిఎంగారితో ప్రయాణం చేస్తున్నానని, నా విధేయతను గుర్తించి స్వామి వారి సేవ చేసుకునే అదృష్టం కల్గించిన సిఎం జగన్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇవో ధర్మారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



## అభివృద్ధి పనులపై సిఎంతో సుధీర్ఘ చర్చలు జరిపిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



తాడపల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సోమవారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై సుధీర్ఘ సమీక్ష జరిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం గురించి సిఎం వద్ద ప్రస్తావించగా సుమారు 25 కోట్ల రూపాయలను ఈ నెలలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని సిఎం హామీ ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వీటితో పాటు మెళియాపుట్టిలో మినీ ఐటిడిఎని నిర్మిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా 2018 సంవత్సరంలో మెళియాపుట్టి మండలంలో తిత్లీ తుపాన్ సమయంలో నష్టపోయిన బాధితులు ఆనాడు తమకు న్యాయం చేయమని కోరగా, మండలానికి సంబంధించిన సుమారు 120 మందిపై నాటి ప్రభుత్వం మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అక్రమంగా వారిపై కేసులు బనాయించారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి వివరించి బాధితులపై అక్రమంగా బనాయించిన కేసులను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగనన్నకు పూలమొక్కను ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు.

## పొలంబడి కార్యక్రమం



ఆమదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలం జరజామ్ పంచాయతీ గొలివివానిపేట గ్రామంలో నాలుగో వారం పొలంబడి కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ రబీ సీజన్‌లో వేసుకునే పంటల్లో పూర్తిగా సస్యరక్షణ పద్ధతులు ఏ విధంగా చేపట్టాలో మరియు ఒకే పంట కాకుండా అంతర పంటలు సాగు అలాగే పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పంటలకు ఏ విధంగా ఉపయోగించాలో అన్న అంశాలపై రైతులకు క్షుణ్ణంగా సిబ్బంది లక్ష్మనాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, హరేరామ, సర్పంచ్ ప్రతినిధి గొలివి రామకృష్ణ, సిమ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

పలాస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గం పరిధిలో పార్టీ నాయకులతో కలిసి పలు పరామర్శ కార్యక్రమాల్లో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. మందస మండలం బెల్లుపటియాగ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన దువ్వ శ్యాంసుందరరావు మాజీ ఎంపిపి పెద్దకర్మ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. బిఎస్‌పురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన తామాడ పార్వతి కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హరిపురం, వీరభద్రపురం గ్రామంలో మృతి చెందిన పూలారి రూపావతి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామ సచివాలయం పరిధిలో నాగల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నామినీ అయిన నాగల గోపమ్మకు సర్పంచ్, ఎంపిటిసి, సంక్షేమ సహాయకురాలు వైఎస్సార్ బీమా సహాయం కింద లక్ష రూపాయలు పాలసీలో భాగంగా అంత్యక్రియలు నిమిత్తం పది వేలు అందజేశారు. దేవునాల్తడ గ్రామ పెద్దలు బుడగట్ల రాజారావు భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యం కారణంగా వైద్యం తీసుకుంటున్న దేవునాల్తడ గ్రామస్తులు చింతల దాలమ్మను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.

## రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు నరేష్

కవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పొల్లాయి నరేష్ ఎంపికయ్యారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పొల్లాయినరేష్ శ్రీకాకుళం జిల్లాలో అండర్ 17 విభాగంలో షటిల్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచాడు. దీంతో నరేష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. త్వరలో కడపలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీకాకుళం జిల్లా నుంచి పోటీల్లో దిగుతున్నాడు. ఇందుకు గాను ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన పొల్లాయినరేష్‌కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్.విశ్వనాధం, పీడీ రమణతో పాటు కవిటిపంచాయతీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉషోదయ యువజన సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## సెమిస్టర్ విధానంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం

### -వైసీపీ నాయకులు ప్రొఫెసర్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పాఠశాల విద్యలో సెమిస్టర్ విధానం నిర్ణయం వలన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో అన్నారు. వచ్చే సంవత్సరం నుంచి 9వ తరగతి వరకు రెండు సెమిస్టర్లు, 1–5 తరగతులకు మూడు సెమిస్టర్లు, అలాగే 2024–25 కల్లా 6–10 తరగతులకు మొత్తం కూడా సెమిస్టర్ విధానం అమలు చేసేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గి మెరుగైన విద్యాబోధన, అభ్యాసన జరగడమే కాకుండా విద్యార్థులు ఎన్నో ఆధునాతన సబ్జెక్టులను నేర్చుకోవడానికి వీలు కలుగుతుందని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ విధానంతో విద్యార్థులు కొత్త సబ్జెక్టులు నేర్చుకోవడమే కాకుండా, తమకు నచ్చిన విభాగాలలో పాఠశాల విద్య నుండే ప్రావీణ్యత సంపాదించే అవకాశం ఉంటుందని రవికుమార్ అన్నారు. సమాజంలో గల అవినీతి, పేదరికం, వెనుకబాటుతనం, అంటరానితనం లాంటి ఎటువంటి రుగ్మతలైనా కేవలం విద్య ద్వారానే రూపు మాపగలమని బలంగా నమ్మిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో విద్యా విధానంలో సమూలమైన మార్పులు తీసుకు వచ్చి, భావితరాలకు విలువలతో కూడిన మంచి విద్యను అందించాలనే అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపడుతున్నారని, నాడు–నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద, పూర్తిస్థాయి ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలు ద్వారా ప్రాధాన్యత ఇచ్చి మన రాష్ట్రంలో గల విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తున్నారని చింతాడ రవికుమార్ అన్నారు. జగనన్న ఏ కార్యక్రమం చేసినా విమర్శించే టీడీపీ, జనసేన మరియు ఎల్లోమీడియాలు ఈ విషయంలో చేసే విష ప్రచారం వలన విద్యార్థులు నష్టపోతారని, ఈ విష ప్రచారాలను ప్రజలు నమ్మనవసరం లేదని చింతాడ రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు.


## పరుగుపందెంలో ద్వితీయస్థానంలో నిలిచిన లిఖిత

సొంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పలాస మండలం బ్రాహ్మణతర్లాలో జరిగిన జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో సొంపేట మండలం ఇసకలపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని వి.లిఖిత ఉత్తమ ప్రతిభ కనబర్చి వంద మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థిని ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.మనీసా, ఉపాధ్యాయ సిబ్బంది టి.మురళి, పి.కుమారస్వామి, పి.మురళీధర్, ఎల్.రాజారావు, ఎస్.కిషోర్, డి.రవి అభినందించారు.

## జిల్లాస్థాయిలో సిరిపురం విద్యార్థి ప్రతిభ

మందస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా గణిత ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్షలో పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి జగన్నాథ్‌పండా పాత ఒడియా విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలోను, అదే విధంగా 9వ తరగతి విద్యార్థిని రాధా గౌడ కూడా జిల్లా స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి ఆదివారం జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. వారిని సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.విశ్వనాథం, గణిత ఉపాధ్యాయులు సింహాచలపతి, గవ్వ భీమారావుల ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సోమనాథ్, కరుణాకర్, సుశాంతకుమార్ రౌళో, తుంబేశ్వర చౌదరి, నారాయణరావు, బాబూరావు, శశి, తనూజ, మోహనరావు, రమణారావు, వేణుగోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరపాలంటూ కలెక్టర్‌కు వినతి

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 1 పంచాయతీలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలంటూ సర్పంచ్ అదపాక శంకరరావు జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో సోమవారం జరిగిన స్పందనలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సర్పంచ్ శంకరరావు కలెక్టర్‌కు కలిసి నూతన పంచాయతీ ఆవిర్భావం వివరాలను తెలిపారు. నిర్వాసిత గ్రామపంచాయతీ మెట్టూరు బిట్ 1లో కృష్ణాపురం పెద్ద సంకిలి, బర్రిపేట, పాడలి తదితర గ్రామాల్లో సుమారు 2250 జనాభా కలిగి ఉన్నప్పటికి ఇంత వరకూ ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం రాలేదన్నారు. దీంతో ఇక్కడి ప్రజలు అన్ని రకాలుగా అసౌకర్యానికి గురౌతున్నారని తెలిపారు. ఇది వరకు గతంలో మెట్టూరు బిట్ 1కు వచ్చిన చాలా ప్రభుత్వ భవనాలు మెట్టూరు గ్రామంలో నిర్మాణం జరిగాయని పేర్కొన్నారు. అనంతరం మెట్టూరు బిట్ 1 పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ అదపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామసభ ఏకగ్రీవ తీర్మానంతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరరావు వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి

గార, డిసెంబర్ 19 ప్రభాతవార్త



క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని ఎంపిపి గొండు రఘురాం అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా గార హైస్కూల్‌లో సర్పంచ్ మార్పు పృద్వీరాజ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలు ప్రారంభించిన అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొండు కృష్ణమూర్తి, పీస శ్రీహరి, టి.అప్పారావు, మార్పు మన్మధరావు పాల్గొన్నారు.

## ప్రతిఇంటికి తాగునీరు

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాగునీరు అందివ్వడమే లక్ష్యమని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. కోటబొమ్మాళి పంచాయతీ పరిధిలోని మంచాలపేటలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావు, ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, వార్డు సభ్యులు పంచిరెడ్డి కృష్ణమూర్తి, పండిట్ గోవిందరావు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పాతపట్నం... కొత్తపట్నం చేస్తా... : ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి, స్థానికేతలను పారద్రోలి, స్థానికేతరులను పాతపట్నంలో అడుగు పెట్టకుండా, పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి అవిరాల కృషి చేస్తానని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు స్థానిక ప్రైవేటు ఫంక్షన్‌హాలులో ఎంజీఆర్ అభిమాన సంఘాలతో సమావేశమై పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ సాక్షిగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాను పోటీలో ఉంటానని తన అభిమానులు ఎదుట ప్రమాణం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ఒకే కుటుంబం రాజకీయాలు నియోజకవర్గంలో సాగిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అప్పుడప్పుడు స్థానికేతర్లు వచ్చి ఒక్క ఛాన్స్ చూసి వెళ్లిపోతున్నారని, కావున ఇప్పటికైనా ఎంజిఆర్ సంఘాలు నూతన సంవత్సరంలో ఐదు మండలాల్లో అన్ని పంచాయతీల్లోని అన్ని కుగ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చైతన్యపర్చి ప్రజల్లో మార్పు తెచ్చి వరాసత్వ రాజకీయాలకు, స్థానికేతర్లుకు స్వస్తి పలికి సామాన్య కుటుంబం నుంచి సామాన్యులుగా గత 12 ఏళ్లుగా నియోజకవర్గంలో చేపట్టన పలు సామాజిక సాంఘిక కార్యక్రమాలను తెలియజేయాలని ఎంజిఆర్ అభిమానులు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. విద్య వైద్య రంగాల్లో మెరుగుపరుస్తూ త్రాగు, సాగునీటి వసతులు కల్పిస్తూ మెరుగైన రవాణా సౌకర్యం, రహదారులు ఏర్పాటు, సామాన్యునికి కావల్సిన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పెండింగ్‌లో ఉన్న పనులను ప్రభుత్వం ద్వారా, అధికారుల ద్వారా, కొన్ని తన సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పాతపట్నంని కొత్తపట్నంగా మార్పు తేవడమే ప్రతి ఒక్క అభిమాని చేయవల్సిన పనిగా నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త, ఆ కుటుంబాల బాధ్యత. అతి దగ్గరలో వైసిపి నుంచి పలువురు నాయకులు తనకు మద్దతు ఇస్తారని బాహాటంగా ప్రకటించారు. అంతే కాకుండా టీడీపీలో ఉన్న కలమట అనుచరులు పలువురు టచ్‌లో ఉన్నారని తెలిపారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను సామాన్యులుగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై ఓట్లును అభ్యర్థిస్తానని ఎంజిఆర్ అభిమాన సంఘాలతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు.

## వక్తృత్వ, వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

హిరమండలం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రమైన హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు వినియోగదారుల కమిషనర్ల సమస్యల పరిష్కరించడం అనే అంశంపై సోమవారం నిర్వహించన వక్తృత్వ, వ్యాసరచన పోటీలకు మంచి స్పందన వచ్చింది. ఎక్కువ మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం హిరమండలం వినియోగదారుల అధ్యక్షుడు ఏవి సురేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. జూనియర్స్ విభాగం సీనియర్స్ విభాగానికి ఈ పోటీలను నిర్వహించామని ఏవిసురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల కార్యదర్శి గొర్లె సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు కాంతి రాజు, సుజాత పర్యవేక్షణలో పోటీలు జరిగాయి

## అగ్నిప్రమాద బాధితురాలకు ఆర్థిక సహాయం అందించిన ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం లక్ష్మినరసిపేట మండలం మల్లిఖార్జునపురం గ్రామానికి చెందిన బొడ్డేపల్లి వరహాలమ్మ ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయి నిరాశరాలైన బాధితురాలికి ప్రముఖ సామాజికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు పరామర్శించారు. బాధితురాలికి ఆర్థిక సహాయంతో పాటు దుప్పట్లు, రైస్ ప్యాకెట్ పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. బాధితురాలితో మాట్లాడుతూ మీకు అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కోవిలాపు కృష్ణమాచార్య, అంపిలి పోలినాయుడు, ఎంజిఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, కొంచాల బాలకృష్ణ, మక్కా రమణమూర్తి, పంగ కృష్ణారావు, భోగాపురం వెంకటేష్, లక్ష్మి,నర్సపేట ఎంజిఆర్ యువసే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు అరికట్టేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు



పాతపట్నం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సహజంగా ఒరిస్సా ఆంధ్ర సరిహద్దులో శీతాకాలం సీజన్‌లో సంక్రాంతి వేళలో అంతరాష్ట్ర దొంగల ముఠాలు తిరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలుగా పాతపట్నం పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తూ రాత్రి వేళలో గస్తీ పెంపొందిస్తూ పగటిపూట వాహనదారులు విపరీతమైన వేగంగా ప్రయాణాలు చేస్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు గూర్చి తెలుసుకునేందుకు తద్వారా సీసీ కెమెరాలు నెంబరు ప్లేట్లు రికార్డు అవుతాయని అలాగే నేరగాళ్లను సులువుగా గుర్తించడానికి ఉపయోగపడతాయని పోలీసులు అధికారులు దీన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎస్సై ఎన్.కామేశ్వరరావు విధి నిర్వహణలో భాగంగా సిసి కెమెరాలు పరిశీలించడం, వాహనాలు తనిఖీలు చేపట్టడం పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టంతో పాతపట్నం ప్రజలు, పోలీసులు చేపట్టిన కార్యక్రమాలు పట్ల హర్షం వెలిబుచ్చారు.

## పశువులను రోడ్లపై వదిలేస్తున్న యజమానులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడ గ్రామంలో చాలా మంది పశువుల యజమానులు తమ పశువులను పశువుల శాలలో కట్టకుండా రోడ్లపై వదిలేస్తున్నారు. ఇలా వదిలేసిన పవువులు తమ పంట పొలాలను మేస్తూ నాశనం చేస్తున్నాయని పలువురు రైతులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ పనశువులు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రధాన రహదారుల్లో సంచరిస్తూ ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయి. ఒకొ క్కసారి పశువులు పోట్లాడుకోవడం వల్ల రోడ్డుకి అడ్డంగా రావడం వల్ల తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే టెక్కలి ప్రధాన రహదారిలో కూడా వదిలేసిన ఇలాంటి పశువులు రోడ్లను తమ స్థావరాలుగా మార్చుకుని సంచరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువులు కారణంగా ప్రమాదాలు జరగకుండా పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అక్రమ మైనింగ్ అడ్డుకోవాలి

కంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కంచిలి మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయని దాన్ని అధికారులు అడ్డుకోవాలని కంచిలి తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. సోమవారం తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందిస్తూ మండలంలో కొండలను కొంత మంది వ్యక్తులు ఇష్టానుసారంగా తవ్వకుంటూ కంకర వ్యాపారం సాగిస్తున్నారని ముఖ్యంగా రాత్రి వేళలో ట్రాక్టర్లు, భారీ డంపర్లుతో తరలిస్తున్నారని, కొంత మందికి ఈ కంకర కాసులు కురిపిస్తుందని అన్నారు. కొండల్లో తవ్వకాలు ఆపకపోతే పర్యావరణానికి ముప్పు కలుగుతుందని చెప్పారు. తహశీల్దార్ పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, తెలుగు యువత అధ్యక్షులు బుడ్డెపు కామేష్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బొడ్డ హరిబాబు, మద్దిల ఆనంద్, గుమ్మిడి వెంకటరావు, మాదిన ప్రదీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## వ్యవసాయశాఖపై మండలస్థాయి సమావేశం

మెళియాపుట్టి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తుందని ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పిటిసి ఎండయ్య అన్నారు. రబీసీజన్‌లో వేసిన పంటలకు పంట నమోదు ప్రతి రైతు చేసుకోవాలని కోరారు. జాతీయ ఆహారభద్రత మిషన్ కార్యక్రమంలో రాగి, పొద్దుతిరుగుడు విత్తనాలు రాయితీపై ఇవ్వడం జరిగిందని చెప్పారు. డ్రోన్స్ యంత్ర పరికరాలు రైతు భరోసా కేంద్ర పరిధిలో గ్రూప్ ప్రాతిపదికన ఇవ్వడం జరుగుతుందని రైతులు ఆసక్తి చూపి గ్రూపులుగా ఏర్పడాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ప్రాముఖ్యత మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామస్థాయిలో అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈ సంవత్సరం అమలయ్యే వివిధ పథకాలు గురించి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్రసచికిత్స నిర్వహించి రోగి ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు



శ్రీకాకుళం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాకుళంకు చెందిన లీలాకుమారి 45 సంవత్సరాలు పచ్చకామెర్లు తరచూ కడుపు నొప్పితో బాధ పడుతూ ఉండేవారు. ఆమెకు శ్రీకాకుళంలోని హాస్పిటల్‌లో కొన్ని రక్తపరీక్షలు, స్కాన్‌లు చేయగా ఆమెకు పిత్తావాహికలో రాళ్లు ఉండడం వల్ల ఇలా సంభవించిందని నిర్ధారించి విశాఖపట్నంకు రిఫర్ చేశారు. రోగి బంధువులు మెడికవర్ హాస్పిటల్‌లో డాక్టర్ శ్యాంప్రసాద్ వంశీ సర్జికల్ గ్యాస్ట్రో మరియు జిఐ ఆంకాలజీ సర్జన్ గురించి తెలుసుకుని రోగిని తీసుకుని వచ్చారు. డాక్టర్ శ్యాంప్రసాద్, వారి బృందం సుమారు ఆరు గంటలు కష్టపడి ప్లీహము యొక్క రక్తనాళంని కిడ్నీ యొక్క రక్తనాళంతో కలిపారు. దీని పిత్తవాహిక మీద పడిన ఒత్తిడి తగ్గి రోగికి కామెర్లు మరియు కడుపునొప్పి పూర్తిగా నయం అయ్యింది. రోగి బంధువులు మరియు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ శ్యాంప్రసాద్ వంశీని, డాక్టర్ల బృందానికి ఇటువంటి అత్యధునిక సదుపాయాలు కల్పించిన మెడికవర్ మేనేజ్‌మెంట్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కరువు

కంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను నడిపిస్తున్నామని చేస్తున్న ప్రకటనలు దిగువస్థాయిలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. కంచిలి మండలం పెద్దకొజ్జిరియా పంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడింది. ఉన్నత పాఠశాలకు మండలంలో మంచి పేరు ఉండేది. కాలక్రమేణా ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడడం వలనవిద్యార్థులకు అంతంత మాత్రమే విద్య అందడం వల్ల ఈ పాఠశాలలో చదవలేక వేరే ప్రాంతానికి తరలి పోతున్నారు. ఈ పాఠశాలలో 3 నుంచి 10వ తరగతి వరకు ఉండాల్సి ఉన్నప్పటికి కేవలం 4, 5, 9వ తరగతి మాత్రమే విద్యార్థులున్నారు. 3, 6, 7, 8 తరగతులకు విద్యార్థులు లేకపోవడంతో తరగతులు నిర్వహించడం లేదు. 4వ తరగతికి 5 మంది, 5వ తరగతి 3, 7వ తరగతికి 4 మంది విద్యార్థులు ఉంటున్నారు. అయితే ఈ పాఠశాలలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. పిఎస్, సోషల్ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉండడం వల్ల ఈ పంచాయతీలో పిల్లలు ఈ పాఠశాలలో చదవకుండా రెండు కిలోమీటర్ల దూరంలో గల వేరే పంచాయతీలో గల ఉన్నత పాఠశాలలకు నిత్యం చదువుకోసం వెళ్తున్నారు. ఉపాధ్యాయల కొరత విషయం మాజీ, తాజా సర్పంచ్‌లు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి అధికారులు స్పందన కరువైంది. సోమవారం ప్రభాతవార్త పాఠశాలను సందర్శించినప్పుడు పిఎస్ ఉపాధ్యాయుడు చాలా రోజుల నుంచి సెలవులో ఉన్నారని, సోషల్ చెబుతున్న ప్రధానోపాధ్యాయుడు బైరాగి మీటింగ్ పని మీద టెక్కలి వెళ్లారని అక్కడే తాత్కాలిక బోధనలు చేస్తున్న ఉపాధ్యాయుడు తెలిపారు. అసలే ఉపాధ్యాయులుకొరత మరోవైపు ఉన్న ఉపాధ్యాయులు పనులపై బయటకు వెళ్లిపోవడంతో చదువులు పూర్తిగా సాగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉన్నత పాఠశాలకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమిస్తే మరలా పాఠశాలకు పూర్వ వైభవం వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

## చదువులతో పాటు క్రీడలపైన దృష్టి సారించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థినిలు చదువులతో పాటు క్రీడల పట్ల దృష్టి సారించాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం కొత్తపేట గ్రామంలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థుల క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపిటిసి హనుమంతు గోవిందరావు, కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, పిట్ట శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి ఎస్.వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## 22వ వార్డులో ఉచిత వైద్య శిబిరం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో 215 మంది రోగులకు బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ స్వరూప్, జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయిరీతిష్ వైద్యపరీక్షలు నిర్వహించారు. పది మందిని శస్త్రచికిత్సల కోసం రిఫర్ చేయగా వీరిని ఉచిత బస్సులో తీసుకు వెళ్లనున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ నిత్యానంద పట్నాయక్, హెచ్ఎం నరేంద్రనాథ్‌పట్నాయక్, తెలుగుదేశం సీనియర్ పార్టీ నాయకులు కాళ్ల అర్జున్, భవానీ, చిరంజీవి, నర్తు సంతోష్, శ్రీధర్, డొంక శ్రీధర్, తదితరులు సేవలందించారు.

## సిఎం జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందస్తు 50వ జన్మదిన వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఎపి ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ చల్ల సుగుణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపిలు బోరపుష్ప, పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, సయ్యద్ సుల్తానా, బలివాడ ప్రకాష్ పట్నాయక్, నర్తు ప్రేమ్‌కుమార్, ఉప్పాడ రాజారెడ్డి, బీన ఢిల్లీరావు, ఆర్.చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలకృష్ణాపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బదకల మోహన్‌దాస్, కాళ్ల నారాయణ, బోరుభద్ర పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

జగనన్న తోడు పిఎం స్వనిధి రుణాలను సత్వరం పంపిణీ చేయాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ బివిడి దుర్గాప్రసాద్ కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలస్థాయి సంయుక్త బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ జరిగింది. పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది,సిసిలు, ఎపిఎంలు, మెప్మా సిబ్బంది, సిఓలు, మిషన్ మేనేజర్లు, బ్యాంక్ మేనేజర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్‌బిఐలో జగనన్నతోడు రుణాలు వెంటనే గ్రౌండింగ్ చేయాలని, పెండింగ్ లేకుండా చూడాలని కోరారు. బిసి కార్పోరేషన్ రుణాలు, పంట రుణాలు కూడా వేగవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ బెహరా పాల్గొన్నారు.

20-12Pg10:Layout 1 12/20/22 12:00 AM Page 1



# రెండో టెస్ట్: టీమిండియాకు భారీషాక్




**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరిగే రెండోటెస్టులో టీమిండియాకు భారీ షాక్ తగిలింది. గాయంతో ఒక స్టార్‌ప్లేయర్ ఔట్ అయ్యాడు. ఈనెల 22నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానునది. ఆ తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చినెలల్లో స్వదేశంలో

## గాయంనుంచి కోలుకోని కెప్టెన్ రోహిత్

ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్ ఆడాలి. బొటనవేలి గాయంతో తొలిటెస్టుకు దూరం అయిన రోహిత్‌శర్మ రెండో టెస్టుకు కూడా రావడంలేదని సమాచారం. రోహిత్ పూర్తిస్థాయిలో కోలుకోలేదని అందుకే రెండోటెస్టులో రోహిత్‌ను ఆడించకూడదనే ఉద్దేశంతో బిసిసిఐ ఉన్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ రోహిత్ గాయపడ్డాడు. బొటనవేలికి తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లి స్కాన్‌కూడా చేయించాడు.


ఇక ఆ వన్డేలో చివరిలో బ్యాటింగ్‌కు దిగి గాయంతోనే భారత్‌ను దాదాపుగా గెలిపించేంతపనిచేసాడు. రెండో వన్డే అనంతరం ముంబై చేరుకున్న రోహిత్ బొటనవేలి గాయానికి చికిత్స తీసుకున్నాడు. కోలుకోవడంతో బంగ్లాదేశ్‌కు వెళతాడని రెండో టెస్టులో ఆడతాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే తాజాగా రెండో టెస్టులోరోహిత్‌శర్మ ఆడటంలేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది భారత్ వేదికగా శ్రీలంక, ఆస్ట్రేలియా లాంటి జట్లతో సిరీస్‌లు ఉండటంతో పూర్తిగా కోలుకోకముందే రోహిత్‌ను ఆడించి రిస్క్‌చేయడం మంచిదికాదన్న ఉద్దేశ్యంతో మేనేజ్‌మెంట్ ఉందని సమాచారం. రోహిత్ రాకపోవడంతో స్టాండింగ్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్‌రాహుల్ మరోసారి కెప్టెన్‌గా ఉంటాడు. ఆతడికి డిప్యూటీగా పుజారా వ్యవహరిస్తాడు. రెండో టెస్టులో భారత్ సుమారుగా తొలిటెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలిటెస్టులో ఉమేష్‌యాదవ్, అశ్విన్ కోహ్లీ, రాహుల్‌లు మాత్రమే పేలవ ప్రదర్శనచేసారు. అశ్విన్ బ్యాటింగ్‌లోమెరిసినా బ్యాటింగ్‌లో తేలిపోయాడు.

# పాక్‌నుముప్పతిప్పలు పెట్టిన యువ స్పిన్నర్

## ఇంగ్లండ్‌జట్టులో పాక్‌మూలాలున్న స్పిన్నర్ రహ్మాన్




**కరాచి:** పాకిస్థాన్‌తో కరాచి వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో పర్యాటక ఇంగ్లండ్ విజయం వైపు సాగుతోంది. మూడు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో తొలి రెండు టెస్ట్‌లు నెగ్గిన ఇంగ్లండ్ మరో 55 పరుగులు చేస్తే మూడో టెస్ట్‌లోనూ విజయం సాధించి పాకిస్థాన్‌ను వారి గడ్డపైనే క్లీన్‌స్వీప్‌చేస్తుందనేది ఖరారయింది. మూడో రోజు ఆటలో పాకిస్తాన్ మూలాలున్న ఇంగ్లండ్ యువ స్పిన్నర్ రెహ్మాన్ అహ్మద్ ఆతిథ్య దేశాన్ని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. రెహాన్ 5/48 ధాటికి పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 216 పరుగులకే ఆలౌట్ అయి ప్రత్యర్థి ముందు 167 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంచింది. ఛేదనలో మూడో రోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 112 పరుగులుచేసి విజయానికి అతిసమీపంలో ఉంది. మరో రెండురోజుల ఆటమిగిలి ఉండటంతోపాటు చేతిలో ఎనిమిది వికెట్లు ఉండటంతో ఇంగ్లండ్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం అవుతోంది. రెహాన్‌తోపాటు జాక్‌లీచ్ 3/72, జోరూట్1/31, మార్క్‌వుడ్1/25తో రాణించడంతో పాక్ రెండో ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే కుప్పకూలింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 54, సౌద్ షకీల్ 53 మాత్రమే అర్ధసెంచరీలతో రాణించారు. ఛేదనలో ఎదురుదాడికి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు జాక్‌క్రాలే 41, బెన్‌డకెట్ 50తో బోణీచేసారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 87 పరుగులజోడించిన తర్వాత క్రాలేను అబ్రార్ అహ్మద్ పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన రెహాన్ అహ్మద్ 10ని కూడా అబ్రార్ క్రీజునుంచి పంపించేసాడు. మూడోరోజు ఆటముగిసే సమయానికి డకెట్‌కు జతగా స్టోక్స్ పది పరుగులతో క్రీజులో ఉన్నాడు. అంతకుముందు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 304 పరుగులు చేయగా ఇంగ్లండ్ 354 పరుగులుచేసి 50 పరుగుల కీలక ఆధిక్యం సాధించిన సంగతి తెలిసిందే. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 78, అఘా సల్మాన్ 56 అర్ధసెంచరీలతో రాణించగా ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీబ్రూక్ 111 పరుగులు,ఒలి పోప్ 51, బెన్‌ఫోక్స్ 64పరుగులుచేసి సెంచరీ, హాఫ్‌సెంచరీలతోరాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్‌లీచ్‌నాలుగు, రెహాన్ అహ్మద్ రెండు, మార్క్‌వుడ్, రాబిన్సన్, రూట్ తలోవికెట్‌తీసారు. పాక్‌బౌలర్లలో అబ్రార్ అహ్మద్, నౌమాన్ ఆలీ చెరోనాలుగు వికెట్లు సాధించారు.



## ఎంబాపె ఆటకు ఫ్రాన్స్ ఫ్యాన్స్ ఫిదా!

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ విజేత అర్జెంటీనా జట్టులో లియోనల్ మెస్సీకే అగ్రశ్రేణి బూస్టప్ లభిస్తే ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపెను ఆదేశ ఫుట్‌బాల్ అభిమానులతోపాటు ప్రజలు కూడా హారతులు పడుతున్నారు. ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్‌మొత్తం ఫిదా అయింది. జట్టు రన్నరప్‌గా నిలిచిన తర్వాత ఎంబాపేను ఉద్వేగంగా దగ్గరకు తీసుకుని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఓదార్చిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో అర్జంటీనా ఆధి క్యాన్ని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తూ ఫ్రాన్స్‌ను తనదైన గోల్స్‌తో ముందుకునడిపించిన ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్ ప్రజ ఫిదా అయింది. పెనాల్టీని తొలిగోల్‌చేసిన వెనువెంటనే మరో గోల్‌చేయడంతో స్టేడియం మొత్తం ఫ్రాన్స్ అభిమానుల చప్పట్లతోను నినాదాలతోను దద్దరిల్లిపోయింది. ఎక్స్‌ట్రా టైమ్‌లోకూడా అర్జెంటీనా తరపున మెస్సీ మరో గోల్‌చేసి జట్టుకు ఆధిక్యం అందించాడు. ఇదేసమయంలో ఫ్రాన్స్ పని ఖాళీ అయిందనుకున్న సమయంలో ఎంబాపె తన మూడోగోల్‌చేసి స్కోరును మళ్లీ సమంచేసాడు. ఇలా ప్రపంచకప్ ఫైనల్‌లో హ్యాట్రిక్‌గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా ఫ్రాన్స్ ఎంబాపె రికార్డు సాధించాడు.

## బంగ్లాజట్టుకు గాయాల బెడద

**ఢాకా:** ఢాకాలోని మీర్‌పూర్ వేదికగా ఈనెల 22నుంచి ప్రారంభం అవుతున్న రెండో టెస్ట్‌నుంచి బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ సహా కీలక బౌలర్ ఎబాదత్ హొస్సేన్ తప్పుకున్నట్లు సమాచారం. గాయాలకారణంగా ఇద్దరూ తొలి టెస్ట్ రెండోఇన్నింగ్స్‌లో ఒక్కఓవర్‌కూడా చేయ లేకపోయారు. పక్కటెముకలు, భుజం నొప్పితో బాధపడుతున్న షకీబ్ తొలిటెస్ట్ అనంతరం గాయం తీవ్రతపెరగడంతో రెండో టెస్ట్‌నుంచి వైదొలిగేపరిస్థితి వచ్చింది. వెన్ను నొప్పితో బాధపడుతున్న ఎబాదత్ హొస్సేన్ ఫిట్‌గా లేకపోవడంతో ఆతడిని తప్పిస్తున్నట్లు బంగ్లాకోచ్ రస్సెల్ డొమింగో ప్రకటించాడు.



## ఐపిఎల్ వేలంలో ఆ నలుగురిపైనే

# ఆరెంజ్ ఆర్మీ ఫోకస్

**కోచ్చి:** ఐపిఎల్ మినీ వేలానికి ముందు భారీగా పర్సు ఖాళీచేసిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. కేన్ విలియమ్సన్, నికోలస్‌పూరన్; రొమేరియో షెపర్డ్ వంటి ఆటగాళ్లను వదిలేసింది. జట్టులోపాలను భర్తీచేసి మరింత బలంగాచేసే ఆటగాళ్లకోసం కావ్యమారన్ ఇపుడు ప్లాన్‌చేస్తోంది. నలుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ ఫోకస్‌పెట్టింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను ఎలాగైనా కొని జట్టుకెప్టెన్‌గా నియమించేందుకు యోచిస్తోంది. కేన్ విలియమ్సన్‌ను వదిలేసిన తర్వాత జట్టుకు లీడర్‌షిప్‌లేకపోవడంతో వేలంలోనే కొత్తకెప్టెన్ కొనుగోలుకు సన్‌రైజర్స్ నిర్ణయించింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఘోరంగా విఫలమైన మయాంక్ అగర్వాల్‌ను టాపార్డర్‌లో లోటుపూడ్చేందుకు సన్‌రైజర్స్ కొనుగోలుకు యోచిస్తోంది. బెన్‌స్టోక్స్‌ను కొనలేకపోతేమయాంక్‌ను కూడా వదిలేయకూడదని నిర్ణయించినట్లు సమాచారం. ఇక సన్‌రైజర్స్ బలం మొత్తం పేస్ బృందమే. జట్టులో నికార్సయిన స్పిన్నర్ లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్ పర్వాలేదనిపిస్తున్నా ఆతనికి గాయాల బెడద ఎక్కువ. ఈసమయంలో మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడిచేసే స్పిన్నర్‌కోసం సన్‌రైజర్స్ వెతుకుతోంది. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్‌జంపాను కొనుగోలుచేయాలని చూస్తోంది. ఇక పొట్టిఫార్మాట్‌లో బెస్ట్ స్పిన్నర్లలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒకడు. ఆతడిని కూడా కొనుగోలుకు సన్‌రైజర్స్ ఓనర్ కావ్యమారన్ యోచిస్తోంది. జంపా రషీద్‌లను తీస్తే స్పిన్ బౌలింగ్‌కూడా బలంగా ఉంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# భారత్, పాక్‌సిరీస్‌లకు కివీస్‌జట్టు ఎంపిక




**వెల్లింగ్టన్:** భారత్‌తో పోటీపడనున్న వన్డేజట్టును న్యూజిలాండ్ బోర్డుప్రకటిం చింది. అంతకుముందు అదే జట్టు పాకిస్థాన్ పర్యటనకు వెళుతుంది. అక్కడినుంచి కొందరుకీలక ఆటగాళ్లు స్వదేశానికి వస్తారు. వారితోపాటు న్యూజిలాండ్‌కోచ్ స్టెడ్‌బృందం కూడా స్వదేశం వస్తుంది. తర్వాత మిగిలిన జట్టు భారత్‌కువస్తుంది. ఇక్కడ టీమిండి యాతో వన్డేసిరీస్ ఆడుతుంది. ఇందుకోసం న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు రెండు వేరువేరు బృందాలను ప్రకటించింది. పాక్‌లో కివీస్ రెండు టెస్టులు ఆడుతుంది. టెస్టుకెప్టెన్సీకి స్టార్‌బ్యాటర్ కేన్‌విలియమ్సన్ వీడ్కోలు పలికినందున ఆసిరిస్‌లో వెటరన్ పేసర్ టిమ్ సౌథీ జట్టుకు కెప్టెన్సీ చేపడతాడు. ఆతర్వాత వన్డేసిరీస్‌లో మళ్లీ విలియమ్సన్ చేతికి పగ్గాలు వస్తాయి. పాకిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో కివీస్ తలపడుతుంది. అక్కడినుంచి కేన్ విలియమ్సన్, టిమ్‌సౌథీ తదితరులు స్వదేశం వెళతారు. ఈ సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టుకు వెటరన్ బ్యాటర్ టామ్ లాథమ్ కెప్టెన్సీ తీసుకుంటాడు. ఇక భారత్ పాకిస్థాన్ వన్డేసిరీస్‌లకు న్యూజిలాండ్ జట్టులో పాకిస్తాన్ వన్డేలకు కేన్ విలియమ్సన్ కెప్టెన్‌గా ఉంటాడు. టామ్ లాథమ్ భారత్ వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఫిన్ అలెన్, మైకేల్‌బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మాన్, డెఆన్ కాన్వే, జాకబ్ డఫీ, లోకీ ఫెర్గుసన్, మ్యాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, డారియల్ మిచెల్, హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్; హెన్రీ పిష్లే, ఐష్ సోథీ, టిమ్‌సౌథీ(పాక్ వన్డేలకు మాత్రమే) జట్టులోకి ఎంపికయ్యారు.

# వాణిజ్యం

# చెల్లింపులకు రూపాయి ఓకే

**శ్రీలంక, డిసెంబరు 19:** చాలా రోజులుగా భారత్ అంతర్జాతీయ చెల్లింపుల్లో రూపాయిని వినియోగించాలని యోచిస్తోంది. దీనికి అనేక కారణాలున్నాయి. ముందుగా డాలర్‌పై ఎక్కువగా ఆధారపడ దంతో రూపాయి విలువ అంతర్జాతీయ



మార్కెట్లలో రికార్డుస్థాయిలో కుప్పకూలింది. దీనికి తోడు స్నేహపూర్వకమైన దేశాల రూపాయి చెల్లింపులకు ఆసక్తి చూపడంతో

### ఆర్‌బిఐ స్పష్టీకరణ

భారత్ అడుగులు క్రమంగా అటువైపు పడుతోంది. శ్రీలంకలో భారతీయ రూపాయిని విదేశీ కరెన్సీగా పేర్కొనడానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆమోదం కోసం ఎదురు చూస్తున్నట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ శ్రీలంక తెలిపిన కొన్నిరోజుల తర్వాత భారత్ నుంచి గుడ్‌న్యూస్ వచ్చింది. సార్క్ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని సులభతరం చేయాలని, ప్రోత్సహించాలని శ్రీలకం ఆర్‌బిఐని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఆర్‌బిఐ నుంచి అంగీకారం రావడంతో వోస్ట్రో ఖాతాల పేరుతో ప్రత్యేక రూపాయి ట్రేడింగ్ ఖాతాలను ద్వీపదేశంలోని బ్యాంకులు తెరిచాయి. దీనికి ముందు భారత్-రష్యా కూడా వాణిజ్య చెల్లింపుల కోసం రూపాయిని వినియోగించాలని నిర్ణయించడంతో ఇప్పటికే అది ప్రారంభమైంది. శ్రీలంక పౌరులు ఇప్పుడు తమ వద్ద 10 వేల అమెరికన్ డాలర్లను భౌతికంగా కలిగి ఉన్నట్లయితే మన కరెన్సీ ప్రకారం వారు 8,26,823 భారత్ కరెన్సీని కలిగి ఉండవచ్చని అర్థం. ఈ ప్రకారం శ్రీలంక, ఇండియా వ్యాపారాలు పరస్పరం వాణిజ్య చెల్లింపుల కోసం ఇకపై అమెరికన్ డాలరలకు బదులుగా భారతీయ రూపాయలను ఉపయోగించవచ్చు. ఈ యేడాది జులై నుంచి భారత ప్రభుత్వం డాలర్లకొరత ఉన్న దేశాలను రూపాయి సెటిల్‌మెంట్ విధానంలోకి తీసుకురావాలని చూస్తోంది. ఈ విధానం పరస్పరం లాభాన్ని చేకూరుస్తుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు రష్యాతో రూపాయల్లో వాణిజ్యం కోసం 12 వోస్ట్రో ఖాతాలను తెరవడానికి భారత సెంట్రల్ బ్యాంకు అనుమతి ఇచ్చింది. శ్రీలంకతో వాణిజ్యం కోసం ఐదు, మారిషస్‌తో వాణిజ్యం కోసం ఒక ఖాతాతో సహా మరో ఆరు ఖాతాలు కూడా అనుమతి పొందాయని తెలుస్తోంది. తజికిస్థాన్, క్యూబా,లక్సెంబర్గ్, సూడాన్ వంటి దేశాలు కూడా రూపాయి సెటిల్‌మెంట్ మెకానిజంను ఉపయోగించడం గురించి చర్చలు జరుపుతున్నాయని తెలుస్తోంది.

# డేటా వేగంలో 105వ స్థానంలో భారత్




**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా భారత్ స్థానం కొంత మెరుగుపడింది. ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ తాజా నివేదికలో భారత్ ఎనిమిది స్థానాలు పైకి ఎగబాకింది. నవంబర్ నెలలో భారత్‌తో సగటు మొబైల్ డౌన్ లోడ్ వేగం 18.26 ఎంబిపిఎస్‌గా ఉంది. కానీ అక్టోబర్‌లో ఈ సగటు వేగం 16.50 ఎంబిపిఎస్‌గానే ఉంది. ఫలితంగా అక్టోబర్‌లో ఉన్న 113వ ర్యాంకు నుంచి భారత్ 105కి చేరింది. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ వేగంలో మాత్రం భారత్ స్థానం దిగజారింది. సగటు వేగం విషయంలో భారత్ ర్యాంకు 79 కాగా, నవంబరు నెలకు 80కి పడిపోయింది. అలా అని బ్రాడ్ బ్యాండ్ వేగం తగ్గిందని అనుకుంటే పొరపాటే. నిజానికి వేగం అక్టోబర్ నెలలో ఉన్న 48.78 ఎంబిపిఎస్ నుంచి నవంబరులో 49.09కు పెరిగింది. అంతర్జాతీయంగా ఉన్న సగటు వేగంతో చూస్తే ఒక స్థానం తగ్గింది. ఖతార్ పగటు మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. 176.18 ఎంబిపిఎస్ వేగం అక్కడ నమోదు అయింది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్‌లో చిలీ 216.46 ఎంబిపిఎస్ వేగంతొ మొదటి స్థానంలో ఉంటేచ 2014.58 ఎంబిపిఎస్ వేగంతో చైనాతర్వాతి స్థానంలో నిలిచింది. పాలస్తీనా, భూటాన్ ర్యాంకులు అంతర్జాతీయంగా 14 స్థానాలు మెరుగుపడ్డాయి. మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలు అయిన ఆపికల్ ఫైబర్ కేబుల్, తదితర వసతులపై వేగం ఆధారపడి ఉంటుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు సెషన్ల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం ప్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకొని లాభాల్లోకి మళ్లాయి. గత వారం జరిగిన జిఎస్‌టి మండలి సమావేశంలో ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోగా, కొన్ని అంశాలపై స్పష్టత రావడం సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు ప్రత్యక్ష పన్ను వసూళ్ల క్రితం యేడాదితో పోలిస్తే గణనీయంగా పెరగడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 468.38 పాయింట్లు పెరిగి 61,806.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 151.45 పాయింట్లు పెరిగి 18,420.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.61 వద్ద స్థిర పడింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి, మారుతి సుజుకి, ఐటిసి, టైటాన్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కెఫిన్ టెక్నాలజీస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్కెట్లు ముగిసే సమయానికి 50శాతం షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. డిసెంబరు 21న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది.




# జిందాల్ స్టీల్ రూ.7,930 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** కేంద్ర ప్రభుత్వ పిఎల్ఐ పథకానికి ఎంపికైన నేపథ్యంలో దేశీయ ఉక్కు తయారీ కంపెనీ జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (జెఎస్‌పిఎల్) అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఎనిమిది రకాల ఉక్కు తయారీ కోసం రూ.7,930 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కంపెనీ ఎండి విమలేంద్ర ఝూ అన్నారు. హెచ్‌ఆర్ కాయిల్, ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమలో వినియోగించే ఎంపిఐ జిఆర్ ప్లేట్లు, షీట్స్‌ను పిఎల్ఐ పథకం కింద ఉత్పత్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే నిర్మాణాలు, వాహనాల పరిశ్రమలో అవసరమైన పటిష్టమైన షీట్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ఇటీవల దేశీయ ఉక్కురంగంలో కొత్త టెక్నా లజీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి విలువైన ఉక్కు ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సా హక పథకం అమలు చేసింది. ఈ పథకం కింద రూ.42,500కోట్ల పెట్టుబడిసామర్థ్యంతో మొత్తం 67 కంపెనీలను ఎంపిక చేయగా, ఇవి 70వేల ఉద్యోగా లకు ఊతమివ్వనున్నాయి. అదే విధంగా 2.6 కోట్ల టన్నుల స్పెషాలిటీ స్టీల్‌తయారీ సామర్థ్యాన్ని కంపె నీలు అందిపుచ్చుకోనున్నాయి. ఈ పథకం కింద ఎంపికైన జెఎస్‌పిఎల్ ఎనిమిది రకాల స్పెషాలిటీ స్టీల్‌ని తయారు చేయనుంది. ఈ పథకం కింద ఎంపికైన ఇతర కంపెనీల్లో టాటా స్టీల్ ఏడు రకాలు, జెఎస్‌డబ్ల్యు స్టీల్ ఆరు రకాలు, ఆర్సెలార్ మిట్టల్ నాలుగు రకాలు, ప్రభుత్వ రంగ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా రెండు రకాల స్పెషాలిటీ స్టీల్‌ను తయారు చేస్తాయి.




# బైక్ ధరలు పెంచిన డుకాటి

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** ప్రముఖ ప్రీమియం సూపర్‌బైకుల తయారీ సంస్థ డుకాటి ఇండియా తన పోర్ట్‌ఫోలియోలోని అన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. కంపెనీ ఎక్స్‌షోరూమ్ ధరలపై ఈ పెంపు ఉండనుంది. కొత్త ధరలు వచ్చే యేడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. క్రమంగా పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ తెలిపింది. ముఖ్యంగావాహనాల తయారీలో కీలకమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం పెరగడం, లాజిస్టిక్ ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో కొంతభారాన్ని వినియోగదారులకు బదలీ చేస్తున్నామని కంపెనీ వివరించింది. అయితే ఎంత మేరకు పెంపు ఉండనుందనే




విషయంపై కంపెనీ స్పష్టతఇవ్వలేదు. సవరించిన ధరలు అన్ని డీలర్‌షిప్‌లలో బైకు మోడల్, వేరియంట్లకు వర్తిసాయని కంపెనీ పేర్కొంది. అలాగే దేశీయద్విచక్ర వాహన మార్కెట్‌పై విశ్వాసం కలిగి ఉన్నామని, రానున్న రోజుల్లో గ్లోబల్ మార్కెట్లలో విడుదల చేసే అన్ని మోటార్‌సైకిళ్లను భారత్‌మార్కెట్లో విడుదల చేస్తామని తెలిపింది.

## న్యూఇయర్‌లో కొత్త కష్టాలు?

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** కొత్త సంవత్సరం వచ్చే బడ్జెట్లో ప్రభుత్వం ఏమైనా వరాలు అందిస్తుందా అని చాలా మంది వేచిచూస్తున్నారు. అయితే 2023లో ప్రపంచం ఆర్థికంగా మరింత గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని చాలా అంచనాలు చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా చాలా దేశాలు సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ మాంద్యం ఉన్నప్పటికీ కొత్త సంవత్సరం భారత వృద్ధి రేటు బాగానే ఉంటుందని చాలాసంస్థలు ఇప్పటికే అంచనావేశాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అంచనాలు మాత్రం విరుద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రపంచ పరిస్థితుల కారణంగా భారత్‌లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిలోప్రధానమైనది పెరుగుతున్న వాణిజ్య లోటు. మందగమనం మధ్య భారత ఆహార ఉత్పత్తుల నుంచి వస్త్రాల వరకు ఎగుమతులు క్షీణించాయి. రానున్న పరిస్థితులను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అనవసర వస్తువులపై అదనపు దిగుమతి సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు సమాచారం.



ఈ పరిస్థితిలో దేశంలోనే తగినంత ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా నిరోధించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాక నిర్ణయించింది. గుర్తించిన వస్తువుల దిగుమతులపై కస్టమ్స్ సుంకం విధింపు కోసం జాబితిను ఇప్పటికే తయారు చేసినట్లు తెలుస్తోంది. అయితే సుంకం పెరుగుదల హెచ్‌ఎస్‌ఎన్ కోడ్‌లోని ఇతర వస్తువులకు వర్తించదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చివరిసారిగా 2022-23 బడ్జెట్‌లో చాలా వస్తువులపై దిగుమతి సుంకాన్ని పెంచింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గొడుగులు, హెడ్ ఫోన్‌లు, ఇయర్‌ఫోన్లు, లౌడ్‌స్పీకర్లు, స్మార్ట్ మీటర్లు, గిల్టు నగలు వంటి రోజువారీ వినియోగవస్తువులపై అధిక కస్టమ్స్ సుంకాలు గతంలో విధించబడ్డాయి. గడచిన 5 సంవత్సరాల్లో బాదం, ఆపిల్ వంటి అనేక ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని భారత ప్రభుత్వం అనేక రెంట్లు పెంచింది. దీనికి తోడు మొబైల్ ఫోన్ల విడిభాగాలు, సోలాన్ ప్యానెళ్లపై కూడా అధికంగా పన్నులు పెంచడం జరిగింది. వాణిజ్య లోటు పెరుగుతున్న తరుణంలో చెల్లింపులకు అవసరమైన డాలర్ల కొరత ఉండడం కారణంగా భారత్ అనేక ప్రత్యామ్నాయాలను అవలంబిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.